


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
గురువారం | 25 జూలై 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 236
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - శిశిర ఋతువు, ఆషాఢమాసం బహుళ చవితి ఉ.8.23, పూర్వాభాద్ర రా.8.46, వర్జ్యం ఉ.5.51 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.48 వరకు తిరిగి మ.3.07 నుంచి 3.59 వరకు

## నేడే తెలంగాణ బడ్జెట్

### బడ్జెట్ 2.90 లక్షల కోట్లు?

- నేడు కేబినెట్ భేటీ.. బడ్జెట్‌కు ఆమోదం
- మధ్యాహ్నం 12 గంటలకు బడ్జెట్ స్పీచ్
- శాఖలు, పథకాల వారీగా బడ్జెట్ పద్దుకు తుది మెరుగులు
- వ్యవసాయం, నీటి పారుదల శాఖలకే ఎక్కువ కేటాయింపులు
- కేంద్ర నిధులపై ముందుగానే అంచనా
- ఉన్నంతలోనే సర్దుబాటు



రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్కు సమయం ఆసన్నమైంది. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టనుంది. రుణ మాఫీ, ఆరు గ్యారెంటీలు సహా అన్ని పథకాలను పరిగణనలోకి తీసుకుని రూ. 2.90లక్షల కోట్లతో బడ్జెట్ను రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

వివరాలు-6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



- సెన్సెక్స్ 281, నిఫ్టీ 65 పాయింట్లు చొప్పున నష్టం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. బడ్జెట్లో ప్రతిపాదించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక పన్ను ప్రభావం బుధవారమూ కొనసాగింది. హెచ్డీఎఫ్సీ, యాక్సిస్ బ్యాంక్ వంటి ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపింది.

## తెలంగాణలో రైల్వేకు రూ.5 వేల కోట్లు



- యూపీఏ హయాంతో పోల్చితే 10 రెట్లు ఎక్కువే
- తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

వివరాలు-6లో

## రైతుల సమస్యలపై స్వతంత్ర కమిటీ



- కమిటీలో తటస్థులు ఉండాల్సిందే
- కమిటీ సభ్యుల పేర్లు ఇవ్వండి
- కేంద్రానికి సుప్రీంకోర్టు సూచన
- సరిహద్దులోని బారికేడ్లు తొలగించాలి

రైతుల డిమాండ్ల పరిష్కారానికి ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. అందులో తటస్థ అంపైర్లాంటి వ్యక్తి ఉండాలని అభిప్రాయపడింది.

వివరాలు-6లో

## రేవంత్, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం

- కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించాలని కేటీఆర్ పట్టు
- ఢిల్లీ వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకున్నదెవరో చెప్పాలన్న సీఎం రేవంత్



7లో

## మోడీ బడేభాయ్ నేను చోటేభాయ్ అన్నారుగా

- ఇప్పుడు తత్వం బోధపడ్డందుకు సంతోషం..!
- సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు



6లో

కేంద్రంతో తమ ప్రభుత్వానికి ఇప్పటి నుంచి బంధాలు, అనుబంధాలు, సత్సంబంధాలు ఉంటాయి. మోదీ బడేభాయ్.. నేను ఛోటేభాయ్ అన్నరు. అన్నదమ్ముల అనుబంధం.. మంచి అద్భుతమైన సినిమాను వేదికపై పండించారు. మరి ఏమైంది ఈ రోజు? ఏం జరిగింది? తనదాకా వస్తే కానీ ఇవాళ తత్వం తెలియలేదా? అంటూ సీఎం రేవంత్పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## నీట్ వ్యతిరేక బాటలో మరో రాష్ట్రం

తమిళనాడు తరహాలో బెంగాల్ చర్యలు




6లో

దేశ వ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో యూజీ ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షను వ్యతిరేకించే రాష్ట్రాల జాబితాలో మరో రాష్ట్రం చేరింది. ఇప్పటికే ఈ అంశంపై తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయగా.. తాజాగా పశ్చిమబెంగాల్ సైతం అదే తరహా చర్యలు చేపట్టింది.

## పరీక్షల లీకేజీలపై బీహార్ కొత్త బిల్లు

- అక్రమాలకు పాల్పడితే జైలు శిక్ష, 10 లక్షల జరిమానా
- లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు నితీష్ సర్కార్ ప్రయత్నం



6లో

## కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ సెటైర్

హైదరాబాద్ వ్యాప్తంగా గాడిద గుడ్డు ఫ్లెక్సీలు




6లో

## నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం



- కేంద్రానికి భారీ షాకిచ్చిన తెలంగాణ సర్కార్
- అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం
- విభజన హామీలు అమలులో మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యం

రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే కేంద్ర పెద్దలను కలిసి మా విజ్ఞప్తులు ఇచ్చాం. ఎవరి దయా దాక్షిన్యాలతో నాకు ముఖ్యమంత్రి పదవి రాలేదు. ఎవరినో పెద్దన్న అంటే నాకు ఈ పదవి రాలేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మూడు సార్లు ప్రధానిని కలిశానన్నారు రేవంత్.

వివరాలు-3లో

## అంతా ఇంతే!




ఇక మీరు వెళ్లక్కర్లేదు సార్. కేటీఆర్ చూసుకుంటారంట

## సింగరేణిని ప్రైవేటీకరించం



- ఏ బొగ్గు గనినీ ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన లేదు
- లోక్‌సభలో ప్రశ్నోత్తరాలకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు-6లో

## నేడు కాళేశ్వరంకు బీఆర్ఎస్ బృందం



3లో

- కేటీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో పయనం
- 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్
- 11 గంటలకు మేడిగడ్డ బ్యారేజీ సందర్శన

సూర్య
హైదరాబాద్ గురువారం 25 జూలై 2024




# ఏపీలో రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించాం

## కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించామని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు రైల్వే కేటాయింపులపై ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరించారు. యూపీఏ ప్రభుత్వంలో కేటాయింపుల కంటే పదింతలు పెంచామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వంద శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అమృాఎత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్లు అభివృాఎద్ధి చేస్తున్నట్టు చెప్పారు. అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు వురోగతిలో ఉన్నాయి. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు రూపొందించాం. రైల్వే పనులపై డీపీఆర్‌ను నీతి ఆయోగ్ ఆమోదించింది. మరిన్ని అనుమతుల కోసం కొంత సమయం పట్టే అవకాశముంది. విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం. భూమి కేటాయించాలని అధికారులను ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు అని కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణలో : తెలంగాణలో రైల్వే లైన్లు వంద శాతం విద్యుద్దీకరణ జరిగాయి. రాష్ట్రంలో రూ.32,946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయి. అమృాఎత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృాఎద్ధి జరిగాయి అని కేంద్ర మంత్రి వివరించారు.

# లిక్కర్ స్కామ్‌పై సీఐడీ దర్యాప్తు

- దర్యాప్తుకు సీఎం ఆదేశాలు
- అసెంబ్లీని వేదికగా తీసుకుని కీలక నిర్ణయం
- ఎక్సైజ్ విధానం అమలు ద్వారా ఇతర శాఖలకు రూ.250 కోట్లు నష్టం
- మద్యం వ్యాపారులకు చెల్లింపులు, అర్డర్లు ఇవ్వడంలో ఆలస్యం
- మొత్తం నగదు లావాదేవీలపై ఈడీకి ఫిర్యాదు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అసెంబ్లీని వేదికగా చేసుకుని కూటమి ప్రభుత్వం సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సీఐడీ దర్యాప్తుకు ఆదేశించింది. ఏపీలో అటవిక పాలన కొనసాగుతోందంటూ ఒకవైపున దేశ రాజధాని ఢిల్లీలో జగన్ ఆందోళనా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే మరోవైపున ఆయన చుట్టూ ఉచ్చు బిగించేందుకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చర్యలు తీసుకుంటోంది. ముందుగా వైసీపీ పాలన లో చోటు చేసుకున్న అక్రమాలను ప్రజలకు వివరించేందుకు వరుసగా శ్వేతపత్రాలను విడుదల చేస్తోంది. వాటి ద్వారా గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రజలకు కొంత అవగాహన కలిగించింది. దీనికి కొనసాగింపుగా బుధవారం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వంలో జరిగిన భారీ అక్రమాలకు సంబంధించి తొలిసారి సీఐడీ దర్యాప్తుకు ఆదేశిస్తూ సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎక్సైజ్ విధానంపై ఇవాళ అసెంబ్లీలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. అప్పట్లో మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి మద్యం షాపుల్ని తొలుత తగ్గించి ఆ తర్వాత ఎలా పెంచారో చంద్రబాబు వివరించారు. అలాగే నాసిరకం కొత్త కొత్త బ్రాండ్లు తెచ్చి ప్రజారోగ్యాన్ని ఎలా దెబ్బతీశారో వెల్లడించారు. దీని ద్వారా వైసీపీ నేతలకు చెందిన డిస్టిలరీలకు ఎలా మేలు జరిగిందో పేర్కొన్నారు. గతంలో మద్యం ధరలు ఇష్టారాజ్యంగా పెంచారని, వాటి ద్వారా మద్యం అమ్మకాలు తగ్గుతాయని ప్రజల్ని వైసీపీ సర్కార్ నమ్మించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే నాసిరకం మద్యం బ్రాండ్లను తెచ్చి భారీగా అమ్మకాలు చేశారని, అయినా ఆదాయం రాలేదన్నారు. ఈ డబ్బులన్నీ వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్లాయని చంద్రబాబు ఆరోపించారు. చెల్లింపులు ఆలస్యం చేయడం, ఆర్డర్లు ఇవ్వకపోవడం వంటి చర్యలతో దేశంలోనే ఐదు టాప్ బ్రాండ్లను రాష్ట్రం నుంచి తరిమేశారన్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖల డబ్బు తీసుకొచ్చి ఎక్సైజ్ శాఖలో పెట్టుబడులు పెట్టించారని దీని వల్ల ఆయా శాఖలకు రూ.250 కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. అలాగే డిజిటల్ చెల్లింపులు చేయకుండా నేరుగా డబ్బులు తీసుకుని మద్యం విక్రయించారన్నారు. కాబట్టి ఇప్పుడు ఈ అక్రమాలన్నింటినీ సరిచేసి కొత్త మద్యం విధానాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తెలిపారు. అంతకంటే ముందు వైసీపీ హయాంలో మద్యం అక్రమాలపై సీఐడీ విచారణ చేయిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. మొత్తం నగదు లావాదేవీలపై ఈడీకి కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

### మద్యం కుంభకోణం కారకులను

# కచ్చితంగా శిక్షించాలి



అమరావతి: ఎక్సైజ్‌శాఖలో శ్వేతపత్రంలో చెప్పిన దానికంటే ఎక్కువ అక్రమాలే జరిగాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎక్సైజ్‌శాఖ శ్వేతపత్రంపై ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఖజానాకు ఈ శాఖ వల్ల రూ.18వేల కోట్లు నష్టం జరిగిందని తెలిపారు. మద్యం కుంభకోణం కారకాలను కచ్చితంగా శిక్షించాలన్నారు. తప్పు చేసిన వారిని వదిలేస్తే ప్రజాప్రతినిధులకు మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదన్నారు. అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్రం కేటాయిస్తే ఎంతో సంబరపడ్డాం. అదే ఎక్సైజ్‌శాఖ నుంచి ఖజానాకు రావాల్సిన రూ.18వేల కోట్లు వచ్చుంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేది. రూ. 20వేలు లంచం తీసుకున్న ఓ సాధారణ ఉద్యోగిని శిక్షించగలుగుతున్నాం. ఇంత భారీ మొత్తంలో దోపిడీకి పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు. రాజకీయ నేతలు తప్పు చేస్తే శిక్షలు ఉండవా? అనే ఆలోచన సామాన్యుడికి కలగకుండా చేయాలి. మద్యం వ్యసనం తగ్గించేలా డి-అడిక్షన్ సెంటర్లకు బడ్జెట్ కేటాయించాలిఅని పవన్ అన్నారు.

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 26వ తేదీన ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఎపి సిఎం చంద్రబాబు హాజరుకానున్నారు.. ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఆయన తొలిసారిగా ఈ మీటింగ్ లో పాల్గొననున్నారు.. ఇక చంద్రబాబు రాష్ట్రాభివృాఎద్ధి పై ప్రత్యేక దృాఎష్టి పెట్టారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ లో భారీగా ఎపికి నిధుల రాబట్టిన ఆయన తాజా ఢిల్లీ పర్యటనలో గే ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ను కూడా కలుస్తారని సమాచారం. మరికొన్ని ప్రాజక్ట్ లకు గ్రీన్ సిగ్నల్ పొందేందుకు ఆయన ఈ పర్యటనను వినియోగించుకోనున్నారు.

# ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం

- ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడా లేదు. ఎక్కడ చదువుతున్నా రూ.15 వేలు చెల్లింపు
- వచ్చే విద్యాసంవత్సం నుంచి అమలు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ రూ 15 వేలు చొప్పున తల్లికి వందనం అమలు చేస్తామని స్పష్టం కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎలాంటి కోతలు లేకుండా రూ 15 వేలు ఇస్తామని, ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి దీనిని అమలు చేస్తామని ప్రకటించింది. దీనితో ఇప్పటి వరకు ఈ పథకంపై వైసీపీ, కాంగ్రెస్ తో సహా ఇతర పార్టీలు చేస్తున్న విమర్శలు తెరపడింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సానుకూలంగా లేని ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేయలేదని వైసీపీ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. రెండు రోజులు క్రితం ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వ పనితీరుపై మీడియాతో మాట్లాడుతూ అనేక విమర్శలు చేశారు. అధికారంలోకి రావడానికి టీడీపీ అనేక ఆచరన సాధ్యం కాని హామీలు ఇచ్చిందని, ఉచిత ఇసుకు విషయంలోనూ ప్రజలను అలాగే మోసం చేస్తుందని విమర్శించారు. ఉచితంగ ఇస్తామని చెప్పిన టీడీపీ, జనసేన పార్టీలు పథకం అమలులోకి వచ్చే సమయానికి రవాణా, సీనరేజ్, సెస్ వసూలు చేస్తుందని, దీని వలన ప్రజలపై భారం పడుతోందని చెప్పారు. ఇదే విధంగా తల్లికి వందనం పథకాన్ని ఇంటిలో చదువుకుంటున్న పిల్లలందరికీ ఇస్తామని చెప్పిన టీడీపీ, ఇప్పుడు అమలుకు సంబంధించిన కసరత్తు చేస్తూ, దీని అమలు సాధ్యం కాదనే రీతిలో తర్జన భర్జన పడుతుందని విమర్శలు చేశారు. ఆ విమర్శలు చేసిన రెండు రోజులకే కూటమి ప్రభుత్వం దీనిపై స్పష్టతనిచ్చింది. ఈ పథకం అమలు..లబ్దిదారుల ఖరారు గురించి మంత్రి లోకేష్ స్పష్టతనిస్తూ.... కీలక అంశాలను వెల్లడించారు. పథకం అమలుపై తాము అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే బిడ్డలుంటే అందరికీ రూ 15 వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఈ పథకానికి ఎక్కువ ప్రాచుర్యం కల్పించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం అమలు పైన చర్చ మొదలైంది. కొద్ది రోజుల క్రితం లబ్దిదారుల ఆధార్ కు సంబంధించి ప్రభుత్వం ఒక జీవో విడుదల చేసింది. ఆ జీవో ద్వారా కొన్ని అనుమానాలు తెర మీదకు వచ్చాయి. దీంతో, ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది.

అందరికీ అందిస్తాం. అని మంత్రి లోకేష్ ఈ పథకం అమలు గురించి క్లారిటీ ఇచ్చారు. తాము హామీ ఇచ్చిన విధంగానే ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ రూ 15 వేలు చొప్పున తల్లికి వందనం అమలు చేస్తామని స్పష్టం చేసారు. ఎలాంటి కోతలు లేకుండా రూ 15 వేలు ఇస్తామన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో చదువుతున్న ప్రతీ విద్యార్థికి అమలు చేస్తామని చెప్పారు. తల్లి తండ్రులు, మేధావులతోనూ చర్చలు చేసిన తరువాత విధివిధానాలు ఖరారు చేస్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వివరించారు. అలాగే ఇంగ్లీష్ విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం వ్యతిరేకం కాదని లోకేష్ స్పష్టం చేసారు. కానీ ఉపాధ్యాయులకు సరైన ట్రైనింగ్ లేకుండా ఇంగ్లీష్ విద్య అమలు సాధ్యం కాదన్నారు. మూడో తరగతి నుండి ,పదవ తరగతి వరకు, విద్యార్థులకు టోఫెల్ శిక్షణ ,పరీక్షలు వల్ల పిల్లల పై ఎక్కువ ఒత్తిడి పడుతుందన్నారు. టోఫెల్ శిక్షణ లో అమెరికన్ యాక్సెంట్ వల్ల విద్యార్థులు కన్ఫ్యూజ్ అవుతున్నారన్నారు. గత ప్రభుత్వం నిర్వ హించిన నాడు నేడు పథకం వల్ల కూడా పెద్దగా ప్రయోజనం కనిపించలేదని వ్యాఖ్యానించారు. నాడు నేడు లో పాఠశాలలు అభివృాఎద్ధి చెందితే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు.. విద్య మీద పథకాల మీద కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానాలను అమలులోకి తీసుకువస్తుందని అసెంబ్లీలో ఈ సందర్భంగా వివరించారు.

# టీచర్ల అక్రమ బదిలీలు రద్దు



అమరావతి బ్యూరో... ఉపాధ్యాయుల బదిలీలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీచర్ల అక్రమ బదిలీలు రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం నాడు ఉత్తర్వులు విడుదల చేసింది. రాష్ట్రంలో ఫిబ్రవరి 2024 నుంచి జూన్ 2024 వరకు జరిగిన టీచర్ల బదిలీలను రద్దు చేశారు. ఏపీ విద్యాశాఖ ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం టీచర్ల బదిలీలను రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత కొన్ని రోజుల నుంచి టీచర్ల బదిలీలలో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందని ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెబుతూనే ఉన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి జూన్ వరకు జరిగిన ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్ల బదిలీలను రద్దు చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఎన్నికలకు ముందు ఏపీలో టీచర్ల బదిలీలు ఏపీలో ఉపాధ్యాయుల అక్రమ బదిలీల వ్యవహారంపై సీఎం చంద్రబాబు ప్రభుత్వం గుర్రుగా ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు రాష్ట్రంలో జరిగిన టీచర్ల బదిలీలు పారదర్శకంగా జరగలేదని పేర్కొంటూ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు పొందిన 917 మంది బదిలీలను రద్దు చేసింది. సీఎం చంద్రబాబు టీచర్లు, హెడ్ మాస్టర్ల బదిలీలపై ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఎన్నికలకు ముందు పలు దఫాలుగా వైసీపీ ప్రభుత్వం టీచర్లను బదిలీలు చేసింది. వాటిలో 653 మంది ఉపాధ్యాయుల బదిలీలను అప్పటి సీఎం వైఎస్ జగన్ ర్యాటిఫై చేయడం తెలిసిందే. 917 మంది టీచర్లకు బదిలీ ఆర్డర్లు ఇచ్చినా రాష్ట్రంలో ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా వాటిని ర్యాటిఫై చేయలేదు. దీంతో టీచర్లు ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ, ఆర్డర్స్ రాని కారణంగా పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారు. ఎన్నికల తరువాత ఏపీలో ప్రభుత్వం మారింది. చంద్రబాబు నేతృాఎత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారిలోకి వచ్చిన వెంటనే టీచర్ల బదిలీలపై గత ప్రభుత్వ ఆదేశాలను నిలుపుదల చేశారు. అందుకు సంబంధించి ఏపీ పాఠశాల విద్యాశాఖ బుధవారం నాడు (జులై 24న) ఉత్తర్వులు జారీచేసింది. హైకోర్టును ఆశ్రయించిన టీచర్లు తమను ట్రాన్స్‌ఫర్ చేసినా రిలీవ్ చేయడం లేదని 215 మంది టీచర్లు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. అదే సమయంలోనే పాఠశాల విద్యాశాఖ వైసీపీ సర్కార్ చేసిన బదిలీలకు సంబంధించిన రాటిఫికేషన్ ఫైలును సీఎం చంద్రబాబుకు పంపింది.



# జీవో 217 రద్దు చేస్తూ నిర్ణయం

- మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తాం
- గత ప్రభుత్వంలో దుర్మార్గమైన నిర్ణయాలు
- అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో రాష్ట్ర వ్యవసాయ , మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అసెంబ్లీ ప్రశ్నోత్తరాలలో భాగంగా శాసన సభ్యులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృాఎద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరావు అచ్చెన్నాయుడు గారు సమాధానమిచ్చారు.

రాష్ట్ర వ్యాప్తంగా కుల వృాఎత్తులపై ఆధారపడి జీవిస్తున్న అనేక మందిలో మత్స్యకారులు ప్రధానమని, అటువంటి మత్స్యకారులను గత వైసీపీ ప్రభుత్వం దుర్మార్గపు నిర్ణయాలతో ఇబ్బందులు పెట్టిందని అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడం మంచి అవకాశమని అన్నారు. రాష్ట్రంలో 3325 చిన్న తరహా సాగునీటి చెరువులు, 23,920 గ్రామ పంచాయతీ చెరువులు, 118 రిజర్వాయర్లు ఉన్నాయని, సర్గీయ ఎన్టీ రామారావు గారు ఈ చెరువులను మత్స్యకారుల సొసైటీలకు ఇచ్చి వారి జీవన విధానం మెరుగుపరిచారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం జీవో 217 తెచ్చి మత్స్యకారుల సొసైటీల పరిధిలో ఉన్న చెరువులను ఆన్లైన్ టెండర్ల ద్వారా వైసీపీ కార్యకర్తలకు అప్పగించి మత్స్యకారుల పొట్ట కొట్టిందన్నారు. కులవృాఎత్తులపై జీవనం సాగించే వారి పొట్ట కొట్టే దుర్మార్గపు చర్యలు గత ప్రభుత్వంలో ఎన్నో ఉన్నాయన్నారు. మత్స్యకారుల మెడకు ఉరి తాడు వేసిన జగన్ రెడ్డి తెచ్చిన జీవో 217ని రద్దు చేస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మత్స్య కారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృాఎషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

# ప్రతిపక్ష హోదా ప్రజలివ్వాలి



హైదరాబాద్... ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వై నాట్ 175 అంటూ డప్పులు కొట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి 11 సీట్లు మాత్రమే వచ్చాయని సీనియర్ సినీ నిర్మాత నట్టి కుమార్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష హోదా అనేది ప్రజలు ఇవ్వాలి, కానీ జగన్ డిమాండ్ చేశాడని ఇచ్చేసే విషయం కాదంటూ సెటైర్లు వేశారు. కోటా సీట్లు రాకున్నా ప్రతిపక్ష హోదాను వైఎస్ జగన్ డిమాండ్ చేయడంపై నిర్మాత నట్టి కుమార్ ఘాటుగా స్పందించారు. కనీసం సభలో 10 శాతం సీట్లు వస్తేనే ప్రతిపక్ష హోదా దక్కుతుందన్న విషయం సీఎంగా చేసిన వైఎస్ జగన్ కు తెలియదా అని ప్రశ్నించారు. కానీ పనికట్టుకుని ప్రతిపక్ష హోదాపై జగన్ రాద్ధాంతం చేస్తున్నారో ప్రతీఒక్కరూ ఆలోచించాలని ప్రొడ్యూసర్ నట్టి కుమార్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు టాలీవుడ్ ప్రొడ్యూసర్ నట్టి కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతిపక్ష హోదా అనేది ఒకరు ఇస్తే మరొకరు తీసుకునే అంశం కాదు. ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేస్తే సీట్ల రూపంలో ప్రతిపక్ష హోదా దక్కుతుంది. అంతేకానీ ఎవరంటే వారు డిమాండ్ చేసి తీసుకునేది ఏమాత్రం కాదు. సీఎంగా చేసినా వైఎస్ జగన్ కు దానిపై అవగాహన లేకుండా ఉండదు. కానీ ఆంధ్రప్రదేశ్ లో 50 రోజులు కూడా సరిగ్గా పూర్తి చేసుకోని కూటమి ప్రభుత్వంపై ఏదో ఒక రూపంలో అభాండాలు వేసి, పబ్బం గడుపుకోవాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారు. కానీ ప్రజలు చైతన్యవంతులు. వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలను చూసి, భరించి, తట్టుకోలేక ఆ పార్టీ అభ్యర్థులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు వేయలేదు.ఆయన తీరుతో జగన్‌కే మరింత నష్టం ఇప్పటికి కూడా వైసీపీ అధినేత జగన్ ఆ విషయాలను గుర్తించకుండా అభాండాలు వేసే పనిలో పడిపోయారు. ఇది ఆయనకే మరింత నష్టం చేకూరుస్తుంది. ప్రతిపక్ష హోదాపై ఏపీ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేయడం అనేది ఆయన ఇష్టం కావచ్చు. అయితే ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి నిబంధనలు ఉన్నాయన్న సంగతిని ఆయన పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు అసెంబ్లీలో బిల్లు

- ఇదో భయంకరమైన చట్టం
- ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే అవకాశం
- ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చట్టం రద్దు



ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు కోసం రెవెన్యూ మంత్రి బిల్లు ప్రవేశపెట్టారు. అధ్యక్షా ఈ చట్టాన్ని చూస్తే చాలా భయంకరమైన చట్టం. ఏమాత్రం కూడా ఆలోచించకుండా ఈ చట్టాన్ని తీసుకు రావడం చాలా సమస్యలకు దోహదం చేసింది. ఎన్నో రోజులుగా లాయర్స్ అయితే ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఎక్కడికక్కడ ఆందోళనలు చేశారు. ఈ చట్టం కనుక వచ్చి ఉంటే పౌరుల ఆస్తి హక్కును మొత్తం మింగేసే పరిస్థితి వస్తుంది. ఇప్పటికీ అధ్యక్షా.. రాష్ట్రంలో ఎప్పుడూ లేనంత ఈ భూవివాదాలు పెరిగిపోయాయి. నా కుప్పం నియోజక వర్గంలోనే చూస్తే ఎప్పుడూ నాకొక్క కంప్లైంట్ కూడా రాలేదు. 40 ఏళ్ల నుంచి నేను అక్కడ ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నాను. ఈ ఐదేళ్లలో జరిగిన అవకతవకలతో ఆ నియోజకవర్గంలో ఎక్కువ కంప్లైంట్‌లు భూవివాదాల పైన వచ్చాయి. నేను చిన్న చిన్న మీటింగ్‌లు పెట్టి మాట్లాడేటప్పుడు ఏదైతే 22.. ఎవరికైనా భూమి ఉంటే దాని పక్కన 22 అని వేసేస్తే అది ప్రభుత్వ భూమి అయిపోతుంది. అక్కడ నుంచి ఎవరైతే సెటిల్‌మెంట్ చేసుకోవాలని అనుకుంటారో వీళ్లందరూ రావడం నెగోసియేషన్స్ మొదలుపెడతారు. లేకపోతే ఇది గవర్నమెంట్ భూమి అవుతుంది, మనం కనుక ఒప్పుకుంటే వాళ్లు ఒప్పుకుంటే దాన్ని ఆటోమెటిక్‌గా మళ్లీ ప్రైవేట్ భూమి క్రింద 22 తీసేసి మరలా ప్రైవేట్ భూమి క్రింద సెటిల్‌మెంట్ చేసుకునే పరిస్థితికి వచ్చారు. అధ్యక్షా.. టెక్నాలజీ కూడా చాలా ప్రమాదం. నేరస్తుల దగ్గర టెక్నాలజీ ఉంటే మొత్తం రికార్డులు మార్చేయడం చాలా ఈజీగా అయిపోయే పరిస్థితి వస్తుంది. ఇప్పుడు దానికి తోడు మీరు చూస్తే అధ్యక్షా.. ఇటీవల కాలంలో ఇవన్నీ కూడా సెంటిమెంట్స్ ఉంటాయ్. భూమి అనేది తరతరాలుగా వారసత్వ ప్రకారం వస్తుంది. మా తాత, మా ముత్తాత ఇచ్చిన భూములు ఇప్పుడు కూడా మాకు కుటుంబం నుంచి వస్తుంటాయి . అలాంటి భూమిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకుంటాం, రాజముద్ర వేస్తాం అంటే ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తాం. అలాంటిది ముఖ్యమంత్రి ఫొటో వేసుకుని పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం అంటే సెంటిమెంట్స్‌తో ఆడుకోవడం. ఇది ఎక్కడా చూడలేదు అధ్యక్షా.. ఎవ్వరూ చేయలేదు ఇంతవరకు కూడా అలాంటిది చేశారు. అప్పటికే ప్రజల్లో చాలా కోపం ఉంది, ఆవేదన ఉంది, ఆవేశం ఉంది ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే ఇటీవల భూసర్వే అని కూడా అన్నారు. ఈ భూసర్వే కూడా అధ్యక్షా.. మొత్తం సెటిల్‌మెంట్ చేస్తామనే ఉద్దేశంతో చేసి డబ్బులైతే ఖర్చుపెట్టి ఎక్కడికక్కడ వివాదాలు పెంచారు కానీ ఎక్కడా వివాదాలు తగ్గించే పరిస్థితి లేదు. దానిపైన కూడా చాలా స్పష్టంగా చెప్పాను. హోల్డ్ చేశాం, స్టే చేశాం ఇవన్నీ క్షుణ్ణంగా స్టడీ చేసిన తర్వాతనే చేస్తామని చాలా స్పష్టంగా హామీ ఇచ్చాం. అధ్యక్షా.. ఈ చట్టం వల్ల పౌరుల ఆస్తి మొత్తం లాగేసే పరిస్థితి వస్తుంది. అంటే రానురాను ఇందులో మీరు చూస్తే అధ్యక్షా.. వెరీ ఇంట్రెస్టింగ్ నేను అన్ని మీటింగుల్లో మాట్లాడాను. కనీసం ఒక్కమాట మేము ఇది చేయము, ఇది ఉద్దేశం లేదని ఒక్కమాట చెప్పలేదు. ఇందులో చూస్తే.. భూవివాదంలో 533 సివిల్ కోర్టు అధికారాలను సెక్షన్ 335 నిషేధిస్తుంది. అంటే అధికారం లేదు ఎక్కడికి పోవాలి.. నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. ఎంతమంది హైకోర్టుకు వెళ్లగలరు? అంటే ఇక్కడ ఏవిధంగా పెట్టారో మనకు దీన్నిబట్టి అర్థమవుతుంది. ఇంకోపక్క.. ఏ వ్యక్తినైనా ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చు 5(1). అంటే ఇప్పటికే మనం చూస్తున్నాం.. సాక్షిలో పనిచేసే వాళ్లందరినీ తీసుకొచ్చి ప్రభుత్వంలో పెట్టారు. రేవు కూడా వీళ్ల గుమస్తాలను మొత్తం తీసుకొచ్చి ఇక్కడ పెట్టేస్తారు. వాళ్ల గుమస్తాలను పెడితే మన జాతకాలు వాళ్లు రాస్తారు ఏమవుతుంది అధ్యక్షా. అదే రికార్డును మీరొక్కసారి చూస్తే.. ఎవరైనా సరే ఈ భూమి నాది అని పిటిషన్ పెడితే ల్యాండ్ ట్రిబ్యునల్‌కు వెళ్లిపోతుంది. అంటే మన చేతుల్లో లేదిది. అంటే వివాదాలను పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం ప్రైవేట్ ఆస్తులను లాగేయడానికి ఎత్తుగడలు వేసే పరిస్థితికి వచ్చారు. ఇవన్నీ కూడా అధ్యక్షా.. ఒకట్రెండు కాదు ఇందులో మనం చూస్తూ ఉంటే భారత వారసత్వ చట్టం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 246, 300కు విరుద్ధంగా ఉంది. ఇంకోపక్క.. ఈ చట్టంలో ఉండే సెక్షన్లు 10, 13, 14, 15, 25, 34, 36, 46 రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయి. ఇవే కాకుండా ఈ చట్టాన్ని అమల్లోకి తెస్తూ జారీ చేసిన జీవో నెం. 512 రహస్యంగా దాచిపెట్టారు. మనం అడిగితే దానికి సమాధానం కూడా చెప్పలేని పరిస్థితికి వచ్చారు. ఇలాంటివన్నీ చూసిన తర్వాత అధ్యక్షా.. చాలా ప్రమాద కరమైన చట్టం. నేను.. మిత్రులు పవన్ కళ్యాణ్ గారు కూడా కొన్ని మీటింగుల్లో చాలా స్పష్టంగా హామీ ఇచ్చాం. మేము వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చెప్పాం, ప్రజలు నమ్మారు అధ్యక్షా. ఎంత భయంకరంగా అంటే అధ్యక్షా.. ఒక అభద్రతాభావానికి లోనయ్యారు. మళ్లీ ఈ దుర్మార్గమైన ప్రభుత్వం వస్తే మా ఆస్తులకు, మాకు రక్షణ ఉండదు అనే పరిస్థితికి వచ్చారు. అధ్యక్షా.. ఇక్కడ నుంచి కొంతమంది అమెరికాకు వెళ్లారు. వాళ్లకు భూములున్నాయ్.. వేరే దేశాలకు వెళ్లారు, వేరే రాష్ట్రాలకు వెళ్లారు. వాళ్లు కానీ ఒక్కొక్కసారి రికార్డులు చెక్ చేసుకోకపోతే రికార్డులు మారిస్తే తర్వాత ఆ భూమి ఆటోమెటిక్‌గా డీమ్డ్ క్లాసిఫైడ్ చేసేశారు నోటీసులు కూడా ఇవ్వరు.లాంటివి చాలా ఉన్నాయి అధ్యక్షా.. ఏదేమైనా మేము చెప్పాం. చెప్పిన తర్వాత చాలా స్పష్టంగా హామీ ఇచ్చాం.

### మహిళా సర్పంచ్‌ను వేధించిన ఘటనపై

# విచారణకు ఆదేశించిన పవన్

అమరావతి: నెల్లూరు జిల్లా ముత్తుకూరు సర్పంచ్ బూదూరు లక్ష్మి సంతకాన్ని ఫోర్జరీ చేసి పంచాయతీ నిధులు స్వాహా చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. మహిళా సర్పంచ్‌ను కులం పేరుతో దూషించి బెదిరింపులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అతని అనుచరులు తన సంతకాలు ఫోర్జరీ చేసి దూషించారంటూ మహిళా సర్పంచ్ లక్ష్మి.. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితో అసెంబ్లీ వద్దకు వెళ్లి డిప్యూటీ సీఎంకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. వైసీపీ పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం : గత వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులను నామ మాత్రం చేసిన వైసీపీ పాలకులు, వారి అనుచరులు పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని డిప్యూటీ సీఎం మండిపడ్డారు. ఎన్డీయే పాలనలో కచ్చితంగా పంచాయతీలను బలోపేతం చేస్తామని అన్నారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, వైసీపీ నాయకులు మహిళా సర్పంచ్‌ను బెదిరించి, కుల దూషణ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ బూదూరు లక్ష్మి తనకు ఫిర్యాదు చేసినట్లు పవన్ చెప్పారు. ఆమె సంతకం ఫోర్జరీ చేసి కోట్ల రూపాయలు స్వాహా చేసిన ఘటనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మహిళా సర్పంచ్ ఆవేదన చూశా : సర్పంచ్ లక్ష్మి ఐదేళ్ల పాలనలో ఎన్నో ఇబ్బందులు, అవమానాలు పడిన విషయం ఆమె మాటల్లో తెలుస్తోందని డిప్యూటీ సీఎం పవన్ అన్నారు.

## జగన్ సినిమాలో పస లేదు: హోం మంత్రి అనిత



అమరావతి .. వైసీపీ అధినేత జగన్ బుధవారం ఢిల్లీలో చేసిన ధర్నాపై ఏపీ హోం మంత్రి అనిత సెటైర్లు వేసారు. అధి ధర్నా కాదు డ్రామా అంటూ వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే 36 మంది వైసీపీ కార్యకర్తలు రాజకీయ హత్యల కారణంగా చనిపోయారని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ఒక వేళ 36 మంది రాజకీయ హత్యలతో నిజంగానే చనిపోతే జగన్ ఒక్కరిని మాత్రమే ఎందుకు పరామర్శించారని అన్నారు.

36 మంది వివరాల జాబితాను ఇవ్వాలని సూచించారు. రాజకీయ కక్షల వల్ల నలుగురు చనిపోయారని అందులో ముగ్గురు టీడీపీకి చెందిన వారే అని అన్నారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న జగన్కు ఎన్డీయే నాయకులు ఎవరూ మద్దతు ఇవ్వలేదని , కేవలం జగన్ పాలనలో జరిగిన విధ్వంసాన్ని తెలియని వారే మద్దతిచ్చారని అన్నారు.

## ఆసక్తికరంగా రెడ్డెప్ప మాధవి ప్రసంగం

### వెనక్కి తిరిగి ప్రసంగాన్ని ఆలకించిన పవన్

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీ అసెంబ్లీలో బుధవారం ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. టీడీపీ ఎమ్మెల్యే ప్రసంగానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అలా చూస్తూ ఉండిపోయారు. మద్యం పాలసీపై బుధవారం ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసింది.

అనంతరం అసెంబ్లీలోని సభ్యులు దీనిపై ప్రసంగించారు. ఈ క్రమంలోనే కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్ప మాధవి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో తనకు ఎదురైన అనుభవాలను, వైసీపీ ప్రభుత్వం అనుసరించిన మద్యం పాలసీ వలన కలిగిన దుష్ప్రభావాలను కడప రెడ్డెమ్మ వివరించారు. అయితే ఆమె కథ రూపంలో తన ప్రసంగాన్ని కొనసాగించడంతో.. పవన్ కళ్యాణ్ సీట్లో నుంచి వెనక్కి తిరిగి కూర్చుని మరీ మాధవిరెడ్డి ప్రసంగాన్ని ఆలకించారు.

## పేదరికం లేని సమాజం కోసం

# అంతా కలిసి పనిచేద్దాం





- సహకరించాలన్న ముఖ్యమంత్రి
- సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలతో ముఖ్యమంత్రి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పేదరికం లేని సమాజం కోసం అంతా కలిసి పనిచేద్దామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ శాఖల కార్యదర్శులు, హెచ్వోడీలతో ముఖ్యమంత్రి బుధవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రాధాన్యతలు, ఆలోచనలను వివరించారు. వూగవంతమైన, ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఉండాలని, 2014 విభజన తరువాత కూడా రాష్ట్రం ఇంత సంక్షోభంలో లేదన్నారు. పథకాలకు కేంద్రం ఇచ్చే నిధులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వ నిధులూ దుర్వినియోగం చేసిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన అన్ని వ్యవస్థలను మళ్లీ యాక్టివ్ చేయాలని ఆదేశించారు. అధికారులు అన్ని సార్లూ రూల్స్ అనే కోణంలో కాకుండా...మానవీయ కోణంలోనూ పనిచేయాలన్నారు. పేదరికం లేని సమాజం కోసం అంతా కలిసి పనిచేద్దామని, ఇందుకు అంతా సహకరించాలని కోరారు. నేను 4వ సారి ముఖ్యమంత్రిగా ఉన్నాను. కానీ ఎప్పుడూ లేనన్ని సమస్యలు, భిన్నమైన పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉందని, తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు ఎక్కువ తలసరి ఆదాయం పొందుతోందని, నాడు తీసుకున్న నిర్ణయాలు, తెచ్చిన పాలసీల వ్లే అక్కడ ఈ ఫలితాలు వచ్చాయని చెప్పారు. అమెరికాలో కూడా భార్తీయులు ఎక్కువ తలసరి ఆదాయం పొందుతున్నారని, వైట్ అమెరికన్స్ 65 వేల డాలర్లు తలసరి ఆదాయం పొందుతుంటే ఇండియన్స్ 1.19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పెంచుతున్నారని చెప్పారు. తెలుగు వాళ్లు ప్రపంచంలో, దేశంలో ముందుకు వెళుతున్నారని, కానీ ఎపిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితి నెల్కొందని ఆవేదన వ్యక్తం చేశారు. 1978లో నేను తొలిసారి ఎమ్మెల్యే అయ్యాను. మొన్న ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. 57 శాతం ఓట్ షేర్ వచ్చింది. గత 5 ఏళ్ల ప్రజలు పడిన కష్టాల కారణంగా వచ్చిన ఫలితం ఇదని, ప్రజలు గత ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలి అని ఇతర రాష్ట్రాలకు ఉపాదికోసం వెళ్లిన వాళ్లు....ఇతర దేశాల్లో ఉన్న వారు వచ్చి ఓట్లు వేశారని చెప్పారు. మొన్నటి ఎన్నికలు ఒక నిశ్శ విప్లవం... ఈ ఫ్లితాల్తో ఒక కొత్త చరిత్ర కు నాంది పలికామని చెప్పారు. 2014లో లోటు బడ్జెట్ తో పాలన ప్రారంభించినా 43 శాతం పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులకు అండగా నిలిచామని, 2014 కంటే దారుణమైన పరిస్థితులు నేడు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. రూ.ల కోట్ల ర్మ్క బిల్లులు, బకాయిలు ఉన్నాయని వివరించారు. నాడు 13.5 శాతం వృఎద్ధి రేటు సాధించిన రాష్ట్రంలో ఈ రోజు పరిస్థితి ఇలా ఉంది. విభజనకంటే ఎక్కువ నష్టం 2019 నుంచి ఉన్న వైసీపీ పాలన వల్ల జరిగిందని, కేంద్రం ఆక్సిజన్ అందిస్తే తప్ప ముందుకు వెళ్లలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు.

మూడు పార్టీలుగా కలిసి పోటీ చేశాం. కేంద్రం కూడా ఇప్పుడు సాయం చేయ్డానికి ముందుకు వచ్చింది. ఇది మంచి పరిణామం. పోలవరం, అమరావతితో పాటు వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వడానికి ముందుకు వచ్చారని చెప్పారు.రాయలసీమలో ఇండస్ట్రియల్ కారిడార్ కు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు కేంద్రం సిద్దంగా ఉందని, ఎన్నికల సమయంలో ప్రజలు గెలవాలి రాష్ట్రం నిలబడాలి అని చెప్పాం....దాన్ని నిజం చేసి చూపించాలని అధికారులను కోరారు. నాడు తెచ్చిన పాలసీలు అన్నీ పక్కన పడేశారు. నాడు ఈసేవ తెచ్చాం...తరువాత రియల్ టైం గవర్నెన్స్ తెచ్చాం. ఇలాంటి వ్యవస్థలు అన్నీ గత ప్రభుత్వం మూలన పడేసింది. మీమీ శాఖల్లో ఉన్న వ్యవస్థలను యాక్టివ్ చేయండి. అధికారులు కూడా సెన్సిటివ్ గా పనిచేయాలి. కేంద్రం ఏఏ శాఖలకుఎంత నిధులు ఇస్తుంది అనేది తెలుసుకోవాలన్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల కేంద్ర పథకాలు కూడా ఉపయోగించుకోలేదన్నారు. నేను కేంద్ర మంత్రులు వద్దకు వెళితే గత ప్రభుత్వం కనీసం యుటిలిటీ స్టిఫికెట్లు కూడా ఇవ్వలేదని, నిధులు దారి మ్ళించార్ని చెప్పారు. అంటే గత ప్రభుత్వం ఎన్ని తప్పులు చేసిందో ఆలోచించాలి. ఏడాదిలో కేంద్రం నుంచి ఎంత మేర నిధులు తేగలం అనేది చూసి అంత్మేర కేంద్రం నుంచి తీసుకు వచ్చేలా అధికారులు పనిచేయాలన్నారు.కేంద్రం పెట్టిన కొత్త బడ్జెట్ ప్రకారం నిధులు తెచ్చుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. శాంతి భ్ద్రత్ల విష్యంలో మా ప్రభుత్వం చాలా కఠినంగా ఉంటుంది. రౌడీలను అణిచివేస్తాం. గంజాయి అనేది లేకుండా చేస్తాం. ఈ విషయంలో అధికారులు సమర్ధవంతంగా పనిచేయాలని ఆదేశించారు పేదరికం లేని సమాజం అనేది మా ప్రభుత్వం లక్ష్యం. దీని కోసం పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ పాలసీలు పక్కాగా అమలు చేయడం ద్వారా పేదరికం తగ్గించవచ్చని చెప్పారు.. కలిసి ముందుకు వెళదాం. ప్రగ్తిశీల, ప్రభావాత్మక పాల్న (ప్రోగ్రసివ్, ఎఫెక్టివ్ గవర్నెన్స్) అందిద్దామని చెప్పారు. ప్రజలు సాయం కోరి వస్తే...ఆ సమస్య ఎలా పరిష్కరించాలి అని ఆలోచించాలి. కేవ్లం రూల్స్ గురించి మాత్రమే ఆలోచిస్తే అందరికీ మంచి చేయలేమని చెప్పారు.

## బాండ్లలో వందల కోట్ల అవినీతి జరిగింది

- ఒక్క తణుకులోనే రూ.700 కోట్ల మేర అవినీతి
- పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ

అమరావతి: టీడీఆర్ బాండ్లకు సంబంధించి ఒక్క తణుకులోనే రూ.700 కోట్ల మేర అవినీతి జరిగిందని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. రాష్ట్రంలో తణుకు, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగిందన్నారు. టౌన్ ప్లానింగ్ విషయంలో 2014-19 మధ్య కాలంలో ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు. కానీ, గత ప్రభుత్వ హయాంలో టీడీఆర్ బాండ్ల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది. తణుకులో 29 బాండ్లు ఇచ్చారు.. వీటిలో అన్నీ అవకతవకలే జరిగాయి. గజాల కింద లెక్కలు వేయాల్సి ఉండగా.. ఎకరాల చొప్పున లెక్కలేసి బాండ్లలో అవకతవకలకు పాల్పడ్డారు. 1:200 నిష్పత్తిలో ఇవ్వాల్సింది 1:400 నిష్పత్తిలో ఇచ్చారు. విలువలూ పెంచేశారు. ఇదో పెద్ద కుంభకోణం .. దీని వల్ల ముగ్గురు సస్పెండ్ అయ్యారు. టీడీఆర్ బాండ్ల విషయంలో అవినీతి ఇలా కూడా చేస్తారా? అని ఆశ్చర్యం కలిగే రీతిలో స్కామ్ జరిగింది. రూ.వందల కోట్ల అవినీతి జరిగింది. గుంటూరులోనూ ఇదే తరహాలో వాల్యుయేషన్లో తేడాలు చూపించారు. 9 వేల గజాలు అయితే 20 వేల గజాలకు లెక్కలేసి టీడీఆర్ బాండ్లలో చూపించారు. ఈ స్కామ్ విషయంలో సీఎం చంద్రబాబుతో సంప్రదించి నిర్ణయం తీసుకుంటాం. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులూ చేయొద్దని అధికారులకు స్పష్టంగా చెప్పాం. ఏ స్థాయి నాయకుడైనా సరే నిబంధనలకు విరుద్ధంగా చేయమంటే.. చేయొద్దని సూచించాం అని మంత్రి నారాయణ వెల్లడించారు.

### బియ్యం ఎగుమతులపై

## నిషేధం ఎత్తివేయాలని వినతి

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బుధవారం ఢిల్లీలోని మంత్రి ఛాంబర్కు చేరుకున్న ఎంపీ .. కేంద్రమంత్రిని సత్కరించి ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అందించిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని వెంటనే తొలగించాలని వారు అందులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి పియూష్ గోయల్ దృఎష్టికి తెచ్చారు. 2023 నాటికి బియ్యం ఉత్పత్తి 135 కి చేరుకోగా, వినియోగం 109 ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాల్లో 15 మిలియన్ టన్నులకు పైగా బాస్మతి రకంకాని బియ్యం.. ఎగుమతులకు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవలి సంవత్సరాలలో తెలంగాణలో గమనించిన విధంగా బియ్యం ఉత్పత్తి నిరంతరం పెరుగుతోందని, ఇది 2018-19లో 66.7 లక్షల టన్నుల నుండి 2022-23 నాటికి 164 లక్షల టన్నులకు పెరిగిందన్నారు.

బీహార్ ఉత్పత్తిని 63 లక్షల టన్నుల నుంచి 76 లక్షల టన్నులకు పెంచింది. 2023 నాటికి ఆంధ్రప్రదేశ్లో 4.40 మిలియన్ టన్నుల మిగులు నిల్వ ఉంది. ఇవి భారీ బియ్యం ఉత్పత్తి మరియు ఎగుమతులకు అవకాశాలను సూచిస్తాయని, ఆఫ్రికా, ఆసియా మరియు గల్ఫ్ లో భారతీయ బియ్యానికి భారీ డిమాండ్ ఉందన్నారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఉత్పత్తి చేయబడిన బాస్మతీయేతర బియ్యాన్ని గల్ఫ్, ., మరియు తూర్పు ఆసియా కౌంటీలలోని లు ఇష్టపడతారని చెప్పారు. గత 15 సంవత్సరాలుగా భారతీయ ఎగుమతిదారులు బ్రాండ్ ఇమేజ్తో సహా మార్కెట్ కనెక్టివిటీని ఏర్పాటు చేసుకున్నారన్నారు. కాబట్టి బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని వెంటనే ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.

## అత్త సొమ్ము అల్లుడి దానంలా కేంద్ర బడ్జెట్

- పేదల సొమ్ము కార్పొరేట్ పాలు చేస్తున్న కేంద్రం
- బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ పై విశ్లేషణ గావించడానికి బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, రాష్ట్ర అధికార ప్రతినిధి తాళ్లపాక భాగ్యలక్ష్మి సంయుక్త నేతృఎత్వంలో బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయం నందు మేధావుల చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తో పాటు ప్రముఖ బీసీ నాయకులు విజిఆర్ నారగోని తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తీరు తెన్నులపై విశ్లేషించారు. తదనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసు సురేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు దుర్లభంగా మారి పేదవాడి నడ్డి విరిచే విధంగా ఉంటున్నాయన్నారు. కేవలం మౌలిక వసతులు., గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు.,ఉద్యోగులకు ఆసరాగా ఉంటున్నామన్న నెపంతో సంపదను కార్పొరేట్కు కట్టబెడుతూ పేదవాడి బతుకును మృఎగ్యం చేస్తున్నారని వాపోయారు.. ఒకపక్క దేశ జిడిపి ప్రపంచంలోనే అయిదవ స్థానంలో ఉందని బిజెపి ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతున్నా వాస్తవాలు ప్రజలను విస్మయానికి గురి చేస్తున్నాయన్నారు. న్యాయవ్యవస్థ.,రాజకీయం .,ఉన్నతవిద్య .,కార్పొరేట్ వ్యవస్థ.,బ్యాంకింగ్., ఫైనాన్స్., ఎం ఎస్ ఎం ఈ., మీడియా.,ప్రభుత్వ శాఖలు ఇలా ఎక్కడ చూసినా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు తీవ్రమైన అన్యాయమే కనపడుతుందని స్పష్టపరిచారు.

వెనుకబడిన వర్గాల నుండి పుట్టిన బిడ్డగా మోడీ ఇకనైనా కళ్ళు తెరిచి గొప్పలకు పోవడం మాని దేశంలో ఆర్థిక అసమానతలను రూపుమాపాలని దాసు సురేష్ కోరారు..త్వరలో తెలంగాణలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన ఖాళీ ఖజానాతో., మోడీ చూపిన మొండిచేయితో నిరాశలో ఉన్నా తమను నమ్ముకున్న తెలంగాణ ప్రజలకు అండగా నిలవాలన్నారు.. కామారెడ్డి డిక్లరేషన్లో పేర్కొన్న విధంగా బీసీలకు అన్ని రంగాలలో అవకాశాలను ద్విగుణీకృఎతం చేయాలని కోరారు.. ఊరించే విధానాలకు స్వస్తి పలికి వాస్తవ పరిస్థితిలను ప్రజలకు తెలియజెప్పాలన్నారు.. నిజాయితీగా బీసీలకు కాంగ్రెస్ చేయగలిగే లబ్ధిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో స్పష్టపరచాలన్నారు.

బీసీ సబ్ ప్లాన్ ను ప్రకటించాలన్నారు.. ప్రభుత్వ ప్రాధాన్యతను తెలియజేపి స్పష్టమైన విధానాలతో సబ్బండ వర్గాలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రిని దాసు సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సామాజికవేత్త విజిఆర్ నారగోని, బీసీ రాజ్యాధికార సమితి పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ శ్రీమాన్ , మీడియా కార్యదర్శి మారేపల్లి లక్ష్మణ్ విద్యార్థుల రాజకీయ పార్టీ నాయకులు కోసిగా అనికేత్ మహిళా నాయకురాళ్లు బిల్ల దీపిక.,ప్రధాన కార్యదర్శి గోషిక స్వప్న , రాచిలక విజయ కుమారి, విద్యార్థి నిరుద్యోగ నాయకులు మహిపాల్ యాదవ్ బీజేపీ పార్టీ బీసీ నాయకులు రంగుల శంకర్ నేత, తాళ్లపల్లి శేఖర్ గౌడ్ , మంద వెంకట స్వామి , వున్న మహేష్ కుమార్ నేత , పోషం అశోక్ ,వాసల భూమనాధం , తదితరులు పాల్గొన్నారు..

## హెల్త్ వర్సిటీ పేరు మార్పు

### ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా పునరుద్ధరణ

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: ఏపీలో అధికార పగ్గాలు చేపట్టిన టీడీపీ కూటమి ప్రభుత్వం మరో కీలక మార్పు చేసింది. హెల్త్ వర్సిటీ పేరును మార్చింది. వైఎస్ఆర్ హెల్త్ వర్సిటీ పేరును ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీగా వునరుద్ధరిస్తూ ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు.. ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

మరోవైపు ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు వునరుద్ధరణ బిల్లుపై ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం శాసనసభలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం రాజకీయ కారణాలతోనే అప్పటి వైఎస్ జగన్ ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరును మార్చిందని విమర్శించారు. హెల్త్ వర్సిటీ పేరు మార్పు కారణంగా అనేక వర్సిటీలో అడ్మిషన్లకు ఇబ్బందులు ఎదురయ్యాయని.. విదేశాల్లో ఉన్నత విద్యకు వెళ్తున్న విద్యార్థులు ఇబ్బందిపడ్డారని చెప్పారు. ఎన్టీఆర్ లాంటి మహనీయుడి పేరును మార్చాలని వైసీపీ ప్రభుత్వానికి ఎలా అనిపించిందో అంటూ ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు.

## నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం

### కేంద్రానికి భారీ షాకిచ్చిన తెలంగాణ సర్కార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బడ్జెట్ పై అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సంద్రర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశ అభివృఎద్ధికి బాటలు వేశారు. వారి స్ఫూర్తితో ఇందిరాగాంధీ ఎన్నో సరళీకృఎత విధానాలను తీసుకొచ్చారు. దేశాన్ని అభివృఎద్ధి పథంలో నడిపించి ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్నారు. ఆ తరువాత సోనియాగాంధీ నేతృఎత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపేందుకు కృఎషి చేశారు. తెలంగాణ అభివృఎద్ధికి కావాల్సినవన్నీ విభజన చట్టంలో పొందుపరిచి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. విభజన హామీలు అమలు చేయడంలో మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే కేంద్ర పెద్దలను కలిసి మా విజ్ఞప్తులు ఇచ్చాం.

ఎవరి దయా దాక్షిణ్యాలతో నాకు ముఖ్యమంత్రి పదవి రాలేదు. ఎవరినో పెద్దన్న అంటే నాకు ఈ పదవి రాలేదు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మూడు సార్లు ప్రధానిని కలిశా.. 18 సార్లు కేంద్ర మంత్రులను కలిశాం. తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. ప్రజాస్వామ్య స్ఫూర్తితోనే కలిశాం తప్ప ఎవరి దగ్గరో వంగిపోవడానికో లొంగిపోవడానికో కాదన్నారు. తెలంగాణపై కేంద్రానిది వివక్ష మాత్రమే కాదు.. కక్ష పూరిత వైఖరి. కొంతమంది త్యాగాలు చేశామని చెప్పుకుంటున్నారు. ఎమ్మెల్యే కాకుండానే కొందరికి మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ అని వాళ్లు గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఒక్క రూపాయి పన్ను చెల్లిస్తే తెలంగాణకు కేంద్రం ఇచ్చేది 43 పైసలే.. బీహార్ కు రూ. 7.26 పైసలు. తెలంగాణ నుంచి రూ. 3 లక్షల కోట్లకుపైగా పన్నుల రూపంలో ఇస్తే.. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చేది రూ. 1 లక్షా 68వేల కోట్లు మాత్రమే. మన హక్కులు మనకు ఇవ్వకపోవడం వల్లే ఈ అంశంపై సభలో చర్చించాల్సిన పరిస్థితి వచ్చింది. ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్నది ఎంత? దక్షిణాది రాష్ట్రాలు పన్నుల రూపంలో కేంద్రానికి చెల్లిస్తున్నది రూ. 22 లక్షల 26 వేల కోట్లు. కేంద్రం ఐదు రాష్ట్రాలకు తిరిగి ఇచ్చేది రూ. 6 లక్షల 42వేల కోట్లు మాత్రమే. యూపీ పన్నుల రూపంలో కేంద్రానికి ఇచ్చేది రూ. 3 లక్షల 41వేల కోట్లు మాత్రమే. కానీ, యూపీకి కేంద్రం తిరిగి ఇచ్చేది రూ. 6 లక్షల 91వేల కోట్లు. ఐదు రాష్ట్రాలకు ఇచ్చిన నిధుల కంటే యూపీకి చెల్లించేది ఎక్కువ.. ఇదీ కేంద్రం వివక్ష. దేశం 5 ట్రిలియన్ ఎకానమీ సాధించాలంటే హైదరాబాద్ అభివృఎద్ధికి నిధులు ఇవ్వాలని ప్రధానికి స్పష్టంగా చెప్పాం. మూసీ అభివృఎద్ధికి, మెట్రో విస్తరణకు, ఫార్మా అభివృఎద్ధికి నిధులు ఇవ్వాలని కోరాం. ఐఐఎం, సైనిక్ స్కూల్ ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదు.

సభలో పార్టీలు, వ్యక్తుల ప్రయోజనాల కోసమే కొంతమంది మాట్లాడటం శోచనీయం. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవటం పెద్ద కష్టం కాదు. రాష్ట్రాలకు న్యాయంగా దకాల్సిన వాటా దక్కడంలేదు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరు నిముషం వరకు ప్రయత్నం చేశాం. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈ నెల 27న జరిగే నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### నేడు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు

# బీఆర్ఎస్ బృందం

- కేటీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో పయనం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శించేందుకు గురువారం రోజున బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృఎందం వెళ్లనుంది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ ప్రసంగం ముగిసిన వెంటనే వారంతా బయలుదేరనున్నారు. అసెంబ్లీ నుంచి భారీ ర్యాలీగా ప్రత్యేక బస్సుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వెళ్లనున్నారు. కాళేశ్వరం చేరుకుని మొదటగా ఎల్ఎండి రిజర్వాయర్ సందర్శిస్తారు. అనంతరం గురువారం రాత్ర రామగుండంలో బీఆర్ఎస్ బృఎందం బస చేయనుంది. ఎల్లుండి 10గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, 11గంటలకు మేడిగడ్డ బ్యారేజీ సందర్శిస్తారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృఎందం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఈ పర్యటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని గులాబీ శ్రేణులు మండిపడుతున్నారు. ప్రాజెక్టు పగుళ్లు, ఇసుకలో కూరుకుపోతోందంటూ చేసే ప్రచారాలు మానుకోవాలని హితవు పలుకుతున్నారు. మేడిగడ్డ ప్రాజెక్టును బీఆర్ఎస్ ఎమ్మెల్యే వుట్ట మధుకర్ సోమవారం రోజున సందర్శించారు. పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు తట్టుకుని మేడిగడ్డ నిలబడినట్లు ఆయన చెప్పుకొచ్చారు.

దీనిపై తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలోనూ బృఎందం పర్యటనకు వెళ్లనుండడంతో రాజకీయంగా ఆసక్తి వాతావరణం నెలకొంది.

### మదనపల్లిలో ఫైల్స్ దహనంపై

## దర్యాప్తు ముమ్మరం

- ఘటనకు అనుమానితుల కాల్ డేటా, సిగ్నల్స్ పరిశీలిస్తున్నాం
- అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

మదనపల్లె (మేజర్ న్యూస్) : అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దహనం ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

కార్యాలయంలో 25 అంశాలకు సంబంధించి రెవెన్యూ డాక్యుమెంట్లు దగ్ధమయ్యాయని, పాక్షికంగా కాలిపోయిన 700 డాక్యుమెంట్లు రికవరీ చేసినట్టు చెప్పారు. వీటికి సంబంధించిన నివుణులు అందరినీ పిలిపించి నమూనాలు సేకరించామన్నారు. అధికారులు, ఇతరుల పాత్రపై విచారణ చేస్తున్నామన్నారు. కార్యాలయంలో దస్త్రాలు దహనం జరగడానికి ముందే ఇంజన్ ఆయిల్ ఉన్నట్లు గుర్తించామన్నారు.

నివేదికలు వస్తే.. మరిన్ని ఆధారాలు బయటకు వస్తాయని తెలిపారు. ఇప్పటి వరకు 35 మంది అనుమానితులను గుర్తించి విచారణ జరువుతున్నామని చెప్పారు. సీఎం ఆదేశాల మేరకు దర్యాప్తు ముమ్మరం చేశామని, ఎలాంటి డెడ్లైన్ పెట్టలేదన్నారు. ఈ ఘటనలో అసలు కుట్రదారులు ఎవరో నిష్పక్షపాతంగా తేల్చాలని సీఎం ఆదేశించారని చెప్పారు.

### ఫీజు రియంబర్స్‌మెంట్

## స్కాలర్‌షిప్స్ ఇవ్వండి

- విద్యార్థుల జీవితాలు నిలబెట్టండి
- పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి, నేతల అరెస్ట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పిడిఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు పోలీసుల మద్దతు తోవులాట విద్యార్థి నేతల అరెస్టు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు మాట్లాడుతూ.. బడ్జెట్ లో విద్యా రంగానికి 30% నిధుల్ని కేటాయించాలని, నీట్ బాధ్యులకు న్యాయం చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్రానికి ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని, అన్ని యూనివర్సిటీ లకు వీసీ లను నియమాకం చేయాలని, అన్ని రకాల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలి, యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సంక్షేమ హాస్టల్ కు సంత భవనాలు నిర్మించాలని, గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్షిప్లను పెంచాలని ఈ డిమాండ్స్ పై పి డి ఎస్ యు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కి పిలువు నిచ్చింది. అసెంబ్లీ నడుస్తుండగానే, దాని ఎదుట పి డి ఎస్ యు నాయకులు, కార్యకర్తలు జెండాలతో, కరపత్రాలతో ఒక్కపెట్టున ఆందోళన కు దిగారు. ఈ ప్రజాస్వామిక నిరసనను సహించలేని పోలీసులు విద్యార్థులపై దాడి చేస్తూ, దొరికిన వారిని దొరికినట్లు గా అరెస్ట్ చేసి, బండ్లగూడ, కచన్ బాగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు బోనగిరి మధు, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, ఉపాధ్యక్షులు నవీన్,ప్రణయ్, కోశాధికారి మామిడాల మహేష్ రాష్ట్ర నాయకులు శ్యామ్,మాధారవు నాగరాజు, యశ్వంత్, మహేష్, విజయ్ లతో పాటు 30 మంది ఉన్నారు. గత అర్ధరాత్రి నుండే ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం పోలీసులు సంగారెడ్డి జిల్లాలో సురేష్, నర్సింహారెడ్డి, సందీప్ లతో పాటు మొత్తం 12 మందిని ముందస్తుగా సంగారెడ్డి, జహీరాబాద్, పటాన్చెరు లలో అరెస్ట్ చేశారు. అలాగే హైదరాబాద్ లో ఉపాధ్యక్షులు సైదులు ను తెల్లవారు జామున ఇంటి వద్ద అరెస్ట్ చేసి అంబర్పేట్ స్టేషన్ లో ఉంచారు.

### ప్రధాన మంత్రి

## నరేంద్ర మోడీకి ధన్యవాదాలు

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి**

ఏపీ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: వ్యవసాయానికి పెద్ద పీట వేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురు పాటి కుమార స్వామి ఒక ప్రకటన ధన్యవాదాలు తెలిపారు.

భారత దేశం వ్యవసాయమే జీవనాధారంగా ఉండే దేశం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంతటి బడ్జెట్ ఇచ్చిన ఏకైక ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మాత్రమే వ్యవసాయంతో నే దేశ ప్రజలకు ఆహార ధాన్యాలు అందించడమే కాదు దేశాభివృద్ధికి రైతే వెన్నుముక అనే అంశాన్ని ప్రధాని వ్యవసాయ కేటాయింవులకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రధానికి ప్రతి రైతు రుణపడి ఉన్నాడన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయింపు వల్ల వ్యవసాయ ఉత్పాదక రంగాన్ని బలోపేతం చేస్తుందని ఆయన కొనియాడారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.లు 5 To 17/EE/R&B/JGTL/2024 -25, తేదీ: 20-07-2024
పనుల సంఖ్య (13) పనుల పేరు: దిగువ సంతకందారుచే AM నుండి R&B గొల్లపల్లి సెక్షన్ రోడ్లు మొదలైనవి. మొత్తం అంచనా వ్యయం: 99.68 లక్షలు. బిడ్ డాక్యుమెంట్లు ప్రారంభం & ముగింపు తేది: 25-07-2024, ఉ॥ 10.30 గం॥ల నుండి 02-08-2024 మ॥ 3.00 గం॥ల వరకు. చివరి తేదీ 02-08-2024 మ॥ 3.30 గం॥ల వరకు. ప్రైస్ బిడ్ తెరవబడు తేదీ: 02-08-2024 సా॥ 4.00 గంటలకు. మరిన్ని వివరాలు "ఇ" ప్రొక్యూర్‌మెంట్ "e"procurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నెం. 9440818090.
సం/- డిస్ట్రిక్ట్ ఆర్&బి ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్&బి) జగిత్యాల
DIPR.RO.No.376-DP/CL/Advt/1/2024-25 , Dt: 24-07-2024

ఎప్పటిలాగే, షరా మాములు గానే 2024 - 25 కేంద్ర బడ్జెట్ యువత, వెనుకబడ్డ వర్గాలు,మహిళలు ముఖ్యంగా పేద,మధ్య తరగతి సంక్షేమంపై ఈ బడ్జెట్ ప్రదానంగా దృష్టి పెట్టడం,ఫోకస్ చేయడం ఎంతైనా హర్షణీయం. ఇందులో భాగంగా యువత నైపుణ్యాభివృద్ధికి, ఉపాధికి రూ 2 లక్షల కోట్లు కేటాయించి దేశీయంగా ఉన్నత విద్యకు రుణ భరోసా ఇచ్చారు. అదేమాదిరి వచ్చే ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 4.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం కలిగించేలా ఈ 2 లక్షల కోట్లను ఖర్చు చేయనున్నట్లు మన కేంద్ర ఆర్థిక మంత్రి మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ సెలవిచ్చారు. అంటే ఉద్యోగాల కల్పన కోసం మూడు, నైపుణ్యాల అభివృద్ధి కోసం రెండు ప్రోచ్చాహక పథకాలను చేపడతామని ప్రకటించడంతో

## బడ్జెట్ కొంత మోదం మరి కొంత ఖేదం

పాటు,కొత్త ఉద్యోగాలు ఇచ్చే సంస్థలకు,కొత్తగా ఉద్యోగాలలో చేరేవారికి ప్రయోజనాలు కల్పిస్తామని కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ స్పష్టం చేయడం దేశ వ్యాప్తంగా వున్న యువతకు ఎనలేని ఊరటను ఇచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అంతేగాకుండా ఏ దేశానికైనా మహిళలే వెన్నెముక అని, దేశ సుస్థిరాభివృద్ధికి మహిళా సాధికారత, భాగస్వామ్యం కీలకం అని భావించిన కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ లో మహిళలకు రూ 3 లక్షల కోట్లకు పైగా కేటాయించారు. అంతేకాదు మహిళలు అధిక సంఖ్యలో ఉద్యోగాల్లో చేరేలా ప్రొత్సహించేందుకు దేశంలో మహిళా హాస్టళ్ళను ఏర్పాటు చేయడంతో పాటు పనిచేసే తల్లులకు ఆసరాగా,ఆలంబనగా ఉండేందుకు పని ప్రదేశాల్లో శిశు సంరక్షణ కేంద్రాలను నిర్మించడంతో పాటు మహిళలకు ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ, స్వయం సహాయక బృందాలకు మార్కెట్ అవకాశాలు లభించేలా చూస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రకటించడం దేశవ్యాప్తంగా వున్న మధ్యతరగతి మహిళలకు ఎంతో కొంత మేలు చేసేదే,లాభం చేకూర్చేదే, వారి అభివృద్ధికి ఖచ్చితంగా ఈ బడ్జెట్ ఓ మంచి సహకారం,హితోదికమైన తోడ్పాటును అందించేదే అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. అదేమాదిరి వ్యవసాయ రంగంలో సంపూర్ణ స్వావలంబన దిశగా కోటి మంది రైతులను సహజ సాగుకు మళ్ళించడం తదితర లక్ష్యాలతో రైతు సంక్షేమానికి పెద్ద పీట ఈ బడ్జెట్ వేయడం వల్ల రైతులు కొంతలో కొంత వారి రంగంలో అభివృద్ధి పథంలో పయనించేందుకు వారికి ఓ సువర్ణ అవకాశం లభించినట్లయింది.ఇక ఇప్పటికే గత పదేళ్ల పాలనలో 25 కోట్ల మంది భారతీయులను పేదరికం నుంచి విముక్తులు చేశామని ఇప్పుడు సైతం అదే మార్గంలో, బాటలో పయనించడంతో పాటు మధ్యతరగతి వర్గాల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా వారి అభివృద్ధికి రెక్కలు తొడిగేలా బడ్జెట్ లో పలు నిర్ణయాలు తీసుకున్నామని,గిరిజనులకు మరింత సాధికారత దక్కేలా ఈ బడ్జెట్ ను పొందుపరిచామని మన ప్రియతమ ప్రదాని మోదీజీ వివరించడాన్ని బట్టి ఈ బడ్జెట్ ద్వారా పేదలు,మధ్యతరగతి వర్గాలకు ఓ చేయూతను అందివ్వడంతో పాటు వారి జీవనానికి సైతం ఓ ఎనలేని భరోసాను కల్పించినట్లయింది. ఏదిఏమైనా ' అన్ని ఉండి అల్లుడి నోట్లో శని లాగా ' ఒక వైపు నరేంద్ర మోదీజీ సారథ్యంలోని ఎన్.డి.ఏ సర్కారు ను కేంద్రంలో ఏర్పాటు చేయడంల, కొలువు తీరేలా చేయడంలో కీలక, ప్రముఖ పాత్ర పోషించిన నితీష్ కుమార్ సారథ్యంలోని బీహార్ రాష్ట్ర అభివృద్ధికేమో 60 వేల కోట్లు కేటాయిస్తే,మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చేసరికి కేవలం అమరావతి కోసమని మాత్రమే రూ 15 వేల కోట్ల ప్రపంచ బ్యాంకు రుణం కేటాయించడం ఎంతైనా కాస్తంతా నిరాశ కలిగించే విషయమే.అయినా ఆ అప్పును తీర్చే గడువు మాత్రం 30 ఏళ్ల తరువాత కావడంతో ఇప్పటికిప్పుడు మన రాష్ట్ర రాజధాని అభివృద్ధి విషయంలో ఏ మాత్రం చింత,ఆందోళన అవసరం లేదు అన్న మాట. ఏమైనా ఈ బడ్జెట్ విషయంలో కేంద్రప్రభుత్వం మన రాష్ట్రానికి మాత్రం కొంత మొండి చెయ్యి చూపినట్లే అనే మాట అక్షర సత్యం.ఎందుకంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కావలసిన ప్రత్యేక హొదా అంశాన్ని ఈ బడ్జెట్ లో ప్రస్తవించకపోవడం,పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్ లో సరిఅయిన ప్రాధాన్యత లభించక పోవడం,విశాఖ కర్మాగారాన్ని ప్రయివేటికరణ చేయబోమని ప్రకటించకపోవడం,విభజన హామీలపై స్పష్టత ఇవ్వకపోవడం వెరసి ఈ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కొంత మోదం మరి కొంత ఖేదంలా యావత్ కోట్లాదిమంది మన రాష్ట్ర ప్రజానీకానికి చాలా స్పష్టంగా అరటి పండు ఓలిచినట్లుగా కనపడుతున్నది అనే మాట సత్యదూరం కాదు. జై భారత్! హమారా భారత్ మహాన్! జైహింద్!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఊతకర్రలకు ఊతం ఇచ్చిన బడ్జెట్

- తెలంగాణ అభివృద్ధికి "శుష్క వాగ్దానాలు,శూన్య హస్తాలు
- ప్రజలకు,నాయకులకు బుద్ధి చెప్పిన మోడీ".
- 'తెలంగాణ' పదాన్ని ఉచ్చరించన ఆర్థికమంత్రి,తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్
- 8 పార్లమెంట్ సీట్లను కట్టబెట్టినా పైసా విదల్చని కమలనాథులు
- ఇప్పుడు తలలు పట్టుకొని ఏం లాభం అంటున్న ప్రజానీకం



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్,
9849328496

2024-25 బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి తెలంగాణకు 11వ సారి కూడా తీవ్ర అన్యాయం చేశారు.గత పదేళ్ళలో మోది ప్రభుత్వ తెలంగాణ అభివృద్ధికి "శుష్క వాగ్ధానాలు,శూన్య హస్తాలు" చూపారు. ఈ సారి కూడా మోదీ సూచన మేరకు ఆర్థికమంత్రి,తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్ గారు 'తెలంగాణ' అనే పదాన్ని కూడా కూడా తన 85 నిముషాల బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా ప్రస్తానించ లేదు.
మన తెలంగాణకు బీజేపీ ఇంత అన్యాయం గత పదేళ్ళుగా అదే పనిగా చేస్తున్నా బుద్ధి,జ్ఞానం లేని మన తెలంగాణ ప్రజలు ఏమాత్రం సోయి లేకుండా బీజేపీకి ఓట్లు గుద్ది 8 పార్లమెంట్ సీట్లను కట్టబెట్టారు.ఇప్పుడు తలలు పట్టుకొని ఏం లాభం?
మోదీకి మొదటి నుంచి వ్యక్తిగతంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం ఇష్టం లేదు. ఇప్పటేకే రెండు మూడు సార్లు 'తల్లిని చంపి, బిడ్డను తీసారు' అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ళలో అనేక సార్లు తెలంగాణ అభివృద్ధి పథకాలకు ఆర్థిక సహాయం కోసం కేసీఆర్ ,ఆయన మంత్రులు కేంద్రానికి అనేక వినతి పత్రాలు ఇచ్చారు,ఇప్పుడు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా గత 8 నెలల కాలంలో 3 సార్లు తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని స్వయంగా విజ్ఞప్తులు చేశారు. కేంద్ర మంత్రులను కలిసి ప్రాధేయ పడ్డారు. అయినా మోదీ ప్రభుత్వం వారి విజ్ఞప్తిని పెడచెవిన పెట్టింది. తెలంగాణ ప్రజలు 8 ఎంపీ సీట్లలో బీజేపీని గెలిపిస్తే తెలంగాణకు ఒరిగిందేమిటి? కిషన్ రెడ్డి,బండి సంజయ్ కి కేంద్రంలో మంత్రి పదవులుదక్కాయి. తెలంగాణ ప్రజలకు ఏం దక్కింది? తమ రాష్ట్రాలకు జరిగిన అన్యాయానికి పంజాబ్ వాళ్ళు గొంతెత్తారు. కర్ణాటక వాళ్ళు కత్తులు దూశారు. బెంగాల్ వాళ్ళు బెబ్బులులై గర్జించారు. కానీ తెలంగాణ బీజేపీ నాయకులకు చీమూ,నెత్తురులు లేవు.సభ లోపల, బయటా కనీసం వారికి గొంతు పెగల్లేదు.వీరు అసమర్థులనీ, కనీసం పార్లమెట్ లో నోరు తెరవని వాజమ్మలనీ వారికి వారే రుజువు చేసుకున్నారు.వారికి తెలంగాణ ఆత్మగౌరవం కాపాడాలన్నా సోయి కూడా లేదు. 48లక్షల కోట్ల పైచిలుకు బడ్జెట్ లో 4 పైసలు కూడా నిర్మలంమ్మ తెలంగాణకు విధిలించ లేదు. చంద్రబాబు,నితీష్ కుమార్ ఊత కాళ్ళతో నిలడిన బీజపీ ప్రభుత్వం కృతజ్ఞతగా ప్రధాని మోడీ కేవలం తన కుర్చీని కాపాడుకొనేందుకు బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఇతోదికంగా నిధులు పారించాడు.ఉదాహరణకు ఆంధ్ర ప్రదేశ్ కు ఈ బడ్జెట్ లో పోలవరం నిర్మాణానికి హామీ లభించింది.రాజధాని నిర్మాణానికి నిధులు సమకూర్చింది. ఉత్తరాంధ్ర, రాయల సీమ పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు ఇస్తుంది.అలాగే బీహార్ కు రహదారుల నిర్మాణానికి రూ.26 వేల కోట్లు,పవర్ ప్లాంట్ నిర్మాణానికి రూ21,400 కోట్లు,వరదలు నివారణకు రూ.11,500 కోట్లు,గయలో ఇండస్ట్రియల్ కారిడార్ నిర్మాణానికి, అలాగే పర్యాటక కేంద్రంగా నలంద ప్రాంతం అభివృద్ధికి,కొత్త ఎయిర్ పోర్టులకు,వైద్య కాలేజీలకు బీహార్ రాష్ట్ర బడ్జెట్ ను తలపించేలా కేంద్ర బడ్జెట్లో కేటాయింపులను ఈసారి నిర్మలమ్మ ప్రభుత్వం చేసింది. సంతోషమే ఆ రాష్ట్రాల అభివృద్ధికి నిధులు ఇవ్వవలసిందే.మనకు అభ్యంతరం లేదు. వారిపై మనకు సోదర రాష్ట్రగా అసూయ లేదు.కానీ రాష్ట్ర పునర్విభజన చట్టంలో తెలంగాణ కూడా ఉందనే విషయం మోదీ ప్రభుత్వానికి తెలియదా? తెలంగాణ పై ఇంత చిన్నచూపెందుకు?తెలంగాణ పెండిగ్ సమస్యలు ఉదాహరణకు మూసీ రివర్ ఫ్రంట్, రీజనల్ రింగ్ రోడ్, మెట్రోరైల్, బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్, ఐటీఐఆర్ వంటి సమస్యలపై కనీసం బడ్జెట్ లో ఎందుకు నిధులు కేటాయించే ప్రస్తావన చేయలేదు? తెలంగాణ పై ఇంత కక్ష దేనికి? ఈబడ్జెట్ లో ఎంతో కొంత నిధులు కేటాయిస్తే కేంద్రానికి పోయేదేముంది? మన బీజేపీ ఎంపీలకు తెలంగాణ నుంచి ఓట్లు, సీట్లు మాత్రమే కావాలి కానీ,వారికి తెలంగాణ అభివృద్ధి అవసరం లేదన్నారు.ప్రధానిని,ఆర్థిక మంత్రిని నిధుల కోసం ఎందుకు నిలదీయలేదు? ఇలాంటి చేతకాని నాయకులు మనకు ప్రతినిధులుగా ఉన్నా ఒక్కటే, లేకున్నా ఒక్కటే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీని ఉమ్మడిగా ఎధిరించి చిత్తు,చిత్తుగా ఓడించాలి.తెలంగాణలో కాంగ్రెస్,బీఆర్ఎస్ ఉమ్మడిగా బీజేపీ పతనానికి ఏకం కావాలి. బీజేపేతర రాష్ట్రాలలో విపక్ష కూటమితో చేతులు కలిపి దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీని గెలవకుండా చూడాలి.దక్షణాది రాష్ట్రల సొమ్ముతో బీజేపీ పాలిత లేదా బీజేపీ అనుకూల రాష్ట్రల అభివృద్ధికి పక్షపాతంతో ఏకపక్షంగా బీజేపీ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. తెలంగాణ కూడా భారత దేశంలో ఉందనే సోయి బీజేపీ ప్రభుత్వానికి లేదు. 2014 నంచి ఒక పథకం ప్రకారం సమాఖ్యా విధానానికి బీజేపీ తూట్లు పొడుస్తుంది. లౌకిక సిద్ధాంతానికి హాని చేస్తుంది. కుల,మత భావోద్వేగాలను రెచ్చగొట్టి జాతీయ సమైక్యతా భావాన్ని తృణీకరిస్తుంది. ఉత్తర,దక్షణ ప్రాంతాలుగా సంకుచిత విభజన రాజకీయాలు చేస్తుంది.దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా విపక్షాలు ఐక్యంగా పూర్వపు జనతా పార్టీలా, విపక్షాల ఐక్య సంఘటనగా ఏర్పడి బీజేపీ విముక్త భారత్ నిర్మించుకోవాలి. అప్పుడేమన దేశం వివక్షతలు లేని దేశంగా బాగుపడుతుంది. రేపు శాసన సభలో తెలంగాణ అభివృద్ధికి జరిగిన అన్యాయంపై కాంగ్రెస్, బీఆరెఎస్ ఉమ్మడిగా తీర్మానం చేసి ఉమ్మడిగా రాష్ట్ర సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలి. మన హక్కులు,అభివృద్ధిని కాపాడుకోవాలి.

# పేలవమైన కేటాయింపులు నిరాశ నిస్పృహలు కలయిక బడ్జెట్

- ఆదాయ అసమానతలు వంటి కీలక సమస్యలు పరిష్కరించడంలో విఫలం
- సామాన్య ప్రజల ఆశలు, అంచనాలకు పూర్తి విరుద్ధం
- నిన్నటి సమస్యలకు కనిపించని నిజమైన పరిష్కారం
- "మహిళల భద్రతపై ఎనలేని ఆందోళనలు
- ఆర్థిక అసమానతలను పరిష్కరించడానికి కనిపించని చర్యలు



డా. యం. సురేష్ బాబు
9989988912

కేంద్ర బడ్జెట్ అనేది కేవలం ఆదాయ మరియు వ్యయాల ప్రకటన మాత్రమే కాదు, ప్రస్తుత ప్రభుత్వం యొక్క విధాన పత్రం గా పనిచేస్తుంది. ఇది అధికారంలో ఉన్న వారి ప్రాధాన్యత, వ్యూహాలు మరియు కట్టుబాట్లను ప్రతిబింబిస్తుంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-2025 బడ్జెట్ను మంగళవారం పార్లమెంటులో ప్రవేశపెట్టారు. దురదృష్టవశాత్తు, ఆదాయ అసమానతలు వంటి కీలక సమస్యలు పరిష్కరించడంలో బడ్జెట్ విఫలమైంది. సామాన్యులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన ఆందోళనల గురించి ప్రస్తావించాల్సిన అవసరం లేదని విమర్శకులు దీనిని అండర్వెల్మింగ్ బడ్జెట్గా పేర్కొన్నారు. బడ్జెట్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వంటి కీలకమైన ప్రాంతాలను పట్టించుకోలేదు, సాధారణ పౌరుల ఆదాయాన్ని మెరుగుపరచడానికి తగిన చర్యలు తీసుకోలేదు. ఏంజెల్ ఇన్వెస్టర్లకు పన్నును రద్దు చేయడం మాత్రమే గుర్తించదగిన నిబంధనగా కనిపించింది, ఇది విస్తృత ఆర్థిక సవాళ్లు పరిష్కరించడానికి పెద్దగా ఉపకరించదు. ప్రస్తుతం దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయి. సామాన్య ప్రజలు, రైతులు, పేదలు, కూలీలు, మహిళలు, యువత ఈ బడ్జెట్ తమకు కొంత ఊరటనిస్తుందని, భరోసా ఇస్తుందని ఆశించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని, ఉపాధి అవకాశాలను కల్పించాలని, ప్రజల ఆర్థిక స్థిరత్వానికి ప్రత్యక్ష మద్దతునిస్తుందని వారు ఆశించారు. అయితే ఈ బడ్జెట్ సామాన్య ప్రజల ఆశలు, అంచనాలకు పూర్తి విరుద్ధంగా మారడంతో కేంద్ర బడ్జెట్ ఖజానా ఖాళీగా, అడ్రస్ లేకుండా పోయింది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వార్షిక బడ్జెట్ సమర్పణను చాలా మంది నిస్సహాయ దిశానిర్దేశం చేశారు, ఆనాటి ఒత్తిడి సమస్యలకు నిజమైన పరిష్కారం అందించలేదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం మరియు ఆర్థిక అసమానతలను పరిష్కరించడానికి ఖచ్చితమైన చర్యలు లేకపోవడం తీవ్ర నిరాశ పరిచిన విషయం. ప్రభుత్వ విధానం దాని పౌరుల పోరాటాల నుండి డిస్కనెక్ట్ అయినట్లు కనిపిస్తోంది, చాలా మంది నిరాశగా ఎదురుచూస్తున్న మద్దతు, హామీని అందించడంలో బడ్జెట్ విఫలమైంది. కేవలం తన ప్రభుత్వానికి మద్దతు తెలుపుతున్న బీహార్ మరియు ఆంధ్రప్రదేశ్ కు పేలవమైన కేటాయింపులు ఇచ్చి 'కుర్సీ బచావో' (సీటును కాపాడుకోండి) బడ్జెట్గా ఉంది. క్లిష్టమైన సమస్యలను, ముఖ్యంగా మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది. "మహిళలకు సంబంధించిన ప్రధాన ఆందోళన వారి భద్రత, ఈ సమస్య పరిష్కరించబడలేదు. ద్రవ్యోల్బణం నియంత్రణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోదలుచుకోవడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో కొనుగోలు శక్తి నిరంతరం తగ్గుతోంది. 2024 కాంగ్రెస్ మేనిఫెస్టో నుండి ఆర్థిక మంత్రి కాపీ చేసినట్లుగా కనిపించడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఎన్నికల ఫలితాల తర్వాత ఆర్థిక మంత్రి కాంగ్రెస్ మేనిఫెస్టో లోక్ సభలో చదివారు. ఆమె కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో 30 వ పేజీలో వివరించిన ఉపాధి-అనుసంధాన ప్రోత్సాహకాన్ని వాస్తవంగా స్వీకరించారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని 11వ పేజీలో పేర్కొన్న ప్రతి అప్రెంటిస్కు భత్యంతో పాటు అప్రెంటిస్షిప్ పథకాన్ని ప్రవేశపెట్టింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని కొన్ని ఇతర ఆలోచనలను ఆర్థిక మంత్రి కాపీ చేసింది. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్కు 'ప్రత్యేక కేటగిరీ' హోదాను నిరాకరించింది. అయితే, బిజెపి నేతృత్వంలోని ఎన్డిఎలో భాగమైన ఆంధ్రప్రదేశ్లోని అధికార టిడిపి మరియు బీహార్లోని జెడి (యు) బడ్జెట్లో ప్రకటించిన ప్యాకేజీల రూపంలో ప్రత్యేక దృష్టిని ఆకర్షించాయి. ఆర్థిక మంత్రి ప్రసంగంలో ముఖ్యమైన ప్రస్తావన లేకుండా నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా ఎదగడంలో కీలకమైన రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ను విస్మరించడంపై వివిధ వర్గాల నుండి ఇది ప్రతిస్పందనలకు దారితీసింది. ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఎంపీ, కేరళ రాష్ట్రాల అభివృద్ధి కార్యక్రమాలను బీజేపీ ప్రభుత్వం విస్మరించి రాష్ట్ర యువత, రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. మోదీ ప్రభుత్వ 11వ బడ్జెట్లో నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతులు, మహిళలు, యువత తప్పిపోవడం వంటి సమస్యలు ఉన్నాయి ఇది నిస్సహాయత మూటబీ ఇటువంటి పరిస్థితుల్లో కూడా ప్రజలు జీవించి ఉన్నందుకు దేవునికి ధన్యవాదాలు. దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి అవసరమైన సంస్కరణవాద విధానాలు బడ్జెట్లో లేవు, కేంద్ర బడ్జెట్ పాత పద్ధతిని అనుసరిస్తుంది, ఇక్కడ కొద్దిమంది ధనవంతులు సంపన్నులు మినహా దేశంలోని పేదలు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు, అట్టడుగున ఉన్న మరియు నిర్లక్ష్యానికి గురైన వర్గాలకు మంచి రోజులపై ఆశలు లేవు. 125 కోట్లకు పైగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, వారికి మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సంస్కరణ విధానాలు, ఉద్దేశాలు కూడా ఈ కొత్త ప్రభుత్వానికి లేదు. ఈ చెత్త బడ్జెట్లో ఇలాంటి కేటాయింపులతో ప్రజల జీవితాలు సంతోషంగా, సుభిక్షంగా మారతాయని అనుకోవడం సుద్ద అవివేకం. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఆదాయ అసమానత వంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన, దిశా నిర్దేశం లేకపోవడంతో బడ్జెట్ విఫలమైంది. అరువు తెచ్చుకున్న ఆలోచనలపై ఆధారపడటం కేవలం కొన్ని రాష్ట్రాలపై దృష్టి సారించడం, ఇతరులను నిర్లక్ష్యం చేయడం వంటివి సమాజంలోని వివిధ రంగాలలోని అసంతృప్తిని మరింత నొక్కి చెబుతున్నాయి.

# విజయ్ దివస్ రజతోత్సవాలు

1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో మన దేశం పాకిస్తాన్ పై విజయం సాధించి నేటికి సరిగ్గా 25 సంవత్సరాలు. ఈ యుద్ధం సందర్భంగా భారత సైన్యం ప్రదర్శించిన అసమాన్య ధైర్యసాహసాలు మరియు శౌర్యప్రతాపాలను గుర్తు చేసుకుంటూ, వారి పట్ల మన కృతజ్ఞతను చాటుకోవడంతో పాటు సంఘీభావాన్ని తెలిపేందుకు ప్రతి సంవత్సరం జూలై 26న దేశవ్యాప్తంగా "విజయ్ దివస్" జరుపుకుంటున్నాము. ఈ యుద్ధంలో 527 మంది భారత సైనికులు వీరమరణం పొందగా 1,363 సైనికులు క్షతగాత్రులయ్యారు. ఒక సైనికుడు యుద్ధ ఖైదీగా పాక్ దళాలకు చిక్కాడు. భారత సైన్యం యొక్క ఒక హెలికాప్టర్, జెట్ యుద్ధ విమానాన్ని పాక్ సైన్యం పేల్చివేయగా మరొక యుద్ధ విమానం కూలిపోయింది. కార్గిల్ పట్టణం శ్రీనగర్ నుండి 205 కిమీ దూరంలో భారత్ %-% పాకిస్థాన్ అంతర్జాతీయ నియంత్రణ రేఖ మీదుగా ఉంటుంది. వేసవికాలంలో సైతం చాలా చల్లగా ఉండే కార్గిల్ ఉష్ణోగ్రతలు తరచూ మైనస్ 48 డిగ్రీలకు పడిపోతుంటాయి. కార్గిల్ యుద్ధం **నేపథ్యం:** కార్గిల్ యుద్ధం భారతదేశం మరియు పాకిస్తాన్ ల మధ్య మే నుండి జూలై 1999 వరకు జమ్మూ మరియు కాశ్మీర్లోని కార్గిల్ జిల్లాలో ఇరు దేశాల సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వెంబడి మరియు ఇతర ప్రాంతాలలో జరిగింది. మే 1999 ఆరంభంలో పాకిస్థానీ తీవ్రవాదులు భారత ఆధీనంలోని భూభాగంలోకి చొరబడి కీలక స్థానాలను ఆక్రమించుకున్నాయి. మే 3 %-% 12 మధ్య భారత సైన్యం అక్రమ చొరబాట్లను గుర్తించి, మే 15 నుండి 25 వరకు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించి, మే 26, 1999న, అక్రమ చొరబాటుదార్లను మరియు పాకిస్థాన్ బలగాలను తరిమికొట్టేందుకు "ఆపరేషన్ విజయ్" సైనిక చర్య చేపట్టింది. కాశ్మీర్లోని వివాదాస్పద ప్రాంతంలో రెండు దేశాల మధ్య వాస్తవాధీన నియంత్రణ రేఖ యొక్క భారతదేశం వైపున ఉన్న వ్యూహాత్మక స్థానాల్లోకి కాశ్మీరీ తీవ్రవాదుల వేషధారణలో పాకిస్థానీ సైనికులు చొరబడటం వలన ఈ ఘర్షణ తలెత్తింది. అక్రమ చొరబాటుదారులను మన భూభాగం నుండి తరిమివేయడం కోసం సముద్ర మట్టానికి 18,000 అడుగుల ఎత్తులో నైసర్గికంగా అత్యంత క్లిష్టతరమైన ప్రాంతాలలో భారత సైన్యం సైనిక చర్యలకు ఉపక్రమించింది. కార్గిల్ యొక్క నైరుతి మరియు ఈశాన్య ప్రాంతాలలోని ముష్కో వ్యాలీ, ద్రాస్, బటాలిక్ సెక్టార్, కక్సర్, టోలోలింగ్, టైగర్ హిల్, ప్రాంతాలలో హోరాహోరీగా కొనసాగిన ఈ యుద్ధంలో రెండు దేశాల సైన్యాలు భారీ పరిమాణంలో శతఘ్నులు, ఫిరంగులు, మందుగుళ్ళతో పరస్పర దాడులకు తెగబడ్డాయి. 16000 అడుగుల ఎత్తులో ఉండే ఈ పర్వత ప్రాంతాలు భారత భూభాగంలో కింద ఉండే ద్రాస్ మరియు కార్గిల్ పట్టణాలపై సులభంగా దాడిచేసేందుకు పాకిస్థాన్ కు ఎంతో వ్యూహాత్మకంగా మరియు భారత్ కు ప్రతికూలంగా ఉండడం వారికి కలిసొచ్చింది. భీకరమైన ఈ యుద్ధంలో చొరబాటుదార్లకు మరియు సైన్యానికి భారీ నష్టం వాటిల్లింది. ఈ సందర్భంగా పదాతిదళాలకు కీలకమైన మద్దతు అందించడంలో భారత వైమానిక దళం అద్వితీయమైన పాత్ర పోషించింది. వైమానిక దాడుల ద్వారా పలు పాకిస్థాన్ స్థావరాలను విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత వైమానిక మరియు పదాతి దళాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ ను "ఆపరేషన్ సఫేద్ సాగర్" అంటారు. కార్గిల్ ప్రాంతంలో పాకిస్థాన్ బలగాల నుండి ఆకస్మిక దాడిని ఎదుర్కొన్నప్పటికీ, భారత సైన్యం ధీటుగా స్పందించి చొరబాటుదారులను విజయవంతంగా వెనక్కి నెట్టి, ఆక్రమిత స్థానాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. జూన్ 12, 1999న దేశ రాజధాని ఢిల్లీలో నాటి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్తాజ్ అజీజ్ మరియు భారత విదేశాంగ మంత్రి జస్వంత్ సింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు ఆ తరువాత ఇరు దేశాల సైనికాధికారుల మధ్య సమావేశాలు జరిగినప్పటికీ అవి ఫలితాలను సాధించలేకపోయాయి. నియంత్రణ రేఖ నిబంధనలను గౌరవించాలని అమెరికా సహా అంతర్జాతీయ సమాజం పాకిస్తాన్ కు హితవు పలకడంతో, జూలై 11న నాటి పాకిస్థాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ తమ బలగాలను పూర్తిగా ఉపసంహరించుకుంటామని ప్రకటించగా, భారత్ అందుకు జూలై 16 వరకు గడువు విధించింది. అయితే గడువు ముగిసిన తర్వాత కూడా చెదురుమదురు సంఘటనలు కొనసాగాయి. ఎట్టకేలకు జులై 26, 1999న భారత్ సైన్యం పాకిస్తాన్ బలగాలను మన భూభాగం నుండి పూర్తిగా తరిమివేయడంతో యుద్ధం ముగిసింది. యుద్ధం ముగిసిన తరువాత, యుద్ధఖైదీలుగా చిక్కిన పాక్ సైనికులను మానవతా దృక్పథంతో భారత్ విడుదల చేసింది.చొరబాటుదార్లకు పాక్ సైన్యం చేయూత:ముజాహిదీన్ తీవ్రవాదుల వేషధారణలో పాకిస్థాన్ తన సైన్యం మరియు పారామిలిటరీ బలగాలకు శిక్షణ ఇచ్చి రహస్యంగా కార్గిల్ సెక్టార్లోని నియంత్రణ రేఖ వెంట భారత కదలికల పర్యవేక్షణ మరియు సమాచారాన్ని సేకరించడం కోసం "ఆపరేషన్ బదర్" అనే సంకేత నామంతో తెగబడింది. ఈ చర్య వెనుక వారి ప్రధాన లక్ష్యం భారత బలగాలను సియాచిన్ గ్లేసియర్ గుండా గల నియంత్రణ రేఖ వద్ద నుండి బలవంతంగా వైదొలగింపజేసి ఆ ప్రాంతానికి లడఖ్ కు సంబంధం లేకుండా చేసి కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ సమస్యగా చిత్రీకరించి తద్వారా లబ్ది పొందడం. అయితే అచంచల దేశ భక్తి, ధైర్యసాహసాలు మరియు శౌర్యప్రతాపాలకు మారుపేరైన మన భారత సేనల ముందు వారి కుటిల సంకల్పం నెరవేరలేదు సరికదా చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు అంతర్జాతీయ సమాజం ముందు పరువు పోయింది. శత్రువులపై దాడికి భారత సైన్యం భారీ పరిమాణంలో సుమారు 250 ఫిరంగి తుపాకులు, బోఫోర్స్ %ఎఫ్ఎ-77బీ% ఫీల్డ్ హోవిట్జర్, మూడు వందల ఆర్టిలరీ తుపాకులు, మోర్టార్లు, రాకెట్ లాంచర్లు, సుమారు 5000 షెల్స్, రాకెట్లు, 155 ఎంఎం బోఫోర్స్ మీడియం తుపాకులు మరియు 105 ఎంఎం తుపాకులను వినియోగించింది. ఈ దాడులను టీవీలలో ప్రసారం చేయడం స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారి. **ఒళ్ళు గగుర్పొడిచే కెప్టెన్ కెంగురూస్ శౌర్యం:** కార్గిల్ విజయంలో ఎందరో సైనికులు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వీరోచితంగా పోరాడారు. అలాంటి సాహసికులలో ఒకరైన కెప్టెన్ నీకెజాకుఓ కెంగురూస్ గురించి తెలుసుకుందాం. జూన్ 28, 1999న బ్లాక్ రాక్ అనే శిఖరంపై శత్రువులు ఏర్పాటుచేసిన వ్యూహాత్మక మెషిన్ గన్ పోస్టు చేజిక్కించుకునే బాధ్యతను కెప్టెన్ కెంగురూస్ యొక్క "ఘాతక్ ప్లాటూన్"కు అప్పగించారు. శత్రువులు ఈ స్థానం నుండి చాలా రోజులుగా భారీ ఎత్తున కాల్పులు జరుపుతుండడంతో, ఆ సెక్టార్లో బెటాలియన్ పురోగమించడానికి అవరోధం ఏర్పడింది. దీంతో శత్రు స్థావరాన్ని ధ్వంసం చేయడం భారత సైన్యాన్నికి అనివార్యమైంది. కొండపైన ఉన్న ఈ గన్ పోస్ట్ నిటారుగా ఉండి లక్ష్యం శత్రువుకు ఫిరంగుల ద్వారా కాల్చివేసేందుకు అత్యంత అనుకూలంగా ఉండటంతో అప్పగించిన కార్యక్రమం చేపట్టడం అత్యంత కఠినంగా మారింది. అయినప్పటికీ మడమ తిప్పని ధైర్యంతో కెప్టెన్ కెంగురూస్ సూదిమొన లాంటి కొండపైకి తన దళాలతో ముందుకు కదిలడంతో దాదాపు ఏడు పాకిస్థానీ బంకర్లు వారికి సవాలు విసిరాయి. వారు మొదటి బంకర్ వద్దకు చేరుకోగానే శత్రువులు విసిరిన గ్రెనేడ్ కెప్టెన్ కెంగురూస్ పొత్తికడుపును చీల్చినప్పటికీ, ఆయన గాయాలను లెక్కచేయకుండా దాడి కొనసాగించమని తన దళసభ్యులను నిర్దేశించాడు. ఆయన నేతృత్వం లోని కమాండో బృందం కొండపైకి ఎక్కుతుండగా శత్రు సేనలు తీవ్రమైన మోర్టార్ మరియు ఆటోమేటిక్ గన్స్ తో కాల్పులు జరపడంతో ఒక పక్క భారీ ప్రాణ నష్టం సంభవిస్తున్నప్పటికీ మరో పక్క ఆయన రాకెట్ లాంచర్ని ఉపయోగించి మొదటి బంకర్ను ధ్వంసం చేశాడు. తమ నాయకుడి ప్రేరణతో, కమాండో బృందం రెట్టించిన ఉత్సాహంతో కొండపైకి మరింత ముందుకు సాగింది. ఆఖరి కొండను చేరుకోవడానికి వారు ఎత్తైన రాతి గోడను ఎక్కాల్సి వచ్చింది. బృంద సభ్యులు అందించిన తాడు సహాయంతో పైకి ఎక్కేందుకు కెంగురూస్ ప్రయత్నించినప్పటికీ, కాలిబూట్ల కారణంగా పట్టు సడలిపోతోంది. 16,000 అడుగుల ఎత్తులో రక్తం గడ్డకట్టే మైనస్ 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో మెరుగైన పట్టు కోసం కెప్టెన్ కెంగురూస్ ఒక్క ఉదుటున తన బూట్లను జారవిడిచి పాదరక్షలు లేకుండానే ఆ రాతి గోడను ఎక్కగానే రెండవ బంకర్ నుండి ఇద్దరు శత్రు సైనికులు ఒక్క సారి ఆయనపై లంఘించారు. సమయస్ఫూర్తి ప్రదర్శించిన కెంగురూస్, వారని తన కమాండో కత్తితో నరికి చంపాడు. మూడవ బంకర్ను చేరుకునే క్రమంలో పైనుంచి వచ్చిన బుల్లెట్ల వర్షం కారణంగా ఆయన కొన్ని వందల



అడుగుల దిగువన ఉన్న కొండపైకి జారిపోయాడు. అలా ఒంటిచేత్తో రెండు బంకర్లను ధ్వంసం చేయడమే కాక ఆయన శత్రు స్థానాన్ని నిర్వీర్యం చేయడంలో అద్వితీయమైన శౌర్యప్రతాపాలు ప్రదర్శించాడు.
**కార్గిల్ యోధులకు 'వీర్ చక్ర' పతకాలు:** ఈ యుద్ధం సందర్భంగా నిరుపమాన ధైర్యసాహసాలు మరియు శౌర్యప్రతాపాలను ప్రదర్శించినందుకు గాను భారత ప్రభుత్వం గ్రనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్, లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే, కెప్టెన్ విక్రమ్ బాత్రా, రైఫిల్ మ్యాన్ సంజయ్ కుమార్ లను యుద్ధ కాలంలో అందించే మొదటి అత్యున్నత సైనిక పతకం "పరమ్ వీర్ చక్ర"తో సత్కరించింది. కెప్టెన్ అనుజ్ నయ్యర్, మేజర్ రాజేష్ సింగ్ అధికారి, కెప్టెన్ గుర్జిందర్ సింగ్ సూరి, నాయక్ దిగేంద్ర కుమార్, లెఫ్టినెంట్ బల్వాన్ సింగ్, నాయక్ ఇమ్లియాకుం ఎఒ, కెప్టెన్ కీషింగ్ క్లిఫర్డ్ నాంగ్రుం, కెప్టెన్ నీకెజాకుఓ కెంగురూస్, మేజర్ పద్మపాణి ఆచార్య (హైదరాబాద్), మేజర్ సోనం వాంగ్చుక్, మరియు మేజర్ వివేక్ గుప్తా లను రెండవ అత్యున్నత సైనిక పతకం "మహా వీర్ చక్ర" పతకాలతో సత్కరించింది.
కార్గిల్ "విజయ్ దివస్" రజతోత్సవం సందర్భంగా మన దేశ సైనికులకు వినమ్రంగా ఒక 'సెల్యూట్' చేసి వారి పట్ల మనకు గల గౌరవాన్ని చాటుకుందాం. జై హింద్!

యేచన్ చంద్ర శేఖర్
8885050822

## పద్యానికి ప్రాణం పోయండి!

గతపాలకుల నిర్లక్ష్యాన్ని సవరించండి.మన రాష్ట్రంలో....సి.బి.ఎస్.ఇ పాఠశాలలో ప్రతిపదార్థము వ్రాయుట యున్నది. . కాంపోజిట్ చదువుచున్న విద్యార్థులకు ప్రతిపదార్థము వ్రాయుట యున్నది. కేవలం మిగిలిన పాఠశాలల్లోనే ఆ ప్రతిపదార్థము తీసివేసినారు....ఈ వివక్ష ఎందుకు? తెలుగు మీడియంను లేకుండా చేసినారు. తెలుగువాడి ఆస్తి తెలుగు భాష! సొత్తు పద్యం. పల్లె ప్రాంతాల్లో నిరక్షరాస్యులు కూడా గొంతెత్తి చెల్లియో... చెల్లకో.. అని.. భక్తయోగ పదన్యాసి... అని పుడమి పులకరించేలా ఆలపించేది మన తెలుగుపద్యం. అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందిన మన తెలుగు పద్యాన్ని ఈ తరం విద్యార్థులకు దూరం చేయడం పిల్లలకు ఇది తీరని అన్యాయం. తెలుగు భాషకు, అంటే మన మాతృభాషకు చేస్తున్న ద్రోహం.తెలంగాణాలో పాఠ్యాంశాల్లో కూడా ప్రతిపదార్థము ఉన్నది. పదవ తరగతి పద్ధతినే తొమ్మిదవ తరగతిలో కూడా పాటించి అక్కడ కూడా ప్రతిపదార్థం లేకుండా చేసి మాతృభాష సంస్కృతి సంప్రదాయాలకు మంగళం పాడిన ఘనత మన గత పాలకులది.మా యందు దయ వుంచి, తెలుగు భాషపై మమకారముంచి, పరీక్షల విధానంలో వెంటనే 6,7,8, తరగతులకు పద్య పూరణ-క్షావం, 9,10 తరగతులకు ప్రతిపదార్థం ఉంచి తెలుగు భాషకు సముచితమ్మైన గౌరవం కల్పించవలసిందిగా విద్యాశాఖామాత్యుల వారికి విన్నవించుకుంటున్నాము. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దవలసినదిగా మిక్కిలి ప్రార్థిస్తున్నాము.ఈ విషయంలో వెంటనే చర్యలు చేపట్టి, తెలుగు బోధన చేసే ఉపాధ్యాయుల కోరికలను మన్నించి తెలుగు భాష ప్రతిష్ఠను కాపాడవలసిందిగా కోరుకుంటున్నాం.

జోస్యుల లక్ష్మీకాంత్ 8977 423 823

## బడ్జెట్ ఎఫెక్ట్.. నష్టాల్లో ముగిసిన సూచీలు

**సెన్సెక్స్ 281, నిఫ్టీ 65 పాయింట్లు చొప్పున నష్టం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. బడ్జెట్లో ప్రతిపాదించిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక పన్ను ప్రభావం బుధవారమూ కొనసాగింది. హెచ్డీఎఫ్సీ, యాక్సిస్ బ్యాంక్ వంటి ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై ప్రభావం చూపింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు దీనికి తోడయ్యాయి. దీంతో ఓ దశలో 650 పాయింట్లకు పైగా సెన్సెక్స్ నష్టపోగా.. ఆఖర్లో కోలుకొంది. సెన్సెక్స్ ఉదయం 80,343.38 పాయింట్ల (క్రితం ముగింపు 80,429.04) నష్టాల్లో ప్రారంభమైంది. దాదాపు రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 79,750.51 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 280.16 పాయింట్ల నష్టంతో 80,148.88 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 65.55 పాయింట్ల నష్టంతో 24,413.50 పాయింట్ల నష్టంతో 24,413.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.64గా ఉంది. సెన్సెక్స్లో బజాజ్ ఫిన్సర్వ్, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా నష్టపోగా.. టెక్ మహీంద్రా, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, సన్ఫార్మా, పవర్గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 81.65 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 2414 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా బంగారం గరిష్ఠాల వద్ద కొనసాగుతున్నా.. కస్టమ్స్ డ్యూటీ తగ్గించడంతో దేశీయంగా బంగారం ధర తగ్గడం గమనార్హం.



## ఉద్యోగకల్పనకు బడ్జెట్ భేష్



బడ్జెట్ అనేది సరైన దిశ లో అడుగులు వేయడానికి ముఖ్యంగా ఉద్యోగాలను సృష్టించడానికి ఉపయోగపడుతుంది." అని సెల్స్ ఫోర్స్ ఇండియా యొక్క సీ ఈ వొ మరియు చెయిర్ పర్సన్ అయిన అరుంధతి భట్టాచర్యా అన్నారు. "ప్రవేశపెట్టిన బడ్జెట్ 2024-25 అనేది సమతుల్యమైనది. ఇది ఎక్కువగా మహిళలు, యువత, ఉద్యోగాలను సృష్టించడం,అందరికీ విస్తృతమైన అవకాశాలను ఉత్పత్తి చెయ్యడం మీద ఎక్కువ దృష్టిని పెడుతుంది. గౌరవనీయులైన ఫినాన్స్ మినిస్టర్ సూచించినట్టుగా భారత దేశ ఆర్థిక ఎదుగుదల అనేది అతర్జాతీయ అవకతవకలకు విరుద్ధంగా మెరుగైన రీతిలో కొనసాగుతుంది మరియు ముమ్ముందు కొన్ని సంవత్సరాల పాటు ఇలానే సాగుతుంది. నైపుణ్యాల వైపు కొనసాగుట, వర్క్ ఫోర్స్ లో మహిళల భాగస్వామ్యాన్ని మెరుగుపరుచుట, వ్యవసాయం మరియు ఎస్ ఎం ఈ ల ఎదుగుదల లో టెక్నాలజీ యొక్క వాడుక అనేవి ఉద్యోగాలను సృష్టించడంలో చాలా ముఖ్యమైనవి మరియు అవి ముఖ్యంగా గమనించదగ్గ విషయాలు. ఈ సూచనలు ఇండియా యొక్క ఆర్థిక ఎదుగుదల ని పెంపొందించడానికి తప్పనిసరిగా తీసుకోవలసిన చర్యలు. ఈ సంవత్సరం చేసిన 1.48 లక్ష కోట్ల నియమం విద్య, ఉద్యోగం మరియు నైపుణ్యాలను ఎక్కడ చూడని విధంగా మార్చాయి. దానితో పాటు ఉద్యోగానికి సంబంధించిన నైపుణ్యాల ద్వారా సుమారు 2.1 లక్షల మంది యువత ముఖ్యంగా మొదటి సారి ఉద్యోగం కోరుతున్న వారు లాభపడుతున్నారు. మోడల్ నైపుణ్య రుణ స్కీమ్ మీద సూచించిన మార్పు అనేది ప్రతి సంవత్సరం 25,000 మంది విద్యార్థులకు సహాయపడుతుంది అని మేము అనుకుంటున్నామన్నారు.

## ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు

IDBI BANK

ఐడిబిఐ బ్యాంక్ పనేడు ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం ఫలితాలను ప్రకటించింది. ఇది ఆర్థిక ఏడాది 25 తొలి త్రైమాసికంకు కి నికర లాభం ?1,719 కోట్లుగా ఉండగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 40% బలమైన వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం ?2,076 కోట్లుగా ఉంది. మొత్తం వడ్డీ రాబడి 4.18% వద్ద నమోదు కాగా, తొలి త్రైమాసికం -2024లో ?3,998 కోట్ల నుంచి %ు%1-2025లో నికర వడ్డీ ఆదాయం ?3,233 కోట్లుగా ఉంది. అదే విధంగా తొలి త్రైమాసికం -2024లో 4.12%తో పోలిస్తే %ు%1-2025లో డిపాజిట్ ధర 4.58%గా ఉంది. ఏడాది నుంచి ఏడాదికి 209 బిపిఎస్ వృద్ధితో సీఆర్ఏఆర్ 22.42% వద్ద ఉంది. ఆస్తులపై రాబడి 1.83%, ఏడాది నుంచి ఏడాదికి వృద్ధి 34 %ఎజూం% మరియు రిటర్న్ ఆన్ ఈక్విటీ 19.87% కాగా ఏడాది నుంచి ఏడాదికి ఇది 123 బిపిఎస్ వృద్ధి చెందింది. జూన్ 30, 2023 నాటికి 0.44% నుంచి నికర ఎన్పిఏ 0.23% మరియు స్థూల ఎన్పిఏ జూన్ 30, 2023 నాటికి 5.05% నుంచి 3.87%కు చేరుకుంది.

## అసెండ్ టూ ది ఫిఫ్త్ డైమెన్షన్ తో బిఎండబ్ల్యూ 5



ఆల్-న్యూ బిఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్బేస్ ఇండియాలో అన్పారలెల్డ్ స్పేస్ మరియు లగ్జరియస్ కంఫోర్ట్తో విడుదలైంది. . సెప్టెంబర్ 2024 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయి.విక్రమ్ పవాహ్, ప్రెసిడెంట్,%డ% సీఓ బిఎండబ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "మరింత ఎక్కువ సౌకర్యవంతమైన, మరింత డిజిటల్, మరింత డైనమిక్, ఆల్-న్యూ బిఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్బేస్ అసమానమైన స్థలం మరియు విలాసవంతమైన సౌకర్యాన్ని కలిగి ఉన్న ఆధునికత, ఉనికిని, స్పష్టతకు సంబంధించిన కొత్త వ్యక్తీకరణను అందిస్తుంది. ఇది అత్యుత్తమ టెక్నలాజికల్ నైపుణ్యం మరియు స్పోర్టీ, సొగసైన డిజైన్ మరియు హాల్మార్క్ డ్రైవింగ్ ప్లెజర్తో కూడిన ప్రగతిశీల వైఖరిని సూచిస్తుంది. ఇండియాలో తన పొడవైన వీల్బేస్ అవతార్లో సరికొత్త 5 ని పరిచయం చేసిన ప్రపంచంలోనే మొదటి రైట్ హ్యాండ్ డ్రైవ్ మార్కెట్. ఇది ఇండియాలోని మా ప్రీమియం కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా తయారైంది. ఏదైనా సందర్భం, వ్యాపారం లేదా వ్యక్తిగత, నగర లేదా సుదూర ప్రయాణాలకు అసాధారణమైన సౌకర్యాన్ని, బహుముఖ ప్రజ్ఞను అందిస్తుంది" అని వివరించారు. చెన్నైలోని బిఎండబ్ల్యూ గ్రూప్ ప్లాంట్లో స్థానికంగా ఉత్పత్తి చేయబడిన, ఆల్-న్యూ బిఎండబ్ల్యూ 5 సిరీస్ లాంగ్ వీల్బేస్ ప్రత్యేకంగా పెట్రోల్ వేరియంట్గా అందుబాటులో ఉంది. ఇంట్రడక్టరీ ఎక్స్-షోరూమ్ ధర: రూ 72,90,000

## మోడరన్, డిజిటల్ అండ్ అన్మిస్టేక బుల్



న్యూ మినీస్ ఫ్యామిలీ ఆకర్షణీయమైన సరళతతో భారతదేశంలో విడుదలైంది. భారతదేశంలో మినీస్ కూపర్ ఎస్ మరియు ఆల్-ఎలక్ట్రిక్ మినీస్ కంట్రీమ్యాన్ విడుదల అయ్యాయి. కార్లు పూర్తిగా బిల్ట్-అప్ యూనిట్లుగా అందుబాటులో ఉంటాయి మరియు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మినీస్ ఆథరైజ్డ్ డీలర్షిప్తో పాటు వెబ్సైట్ ద్వారా లో కూడా బుక్ చేసుకోవచ్చు. సెప్టెంబరు 2024 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయి. ఫిఫ్త్ జనరేషన్ మినీస్ కూపర్ ఎస్ మరియు ఎలక్ట్రిఫైడ్ థర్డ్ జనరేషన్ మినీస్ కంట్రీమ్యాన్ మినీస్ బాడీ లాంగ్వేజ్ మరియు మూలాల ప్రాథమిక సూత్రాలతో ప్రోగ్రెసివ్ టెక్నాలజీని మిళితం చేస్తాయి. అవి న్యూ వ్యక్తిత్వాన్ని, హాల్మార్క్ డ్రైవింగ్ డైనమిక్స్తో వినూత్న పంచ్ను సంయుక్తంగా ప్యాక్ చేస్తాయి. విక్రం పవా, ప్రెసిడెంట్, %ఛ% సిఈఓ బిఎం బ్ల్యూ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "మినీస్ తన స్వంత మూలాలు మరియు సంప్రదాయాలను విస్మరించకుండా ఆధునిక రోజు, సమయం మరియు సమయం కోసం ఎల్లప్పుడూ తనని తాను తిరిగి రాసి, మళ్లీ ఆవిష్కరించుకుంది. న్యూ మినీస్ కుటుంబం, స్వచ్ఛమైన డిజైన్, లీనమయ్యే వినియోగదారు అనుభవం, బాధ్యతాయుతమైన వైఖరి మరియు ఆకర్షణీయమైన సరళతతో డ్రైవింగ్ ఫన్ను న్యూ యుగంలోకి తీసుకువెళు తుంది. మినీస్ ఎస్ స్థిరమైన అభివృద్ధి మరియు న్యూ ట్రెండ్లను క్రమం తప్పకుండా సెట్ చేయగల దాని సామర్థ్యం ధృఢమైన ఫ్యాన్బేస్ను భారతదేశంలోని అర్బన్ టార్గెట్ సమూహాల కోసం రూపుదిద్దుకుంది మోడరన్ మరియు కలర్ఫుల్, కొత్తగా అభివృద్ధి చేసిన స్టైలిష్ ట్రిమ్లు 'క్లాసిక్' మరియు 'ఫేవర్డ్' విలక్షణమైన పాత్రను అందించే పర్యావరణ అనుకూల మెటీరియల్స్ కలిగి ఉన్న డిజైన్లు మరియు పరికరాల స్థాయిలను అందిస్తాయన్నారు.

## లోనావాలాలో కిస్నా డైమండ్ మరియు గోల్డ్ జ్యూవెలరీ 19వ వార్షికోత్సవం



ఆభరణాల పరిశ్రమలో ప్రసిద్ధి చెందిన కిస్నా డైమండ్ %ఛ% గోల్డ్ జ్యువెలరీ, లోనావాలాలో జరిగిన ఒక భారీ వేడుకతో తమ 19వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ వేడుకలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన రిటైలర్లు, ఫ్రాంఛైజీలు మరియు సంవత్సరాలుగా బ్రాండ్ విజయానికి గణనీయంగా సహకరించిన ఉద్యోగులకు ప్రశంసలు మరియు అవార్డులను అందించడం ద్వారా గుర్తించింది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా, డైరెక్టర్ పరాగ్ షా మరియు ధోలాకియా కుటుంబానికి చెందిన హితార్థ్ ధోలాకియా - రువిన్ ధోలాకియా తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తు కోసం తమ లక్ష్యం ను వారు పంచుకోవటంతో పాటుగా ఆవిష్కరణ, కస్టమర్ సంతృప్తి మరియు స్థిరమైన వృద్ధిని గురించి చెప్పారు. మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ "మేము 19 సంవత్సరాల వైభవంను జరుపుకుంటున్న వేళ, మా భాగస్వాములు మరియు ఉద్యోగుల యొక్క అచంచలమైన మద్దతు మరియు చూపిన అంకితభావానికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. కలిసికట్టుగా, మేము విశ్వాసం మరియు నాణ్యత ప్రతీకగా నిలిచే బ్రాండ్ను నిర్మించాము. ఈ వారసత్వాన్ని కొనసాగించడం, కొత్త పోకడలు మరియు సాంకేతికతలను స్వీకరించడం ద్వారా మా కస్టమర్లకు మెరుగైన సేవలందించడం మా భవిష్యత్తు లక్ష్యం " అని అన్నారు. డైరెక్టర్ పరాగ్ షా మాట్లాడుతూ , "మా ప్రయాణం గొప్పది, మా బృందం యొక్క కృషి మరియు మా కస్టమర్ల విధేయత మమ్మల్ని ఇక్కడికి తీసుకువచ్చింది. ఉన్నత ప్రమాణాలను ప్రసిద్ధి చెందిన కిస్నా దానిని నిర్వహించడానికి మరియు వృద్ధి కోసం కొత్త మార్గాలను అన్వేషించడానికి కట్టుబడి వుంది " అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాబోయే ఉత్పత్తి లైన్లపై ప్రెజెంటేషన్లు, ధోలాకియా కుటుంబంతో ఇంటరాక్టివ్ సెషన్లు మరియు గాలా డిన్నర్లతో సహా అనేక ఆకర్షణీయమైన కార్యకలాపాలు కూడా జరిగాయి. ఈ సాయంత్రం ప్రధాన ఆకర్షణగా అవార్డు ప్రదానోత్సవం నిలిచింది, ఇక్కడ అత్యుత్తమ ప్రదర్శనకారులు తమ అసాధారణమైన సహకారానికి గుర్తింపు పొందారు. తమకు నిరంతర మద్దతు అందించిన తమ భాగస్వాములు, ఉద్యోగులు మరియు కస్టమర్లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలను కిస్నా డైమండ్ %ఛ% గోల్డ్ జ్యువెలరీ తెలియజేస్తుంది మరియు మరిన్ని సంవత్సరాల విజయం మరియు శ్రేయస్సు కోసం ఎదురుచూస్తోందన్నారు.

## దేశంలో మొదటి ప్రీమియం ఎలక్ట్రిక్ టూ-వీలర్ బిఎండబ్ల్యూ సిఈ 04



గురుగ్రామ్ ... ఇండియాస్ ఫస్ట్ ప్రీమియం ఎలక్ట్రిక్ స్కూటర్-ఆల్-న్యూ బిఎండబ్ల్యూ సిఈ 04 ను బిఎండబ్ల్యూ మోటోరాడ్ ఇండియా తన మొదటి ఎలక్ట్రిక్ ఆఫరింగ్గా విడుదల చేసింది. అర్బన్ ఎలక్ట్రిక్ స్కూటర్ భారతదేశంలోని అన్ని ప్రధాన మెట్రోపాలిటన్ కేంద్రాలలో పూర్తిగా బిల్ట్-అప్ యూనిట్ గా అందుబాటులో ఉంటుంది.. సెప్టెంబరు 2024 నుంచి డెలివరీలు ప్రారంభమవుతాయి.

తన ఎలక్ట్రిక్ డ్రైవ్, ఫార్వర్డ్-లుకింగ్ డిజైన్ మరియు లేటెస్ట్ టెక్నాలజీతో, న్యూ స్కూటర్ సరికొత్త మొబిలిటీ అనుభవాన్ని అందించేందుకు తయారు చేశారు. మోటార్ బైక్ టెక్నాలజీతో అనుసంధానం చేసిన ఈ స్కూటర్ అర్బన్ ఎన్విరాన్మెంట్కు ఖచ్చితంగా సరిదూగేలా తేలికగా ఉంటుంది. మిస్టర్ విక్రమ్ పవాహ్, ప్రెసిడెంట్, %ఛ% సిఈఓ బిఎండబ్ల్యూ ఇండియా మాట్లాడుతూ, "బిఎండబ్ల్యూ మోటోరాడ్ ఇండియాలో ఆల్-న్యూ బిఎండబ్ల్యూ సిఈ 04 తో ఎలక్ట్రో-మొబిలిటీ శకానికి నాంది పలికింది. ఈ న్యూ ఎలక్ట్రిక్ స్టార్ను నగరం కోసమే తయారు చేశారు. నిశ్శబ్దంగా, వేగంగా, చురుకైన,బిఎండబ్ల్యూ సిఈ 04అర్బన్ వీధులలో సులభంగా జారిపోతూ, నగర విస్తరణను ఆట స్థలంగా మారుస్తుంది. భవిష్యత్తు మరియు ఇన్నోవేటివ్ స్టైల్ డిజైన్ స్టేట్మెంట్లో పెద్దది. ఆకట్టుకునే శక్తి, అత్యాధునిక టెక్నాలజీ మరియు విస్తారమైన శ్రేణి మిమ్మల్ని ప్రతిరోజూ మేల్కొలపాలనుకునే ఆహ్లాదకరమైన రైడింగ్ అనుభవాన్ని అందిస్తాయి. కొత్త అర్బన్ జీవనంలో భాగమని భావించే ఎవరికైనా ఇది ఆదర్శవంతమైన సహచరునిగా ఉంటుంది" అన్నారు. బిఎండబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ బిఎండబ్ల్యూ మోటోరాడ్కు ఫ్లెక్సిబుల్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ను అందిస్తుంది. డెలివరీ కన్నా ముందుగా వినియోగదారులు తమ రుణాలను ఆమోదించు కోవచ్చు. పూర్తి మనశ్శాంతి కోసం, అన్ని బిఎండబ్ల్యూ మోటోరాడ్ వాహనాలు 'త్రీ ఇయర్స్, అన్లిమిటెడ్ కిలోమీటర్స్' స్టాండర్డ్ వారంటీతో వస్తాయి. వారంటీని నాలుగు, ఐదవ ఏడాదులకు పొడిగించే అవకాశం ఉంది. రోడ్-సైడ్ అసిస్టెన్స్, 24%ఇ%7 365 రోజుల ప్యాకేజీ బ్రేక్డౌన్ మరియు టోయింగ్ పరిస్థితులలో తక్షణ సేవలను నిర్ధారిస్తుంది. బిఎండబ్ల్యూ సిఈ 04 డిజైన్ కల్పన డిజిటల్ రియాలిటీతో కార్యాచరణ మరియు స్పష్టమైన సౌందర్యాన్ని మిళితం చేస్తుంది. పొడవైన, ప్రశాంతమైన ఉపరితలాలతో షార్ప్ ఎడ్జ్తో ఆధిపత్యం చెలాయిస్తుంది. పొడవుగా, సాగినట్లు ఉండే రూపంతో అండర్ఫ్లోర్ అసెంబ్లీ మరియు కాంపాక్ట్ డ్రైవ్ట్రెయిన్లోని స్లిమ్ ఎనర్జీ స్టోరేజ్ యూనిట్ను కవర్ చేస్తుంది. రేర్ ఎండ్ మోటార్సైకిళ్ల విలక్షణ లక్షణమైన టెక్నలాజికల్ కాంపోనెంట్స్ను వెల్లడిస్తుండగా, ఫ్రంట్ ఎండ్ అద్భుతంగా విభజించబడింది. అన్ని రౌండ్లలో శక్తివంతమైన ఎల్ఈడి లైటింగ్ భద్రతను పెంచుతుంది. ఫ్లోటింగ్ సీట్ విజువల్ లైట్నెస్ను నొక్కి చెబుతుంది. సైడ్ డిజైన్ కూడా ఆచరణాత్మకంగా ఉంటుంది. ఉదాహరణకు, ఛార్జింగ్ కంపార్ట్మెంట్ మరియు హెల్మెట్ స్టోరేజ్ యూనిట్ పక్కకు ముడుచుకుంటాయి. ట్రెండ్-సెట్టింగ్ 15" స్టాండర్డ్ వీల్స్ డిస్క్-లైక్ రూపాన్ని కలిగి ఉంటాయి మరియు సైడ్ స్టాండ్ స్టైలింగ్లో సజావుగా మిళితం అవుతుంది. తక్కువ గురుత్వాకర్షణ కేంద్రం మరింత ప్రయోజనాన్ని సూచిస్తుంది: ఆహ్లాదకరమైన నిర్వహణ, ఆశ్చర్యకరమైన చైతన్యం మరియు టైమ్లెస్ రైడింగ్ ప్లెజర్ అందిస్తుంది. రెండు అద్భుతమైన కలర్ కాన్సెప్ట్లు బిఎండబ్ల్యూ సిఈ 04 మోడరన్ మరియు స్పష్టమైన డిజైన్ను తెలియజేస్తాయి. బేస్ వేరియంట్ లైట్ వైట్లో మరియు ఆప్షనల్ అవంట్గ్రేడ్ స్టైల్ ఇంపీరియల్ బ్లూ మెటాలిక్ కలర్లో అందుబాటులో ఉంది. స్టైల్ అవంట్గ్రేడ్ మరియు విండ్ డిఫ్లెక్టర్ సీటులో ప్రకాశవంతమైన ఆరెంజ్ వర్ణాన్ని ఉపయోగించడం ఆసక్తికరమైన కాంట్రాస్ట్ను సృష్టిస్తుంది.

## సింజీన్ మొదటి త్రైమాసిక ఫలితాల నివేదిక

Syngene
Putting Science to Work

బెంగళూరు : సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. కార్యకలాపాల ద్వారా నివేదించబడిన ఆదాయం సంవత్సరానికి 2% క్షీణించి రూ. 790 కోట్లు. పన్ను తర్వాతి లాభం సంవత్సరానికి 19% క్షీణించి రూ.76 కోట్లకు చేరుకుంది. మొదటి త్రైమాసికం గురించి సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జోనాథన్ హంట్ మాట్లాడుతూ, "మొదటి త్రైమాసిక పనితీరు మా అంచనాలకు అనుగుణంగా విస్తృతంగా ఫ్లాట్గా ఉంది, ఇది మా రంగంపై ప్రభావం చూపిన యుఎస్ బయోటెక్లకు నిధుల క్షీణతను ప్రతిబింబిస్తుంది. గత రెండు సంవత్సరాలు. అయితే, యుఎస్ బయోటెక్ నిధుల విలువ 2024 ప్రథమార్థంలో గణనీయమైన మెరుగుదలని కనబరిచింది. ఈ నిధులు ఔట్సోర్సింగ్ కార్యకలాపాల్లోకి రావడానికి కొంత సమయం పడుతుంది మరియు సింజీన్ వృద్ధిలో గణనీయమైన వాటాను సంగ్రహించడానికి బలమైన స్థితిలో ఉంది రాబోయే నెలల్లో బయోటెక్ ఖర్చు అన్నారు. సింజీన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సిబాజీ బిస్వాస్ ఇలా అన్నారు, "ప్రస్తుత పరిశ్రమ డైనమిక్స్, ముఖ్యంగా భౌగోళిక రాజకీయ మార్పులు మా సంస్థకు గణనీయమైన అవకాశాన్ని అందిస్తున్నాయి. మేము బలమైన నగదు ప్రవాహాలను ఉత్పత్తి చేస్తూనే ఉన్నాము మరియు మా బ్యాలెన్స్ షీట్ బలంగా ఉంది. మేము సాంకేతికత మరియు సామర్థ్యాలలో పెట్టుబడి పెడుతున్నాము, అది అవకాశాన్ని ఉపయోగించు కోవడానికి మరియు పెరిగిన మార్కెట్ వాటాను సంగ్రహించడానికి మాకు అనుకూలంగా ఉంటుందన్నారు.

## 95% వృద్ధి నమోదు చేసిన ఎంజీ మోటార్ ఇండియా



భారతదేశపు మొదటి ప్యూర్-ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ ఎస్యువి మ జెడ్ఎస్ ఈవి ద్వారా తమ న్యూ ఎనర్జీ వెహికిల్ ప్రయాణంలో గణనీయమైన మైలురాయిని జెఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియామోటార్ ఇండియా సాధించింది. ఈ వాహనం అత్యధికంగా తమ నెలవారీ సేల్స్ ను నమోదు చేసింది. తొలి త్రైమాసికం '2024తో పోల్చినప్పుడు రెండో త్రైమాసికం '2024లో సేల్స్ 95% పెరిగాయి, భారతదేశంలో ఈవీ బయ్యర్స్ లో పెరుగుతున్న ఆకర్షణను పెంచింది. ప్రధానంగా, ఎలక్ట్రిక్ వాహనాలు జూన్ లో కంపెనీ మొత్తం సేల్స్ లో 40% వరకు ఉండి ఎంజీ ఈవి లకు పెరుగుతున్న డిమాండ్ ను మరియు గొప్ప కస్టమర్ ఆమోదాన్ని మరియు సంతృప్తిని మరియు జెడ్ ఎస్ ఈవి దిశగా మార్పును తెలియచేసింది. "మా ఎలక్ట్రిక్ వాహనం పోర్ట్ ఫోలియోను విస్తరించడంపై మా దృష్టి కేంద్రీకరణ సానుకూలమైన ఫలితాలను ఇస్తోంది. ఇది ఎంజీ ఈవీ ల శక్తివంతమైన సేల్స్ పనితీరు ద్వారా నిరూపించబడింది," అని సతీందర్ బజ్వా, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జెఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా అన్నారు. "మా మొత్తం సేల్స్ కి ఎన్ఈవీ ల గణనీయమైన తోడ్పాటు సుస్థిరమైన సంచారానికి మా కట్టుబాటును పునః శక్తివంతం చేస్తోంది. భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పరివర్తనం చెందడంలో మద్దతు చేయడానికి మేము అంకితమయ్యాము మరియు మా కస్టమర్స్ కు కొత్త మరియు పర్యావరణహితమైన రవాణా పరిష్కారాలను కేటాయిస్తున్నాము," ఆయన అన్నారు. శక్తివంతమైన సేల్స్ గణాంకాలకు మించి, జెఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఎన్ఈవీ రంగంలో నాయకునిగా తమ స్థానాన్ని దృఢతరం చేయడానికి శక్తివంతమైన చర్యలు తీసుకుంది మరియు దేశంలో ఈవీ మౌలికసదుపాయాన్ని శక్తివంతం చేసి మరియు పెంచడానికి తోడ్పడుతుంది. 6-విధాల ఛార్జింగ్ మరియు దాని ఆవరణ వ్యవస్థ భాగస్వాములతో, జెఎస్డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఇండియా పబ్లిక్ మరియు హోమ్ ఛార్జర్స్ సహా 15,000కి పైగా టచ్ పాయింట్స్ ను దేశవ్యాప్తంగా ఇన్ స్టాల్ చేసింది. భారతదేశంలో ఆధునిక తరానికి చెందిన తెలివైన కనక్టెడ్ ఐస్ మరియు ఎన్ఈవీ లు సహా ప్రపంచ-స్థాయికి చెందిన టెక్నాలజీ సదుపాయం గల భవిష్య ఆటోమొబైల్ ఉత్పత్తులను తీసుకురావడంపై కారు తయారీదారు దృష్టి కేంద్రీకరించారు. ఈవీ లపై శక్తివంతమైన దృష్టి కేంద్రీకరణతో, కంపెనీ తమ ప్లాంట్ లో సెల్ తయారీతో పాటు బ్యాటరీ అసెంబ్లీని మరియు విస్తృతమైన స్థానికీకరణతో ప్రధానమైన ఉత్పత్తి స్థాయిని పెంచడాన్ని కూడా పర్యవేక్షిస్తోంది.

## గూగుల్ నుంచి రూ.2లక్షల కోట్ల ఆఫర్

# నో చెప్పిన స్టార్టప్

ప్రపంచ అగ్రగామి సంస్థ గూగుల్ నుంచి వచ్చిన భారీ ఆఫర్ను విజ్ అనే సైబర్ సెక్యూరిటీ స్టార్టప్ తిరస్కరించింది. 23 బిలియన్ డాలర్ల (సుమారు రూ.2 లక్షల కోట్లు)కు గూగుల్ ఇచ్చిన ఆఫర్ను వదులుకుంది. ఆ కంపెనీ ఎందుకు గూగుల్ ఆఫర్ను తిరస్కరించింది? విజ్ స్టార్టప్ కొనుగోలుకు గూగుల్ అంత పెద్ద మొత్తం ఇవ్వజూపడానికి గల కారణాలేమిటి? తదితర వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం. సైబర్ సెక్యూరిటీ స్టార్టప్ 'విజ్'ను గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. విజ్కు 23 బిలియన్ డాలర్ల భారీ మొత్తాన్ని ఆఫర్ చేసింది. ఇదే కనుక జరిగితే ఈ ఒప్పందం గూగుల్ అతిపెద్ద కొనుగోళ్లలో ఒకటి అయ్యుండేది. అయితే విజ్ సహ వ్యవస్థాపకుడు అసాఫ్ రాపాపోర్ట్ గూగుల్ ఆఫర్ను తిరస్కరించడానికి గల కారణాన్ని, తమ సంస్థ సిబ్బందికి పంపిన అంతర్గత మెమోలో వెల్లడించినట్లు సీఎన్బీసీ తన నివేదికలో పేర్కొంది. అందులో ఏముందంటే?నో చెప్పడం కష్టమే - కానీ విజ్ కంపెనీ ఐపీఓకు వెళ్లేందుకు ఆసక్తిగా ఉందని ఆ సంస్థ సహ వ్యవస్థాపకుడు అసాఫ్ రాపాపోర్ట్ సిబ్బందికి పంపిన మెమోలో తెలిపారు. 'గూగుల్ ఆఫర్కు నో చెప్పడం కష్టమే. విజ్ ఇప్పుడు గూగుల్ ఆఫర్ కంటే, ముందుగా నిర్దేశించుకున్న లక్ష్యంపై దృష్టి సారిస్తోంది. ఐపీఓతో పాటు, వార్షిక రికరింగ్ రెవెన్యూలో 1 బిలియన్ డాలర్లు సాధించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది' అని అసాఫ్ ఉద్యోగులకు పంపిన మెమోలో రాసికొచ్చినట్లు సీఎన్బీసీ నివేదికలో పేర్కొంది. అయితే ఈ డీల్ గురించి గూగుల్ కానీ, విజ్ గానీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. విజ్ పట్ల గూగుల్కు ఎందుకంత ఆసక్తి? గత కొన్నేళ్లుగా క్లౌడ్ బేస్డ్ సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్లో విజ్ అగ్రగామిగా ఉంది. తొలుత ఇజ్రాయెల్లో స్థాపితమైన ఈ సంస్థ, ప్రస్తుతం న్యూయార్క్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోంది. న్యూయార్క్లో విజ్ ప్రధాన కార్యాలయం ఉంది.



ఫార్చ్యూన్ 100 కంపెనీలలో 40శాతం కంపెనీలు విజ్ క్లయింట్లుగా ఉన్నాయి. తాజాగా 1 బిలియన్ డాలర్ల నిధుల సేకరణ తర్వాత విజ్ కంపెనీ విలువ 12 బిలియన్ డాలర్లకు చేరింది. అమెరికా, యూరప్, ఆసియా, ఇజ్రాయెల్లో కలిపి విజ్ కంపెనీలో దాదాపు 900 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. మోర్గాన్ స్టాన్లీ, డాక్యుసైన్ తో సహ ప్రముఖ కంపెనీలు విజ్కు క్లయింట్లుగా ఉన్నాయి. మైక్రోసాఫ్ట్, అమెజాన్ కూడా ఇందులో భాగస్వాములుగా ఉన్నాయి. పైగా సాఫ్ట్వేర్ కంపెనీ హబ్స్పాట్ను గూగుల్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించి, విఫలమైంది. అందువల్ల విజ్ను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపింది. ముఖ్యంగా క్లౌడ్ బేస్డ్ సేవలను విస్తరించడానికి, మార్కెట్లోని పోటీని ఎదుర్కొనేందుకు విజ్ను కొనుగోలు చేసేందుకు గూగుల్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది.

## ఫలిస్తున్న ప్రభుత్వ చర్యలు

**రూ.5,371 కోట్లకు తగ్గిన బిఎస్ఎన్ఎల్ నష్టాలు**

BSNL

ఫలిస్తున్న ప్రభుత్వ చర్యలు.. రూ.5,371 కోట్లకు తగ్గిన బిఎస్ఎన్ఎల్ నష్టాలు ప్రభుత్వ ఆధ్వర్యంలోని టెలికాం రంగ సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ నష్టాలు 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.5,371 కోట్లకు తగ్గాయని బుధవారం లోక్సభలో కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో నష్టం రూ.8,161 కోట్లుగా నమోదైంది. వడ్డీ, పన్ను, తరుగుదల, రుణ విమోచనకు ముందు (ఎబిటా) ఆదాయాలు ఎఫ్వై24లో రూ. 2,164 కోట్లకు పెరగ్గా, ఇది ఏడాది క్రితం కంటే 38.8 శాతం ఎక్కువ అని పార్లమెంట్లో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్యాకేజీలు, చర్యల ఫలితంగా, 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి బిఎస్ఎన్ఎల్ - ఎంటిఎన్ఎల్ నిర్వహణ లాభాలను ఆర్జించడం ప్రారంభించాయి. ఆత్మనిర్భర్ భారత్ చొరవకు అనుగుణంగా, బీఎస్ఎన్ఎల్ దేశీయ 4%+% సాంకేతికత విస్తరణ కోసం 1 లక్ష 4%+% సైట్ల కోసం కొనుగోలు ఆర్డర్ పెట్టాం, ఈ పరికరాలు 5%+%కి కూడా అప్గ్రేడ్ అయ్యే విధంగా ఉంటాయని మంత్రి చెప్పారు. బిఎస్ఎన్ఎల్ లో చొరబాటు, డేటా ఉల్లంఘనలపై మాట్లాడిన మంత్రి, దీనిపై నిరంతరం అప్రమత్తంగా ఉన్నామని అన్నారు. బిఎస్ఎన్ఎల్ - ఎంటిఎన్ఎల్ పునరుద్ధరణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది, దీనికోసం 2019లో, దాదాపు రూ. 69,000 కోట్లు, 2022 లో దాదాపు రూ. 1.64 లక్షల కోట్ల ప్యాకేజీని అందించాం. 2023లో, మొత్తం రూ.89,000 కోట్లతో %దీూమీ%కి 4%+/5+% స్పెక్ట్రమ్ కేటాయింపును ఆమోదించామని ప్రముఖంగా ప్రస్తావించారు.

## అమెజాన్ ఈ ప్రైమ్ డే లో 3,200 పైగా కొత్త ఉత్పత్తులు




ఈ ప్రైమ్ డే సందర్భంగా చిన్న వ్యాపార సంస్థలు అమెజాన్.ఇన్లో ఇల్లు మరియు వంటగది, ఫ్యాషన్ , వస్త్రధారణ, నగలు, చేతితో తయారు చేసిన ఉత్పత్తులు మరియు మరెన్నో విభాగాలలో 3200ం కొత్త ఉత్పత్తులను విడుదల చేయనున్నాయి. బెహోమా, డ్రీమ్ ఆఫ్ గ్లోరీ, ఒరికా స్పైసెస్ మరియు ఇతర బ్రాండ్లు అమెజాన్.ఇన్లో తమ ప్రత్యేకమైన ఉత్పత్తులను ప్రదర్శిస్తాయి మరియు దేశంలోని వివిధ ప్రాంతాలలోని కస్టమర్లను చేరుకోనున్నాయి. భారతదేశం అంతటా ఉన్న కస్టమర్లకు లక్షలాది ప్రైమ్-ఎనేబుల్డ్ ఉత్పత్తులను అందించే అమెజాన్.ఇన్లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న షాపింగ్ ఈవెంట్లలో వేలాది చిన్న వ్యాపార సంస్థలు పాల్గొననున్నాయి. "అమెజాన్ ప్రైమ్ డే అనేది భారతదేశంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న షాపింగ్ ఈవెంట్లలో ఒకటి, ఇది మా అమ్మకందారులకు , కస్టమర్లకు అసమానమైన విలువను అందించడంలో మాకు సహాయపడుతుంది. మా విక్రేతలు, ముఖ్యంగా చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాల పనితనం , సృజనాత్మకత, ఉత్పత్తి ఆవిష్కరణ మరియు వ్యవస్థాపక స్ఫూర్తిని వేడుక జరుపుకుంటూ, వరుసగా 8వ సంవత్సరం భారతదేశానికి ఈ షాపింగ్ కార్యక్రమం తిరిగి తీసుకురావడం పట్ల మేము సంతోషిస్తున్నాము. ఈ రెండు రోజుల కార్యక్రమం లో, విక్రేతలు తమ ఉత్పత్తులు మరియు బ్రాండ్ల దృశ్యమానతను పెంచడమే కాకుండా, 100% సేవలందించే పిన్ కోడ్లను విస్తరించి, భారతదేశం అంతటా అమెజాన్ యొక్క విస్తృతమైన కస్టమర్ బేస్ను నేరుగా చేరుకుంటారు. ఈ తరహా షాపింగ్ ఈవెంట్ల ద్వారా, చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఇ-కామర్స్ శక్తిని స్వీకరించడానికి మరియు తమ విజయానికి కొత్త మార్గాలను తెరువడానికి, భారతదేశం యొక్క పెద్ద ఆర్థిక వృద్ధికి దోహదపడే శక్తివంతమైన ఆన్లైన్ మార్కెట్ప్లేస్ను ప్రోత్సహించడం మా లక్ష్యం, "అని అమెజాన్ ఇండియా , సెల్లింగ్ పార్టనర్ సర్వీసెస్,డైరెక్టర్ అమిత్ నందా అన్నారు.

## ఏకంగా రూ.4,000 పైగా పతనమైన పసిడి



బడ్జెట్లో బంగారం, వెండి, ప్లాటినంపై పన్ను భారాలను భారీగా తగ్గించడంతో పసిడి ధరల పతనం కొనసాగుతోంది. నిన్న (మంగళవారం) ఒక్కరోజే రూ. 2,990 పతనమైన 24 కేరెట్ల పసిడి (10 గ్రాములు) ఈ రోజు మాత్రం అదే రేటు దగ్గర కొనసాగుతోంది. దీనికి ముందు 5 రోజులుగా స్వచ్ఛమైన పసిడి రేటు పడిపోతూనే ఉంది. మొత్తంగా చూస్తే, గత వారం రోజుల్లో 10 గ్రాములకు రూ. 4,140 మేర తగ్గింది. నిన్న రూ. 2,750 తగ్గిన 22 కేరెట్ల ఆర్నమెంట్ గోల్డ్ (10 గ్రాములు) ఈ రోజు మారలేదు. గత వారం రోజుల్లో 10 గ్రాముల ఆర్నమెంట్ గోల్డ్ రేటు రూ. 3,800 పతనమైంది. నిన్న ఒకేసారి రూ. 3,500 పతనమైన కిలో వెండి రేటు మరో రూ. 500 తగ్గింది. ఈ వారం రోజుల్లో ఏకంగా రూ. 8,500 తగ్గింది. యూఎస్ ఫెడ్ డేటా మీద ఇన్వెస్టర్లు ఫోకస్ పెట్టడంతో అంతర్జాతీయ మార్కెట్లో మాత్రం పసిడి రేటు పుంజుకుంది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,417 డాలర్ల వద్ద ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఇవాళ బంగారం, వెండి రేట్లు

హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ? 70,860 వద్దకుబీ 22 క్యారెట్ల బంగారం ధర ? 64,950 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర ? 53,140 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ? 92,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది. విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర ? 70,860 వద్దకుబీ 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ? 64,950 వద్దకుబీ 18 క్యారెట్ల బంగారం ధర ? 53,140 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ? 92,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కనీసం 20% నిధులు కేటాయించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ అభివృద్ధి కోసం తెలంగాణ బడ్జెట్లో 20% నిధులు కేటాయించేటట్లు ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టడానికి మేధావులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ప్రొ.కే.చక్రధర్ రావ్ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా విధానాలు ప్రజలకు అనుకూలంగా ఉంటే విద్య అనేది ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది. అదే విధంగా సామాజిక చైతన్యం పెంచి సామాజిక అభివృద్ధికి తోడ్పడుతుంది. అట్టడుగు వర్గాల సామాజిక హోదాను కూడా పెంచుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పాలనలో విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. 2014లో విద్యకు కేటాయించిన నిధులు 10,89% కాగా 2023-24 వాటికి 8.6 శాతానికి తగ్గింది. అత్యంత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో దాదాపు ప్రతి సంవత్సరం ఒక శాతం నిధులు విద్యకు తగ్గించుకుంటు వచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యకు 2.66 కేటాయించడం అలాగే యు.జి.సి. గ్రాంట్స్ 60% నిధులు తగ్గించడం చాల ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. ఇక వికాసితభారత్ ఎట్లా మారుతుందో కేంద్ర ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. ప్రొ. కే.లక్ష్మినారాయణ దక్షిన భారతదేశంలోని తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రానికన్నా రెండు మూడు రెట్లు ఎక్కువగా విద్యకు కేటాయిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా ఒకప్పుడు విద్యకు 17శాతం వరకు కేటాయించిన సందర్భం ఉన్నది. కానీ రాను రాను విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురి అవ్వడమే కాకుండా ఏవగింపుకు గురవుతూ వస్తున్నది. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ మ్యానిఫెస్టోలో ప్రకటించిన మేరకు కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో విద్యకు కేటాయింపులు పెంచలేదు. గత దశాబ్ద కాలంగా విద్యకు మూలధన వ్యయం ఒక్క శాతం కూడా. పెంచలేదంటే కొత్త పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలను స్థాపించలేదనేది అర్థమవుతుంది.

# రైతుల సమస్యలపై స్వతంత్ర కమిటీ



**● కమిటీలో తటస్థులు ఉండాల్సిందే ● కేంద్రానికి సుప్రీంకోర్టు సూచన**

ఢిల్లీ: రైతుల డిమాండ్ల పరిష్కారానికి ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. అందులో తటస్థ అంపైర్లాంటి వ్యక్తి ఉండాలని అభిప్రాయపడింది. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న రైతులకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించినట్లు గమనించామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. వారి డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కొన్ని చర్యలు చేపట్టాలని అభిప్రాయపడింది. శంభూ సరిహద్దు పరిస్థితులపై హరియాణా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

రైతుల సమస్యలను తీర్చేందుకు మీరు (కేంద్ర ప్రభుత్వం) కొన్ని చర్యలు చేపట్టాలి. లేదంటే వారు ఢిల్లీకి ఎందుకు రావాలనుకుంటారు? ఇక్కడి నుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు సరే.. కానీ, మీపై వారికి విశ్వాసం లోపించినట్లు కన్పిస్తోంది. స్థానిక సమస్యలను విస్మరించి మీరు స్వప్రయోజనాల గురించి మాత్రమే చర్చిస్తున్నారని రైతులు భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్నదాతలు, ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్ కావాలి. అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించట్లేదు? అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది.

రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లను ఇవ్వాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, అప్పటిదాకా శంభూ సరిహద్దుల్లో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దులోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది.

రైతుల ఉద్యమం సందర్భంగా హరియాణాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటుచేసిన అడ్డుకట్టల్ని వారంలోగా తొలగించాలని ఇటీవల పంజాబ్-హరియాణా హైకోర్టు ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ హరియాణా ప్రభుత్వం సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేసింది. హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుంది? ట్రాఫిక్ను నియంత్రించడం దాని బాధ్యత. జాతీయ రహదారిని తెరవండి.. కానీ, రాకపోకలను నియంత్రించండి అని ధర్మాసనం ఆదేశించింది.

# నీట్ వ్యతిరేక బాటలో మరో రాష్ట్రం




**తమిళనాడు తరహాలో బెంగాల్ చర్యలు**

కోల్కతా: దేశ వ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో యూజీ ప్రవేశాలకు నిర్వహించే నీట్ పరీక్షను వ్యతిరేకించే రాష్ట్రాల జాబితాలో మరో రాష్ట్రం చేరింది. ఇప్పటికే ఈ అంశంపై తమిళనాడు అసెంబ్లీ తీర్మానం చేయగా.. తాజాగా పశ్చిమబెంగాల్ సైతం అదే తరహా చర్యలు చేపట్టింది. నీట్ పరీక్షను రద్దు చేసి అంతకముందు ఉన్న పద్ధతిని అమలు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ, అక్రమాలు జరిగాయంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చిన వేళ.. వీటిపై విచారణ జరిపిన సుప్రంకోర్టు మళ్లీ ఈ పరీక్ష నిర్వహించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.

**నీట్ మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదు :** దేశంలో సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీసేలా ఈ పరీక్షను కేంద్రానికి అప్పగించినప్పుడే నిరసనలు తెలిపామని, నీట్ను కేంద్రం నిర్వహించరాదని నాడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ డిమాండ్ చేసిన అంశాన్ని బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రాత్య బసు గుర్తు చేశారు. ఇదిలా ఉండగా.. విద్యా వ్యవస్థలో పీకల్లోతు అవినీతిలో కూరుకుపోయిన వారు ఈ తీర్మానం తీసుకొస్తున్నారని భాజపా మండిపడింది. తృణమూల్ కాంగ్రెస్కు, పారదర్శకతకు అస్సలు సంబంధమే లేదని భాజపా నేత శంకర్ ఘోష్ ధ్వజమెత్తారు.నీట్ పరీక్ష నుంచి తమిళనాడును మినహాయించాలని కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీలో జూన్ ఆఖరి వారంలో తీర్మానం చేసిన విషయం తెలిసిందే. నీట్ పరీక్ష రద్దు చేయాలని ఒత్తిడి చేస్తూ శాసనసభల్లో తీర్మానాలు చేయాలని ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీ, హిమాచల్ప్రదేశ్, ఝార్ఖండ్, కర్ణాటక, కేరళ, పంజాబ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్ శాసనసభల్లోనూ తీర్మానం చేయాలని కోరుతూ లేఖ పంపారు.

# పరీక్షల లీకేజీలపై బీహార్ కొత్త బిల్లు




**అక్రమాలకు పాల్పడితే జైలు శిక్ష, 10లక్షల జరిమానా**

లక్నో: నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా ఎంత పెద్ద దుమారం రేపిందో అందరికీ తెలిసిందే. కొందరికి ఫస్ట్ ర్యాంక్ రావడంపై అనుమానాలు రేకెత్తెడంతో.. విద్యార్థులంతా ఆందోళనలు చేపట్టారు. ఈ వివాదం సుప్రీంకోర్టు దాకా కూడా వెళ్లింది. ఈ నేపథ్యంలోనే.. పేపర్ లీకేజీలకు అడ్డుకట్ట వేసేందుకు, ప్రభుత్వ నియామక పోటీ పరీక్షల్లో అవకతవకల్ని నియంత్రించేందుకు గాను.. బిహార్ ప్రభుత్వం ఒక కీలకమైన బిల్లును తీసుకొచ్చింది. బుధవారం దీనికి అసెంబ్లీలో ఆమోదం కూడా లభించింది. తొలుత రాష్ట్ర అసెంబ్లీ వ్యవహారాల మంత్రి విజయ్ కుమార్ చౌదరి సభలో బిహార్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫెయిర్ మీన్స్) బిల్లు-2024ను ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాలు వాకౌట్ చేయడంతో.. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందింది. నీట్-యూజీ పేపర్ లీక్ వివాదంలో బిహార్ కేంద్ర బిందువుగా ఉన్న తరుణంలో.. ఆ రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లుని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. ఈ బిల్లు ప్రకారం.. ఆయా పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే, వారికి రూ.10 లక్షల జరిమానాతో పాటు మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు.

**సుప్రీం సంచలన తీర్పు :** ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో నీట్-యూజీ ప్రవేశ పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్ష రాశారు. అయితే.. ఎన్నడూ లేని విధంగా 67 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడంతో అనుమానాలు రేకెత్తాయి. అంతమంది ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చిందంటూ విద్యార్థులకు ఆందోళనకు దిగారు. కచ్చితంగా పేపర్ లీక్ అయ్యిందంటూ నిరసన చేపట్టారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు అవ్వగా.. రీఎగ్జామ్ అవసరం లేదంటూ అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పునిచ్చింది.నీట్ పేపర్ లీకైందన్న మాట వాస్తవమే గానీ.. సిస్టమిక్ పేపర్ లీకేజీని నిరూపించేందుకు తగిన సాక్ష్యాలు లేవని సుప్రీంకోర్టు తెలిపింది. పేపర్ లీక్ ద్వారా 155 మంది లబ్ధి పొందారని.. కాపీ కొట్టిన విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని సూచించింది. నీట్ను రద్దు చేస్తే 24 లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడుతుందని, కాబట్టి మరోసారి నీట్ పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం లేదని వెల్లడించింది. నీట్ నిర్వహణలో లోపాలున్నాయని, నీట్పై అభ్యంతరాలను ఆగస్టు 21న వింటామని చెప్పుకొచ్చింది. దీంతో.. నీట్ కౌన్సిలింగ్ యథావిధిగానే కొనసాగనుంది.

### ప్రజలు శిక్షించినా..
# బీఆర్ఎస్ మారలేదు



**సీఎం రేవంత్ రెడ్డి**

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ శాసనసభ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాలు సమయంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీలుగా మారిన తండాలకు రోడ్డు మార్గం లేదు. అన్ని తండాలకు మండల కేంద్రం నుంచి బీటీ రోడ్లు వేస్తాం. విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం. ఏడు లక్షల ఇళ్లకు గత ప్రభుత్వం తాగునీరు ఇవ్వలేదు. ప్రజలు శిక్షించినా భారాస మాత్రం మారలేదు. తప్పులు చేశారు. ప్రజలు శిక్షించారు. అయినా మారలేదు. బీఆర్ఎస్ నేతలకు మంచి బుద్ధి కలగాలని ప్రార్థిస్తున్నాం అని తెలిపారు.

# రాహుల్ క్షమాపణ చెబుతారా?



ఢిల్లీ: నీట్ను తిరిగి నిర్వహించాలనే అభ్యర్థనను తాజాగా సుప్రీంకోర్టు తిరస్కరించిన నేపథ్యంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టింది. దేశంలోని పరీక్షా విధానంపై రాహుల్ ప్రజల్లో అపనమ్మకాన్ని కలిగిస్తున్నారని భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. ఇప్పటికైనా తను చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ రాహుల్ క్షమాపణలు చెబుతారా అని ఆయన ప్రశ్నించారు. దేశంలోని పరీక్షా విధానాల్లో మోసం జరుగుతుందంటూ ఇప్పటివరకు రాహుల్ ఆరోపిస్తూ వచ్చారు. ఇలా అసత్య ఆరోపణలు చేస్తూ ఆయన దేశంలోని విద్యావ్యవస్థ పరువు తీయాలనుకుంటున్నారా?.. కాంగ్రెస్ హయాంలో ఎన్నోసార్లు పేపర్ లీకులు జరిగాయి. ఇప్పుడు ఎందుకు ఆయన ఇలా దేశాన్ని అవమానిస్తున్నారు? తను చేసిన వ్యాఖ్యలకు రాహుల్ క్షమాపణ చెబుతారా? అంటూ రవిశంకర్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు 22, 23, 24 సంవత్సరాల ఫలితాలను పరిశీలించిందని, పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఇకనైనా రాహుల్ ఇటువంటి అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు.

# నేడే తెలంగాణ బడ్జెట్



**● నేడు కేబినెట్ భేటీ.. బడ్జెట్‌కు ఆమోదం ● బడ్జెట్ 2.90 లక్షల కోట్లు? ● మధ్యాహ్నం 12 గంటలకు బడ్జెట్ స్పీచ్ ● శాఖలు, పథకాల వారీగా బడ్జెట్ పద్దుకు తుది మెరుగులు ● వ్యవసాయం, నీటి పారుదల శాఖలకే ఎక్కువ కేటాయింపులు ● కేంద్ర నిధులపై ముందుగానే అంచనా ● ఉన్నంతలోనే సర్దుబాటు**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్ర పూర్తిస్థాయి బడ్జెట్కు సమయం ఆసన్నమైంది. గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టనుంది. రుణ మాఫీ, ఆరు గ్యారెంటీలు సహా అన్ని పథకాలను పరిగణనలోకి తీసుకుని రూ.2.90లక్షల కోట్లతో బడ్జెట్ను రూపొందించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఏప్రిల్ నుంచి జూలై వరకు నాలుగు నెలల కోసం ప్రవేశపెట్టిన ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ గడువు ఈ నెల 31తో ముగియనుండడంతో పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టాల్సిన అనివార్యత ఏర్పడింది. ఈ మేరకు శాఖలవారీగా బడ్జెట్ ప్రతిపాదనలను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే సమీక్షించారు. ఆయా శాఖలు తమ ప్రాధమ్యాలను వివరించగా.. ప్రభుత్వం కూడా బడ్జెట్పై ఒక అంచనాకు వచ్చింది. దీనితో పాటుగా ఈ నెల 22న ఆర్థిక శాఖ అధికారులతో సీఎం రేవంతడ్డి.. శాఖలు, పథకాల వారీగా కేటాయించిన పద్దులను పరిశీలించి ఓకే చెప్పారు. నేడు ఉదయం క్యాబినెట్ సమావేశంలో 2024-25 పూర్తి స్థాయి బడ్జెట్కు ఆమోదం తెలపనున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు అసెంబ్లీలోని కమిటీ హాల్-లో మంత్రి మండలి సమావేశమవుతుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు అసెంబ్లీల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక మంత్రి హోదాలో బడ్జెట్ను ప్రవేశపెట్టనున్నారు. శాసన మండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కాగా, కేంద్ర ప్రభుత్వం ఈ నెల 23న పార్లమెంటులో పూర్తి స్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టింది.

సర్దుబాటు కేంద్రం నుంచి పెద్దగా నిధులు వచ్చే పరిస్థితులేమీ లేకపోవడంతో.. బడ్జెట్ను ఉన్నంతలో సర్దుబాటు చేశారు. దాదావుగా కొన్ని పథకాలకు కోత పెట్టనున్నారు. కేంద్రం నుంచి రెగ్యులర్గా వచ్చే ట్యాక్సు మినహా ప్రత్యేక నిధులు ఏం లేవని స్పష్టమైంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర బడ్జెట్ను ముందుగానే ఊహించి సిద్ధం చేసినట్లు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. నిజానికి, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి వచ్చే కేంద్ర గ్రాంట్లు, కేంద్ర సౌజన్య పథకాలు , పన్నుల్లో వాటాలకు సంబంధించిన నిధులను పరిశీలించిన తర్వాత.. స్వల్ప మార్పులతో రాష్ట్ర బడ్జెట్కు తుదిరూపు కోసం ప్రభుత్వం ఎదురుచూసింది. కానీ, కేంద్రం నుంచి స్పెషల్ ఫండ్స్ లేకపోవడంతో.. ఉన్నంతలోనే సర్దుబాటు చేసుకున్నది. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,90,396కోట్లతో బడ్జెట్ను ప్రవేశపెట్టింది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ బడ్జెట్పై తీవ్ర విమర్శలు చేసింది. వాస్తవ రాబడులను పరిగణనలోకి తీసుకోకుండా భారీ బడ్జెట్లను ప్రవేశపెట్టిందని ఆరోపించింది. ఆ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం.. వాస్తవ రాబడులను పరిగణలోకి తీసుకుని రూ.2,75,891 కోట్లతో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టింది. ప్రస్తుతం అమలు చేస్తున్న గ్యారెంటీలు, రుణ మాఫీ నేపథ్యంలో పూర్తి స్థాయి బడ్జెట్ను మళ్లీ రూ.2.90 లక్షల కోట్ల వరకు పెంచనుందని తెలిసింది. వ్యవసాయ శాఖదే భారీ పద్దు

ఈ సారి బడ్జెట్లోనూ వ్యవసాయ శాఖకే భారీ కేటాయింపులు చేయనున్నారు. ముఖ్యంగా రుణమాఫీకి రూ.31వేల కోట్లు, రైతు భరోసాకు రూ.15వేల కోట్లు, రైతు బీమాకు మరో రూ.7వేల కోట్ల వరకు అవసరమవుతాయన్న అంచనాలున్నాయి. వీటిలో ఇప్పటికే రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించింది. మరోవైపు.. పాత బకాయిల చెల్లింపు, పాలమూరు-రంగారెడ్డి వంటి కీలక ప్రాజెక్టులకు నిధుల ఆవశ్యకత దృష్ట్యా సాగునీటి పారుదల శాఖ ఈసారి రూ.19వేల కోట్ల వరకు ప్రతిపాదనలను సమర్పించింది. ఇందులో రూ.11వేల కోట్ల వరకు కేటాయించే అవకాశాలున్నాయి. ఆరు గ్యారెంటీల్లోని రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను ఇప్పటికే ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమల్లోకి తెచ్చింది. వీటికి ఈ బడ్జెట్లో నిధుల కేటాయింపులు చేయనుంది. కేంద్ర బడ్జెట్లో పీఎంఆవాస్ యోజన కింద రాష్ట్రానికి వచ్చే నిధులను పరిగణనలోకి తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకానికి నిధులను ఖరారు చేయనుంది. అయితే మహిళలకు నెలకు రూ.2,500 భృతి, నిరుద్యోగ భృతి వంటి పథకాలకు ఈ బడ్జెట్లో చోటు కల్పిస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## తెలంగాణలో రైల్వేకు రూ.5 వేల కోట్లు

**● ఏపీకి కూడా భారీగా కేటాయింపులు**
**● యూపీఏ హయాంతో పోల్చితే 10 రెట్లు ఎక్కువే**
**● రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడి**

న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి కీలక వివరాలను రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ పార్లమెంటులో తెలిపారు. తెలంగాణకు మొత్తం రూ.5,336 కోట్లు కేటాయించామని చెప్పారు. రాష్ట్రంలో రూ.32,946 విలువైన ప్రాజెక్ట్సు ఉన్నాయని వివరించారు. వాటిలో 40 అమృత్ భారత్ స్టేషన్లు ఉన్నాయి. తెలంగాణ పూర్తిగా 100% ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు ఉన్న రాష్ట్రం. రికార్డ్ స్థాయిలో 437 అండర్ పాస్ ప్రాజెక్ట్సు పూర్తయ్యాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ కు రూ.9,151 కోట్లు కేటాయించాం. ఉమ్మడి రాష్ట్రంలో యూపీఏ హయాంతో పోల్చితే 10 రెట్లు ఎక్కువ కేటాయింపులు చేస్తున్నాం.73,743 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్ట్సు నిర్మాణంలో ఉన్నాయి. 73 స్టేషన్లు అమృాఎత్ భారత్ స్కీమ్ లో ఉన్నాయి. 743 అండర్ పాస్ / ఫ్లై ఓవర్లు నిర్మాణం జరిగాయి. సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కి ఇచ్చిన భూమిలో నీరు నిలిచిపోతుందని తెలిసింది. వేరే భూమి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాము. ఏపీ సీఎం వేరే స్థలం చూసి కేటాయిస్తామన్నారు. అమరావతి లైన్ ప్రాజెక్ట్ చాలా కీలకమైంది. దీన్ని 247 కోట్లతో నిర్మిస్తున్నాం. మాస్టర్ ప్లాన్ రెడీ అయింది అని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ పార్లమెంటులో తెలిపారు.

# కేసీఆర్‌ను రమ్మనండి

**దీక్షకు నేను సిద్ధం : సీఎం రేవంత్‌రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ రాష్ట్రానికి నిధుల కోసం ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు చేసిన డిమాండ్పై సీఎం రేవంతడ్డి స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం దిల్లీలోని జంతర్మంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ వస్తే.. ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకురావాలన్నారు. మీరే తారీఖు డిసైడ్ చేయండి దీక్షకు మేం సిద్దం. తెలంగాణకు నిధులు తెచ్చుడో..సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. చావు నోట్లో తల పెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొన్నారు కానీ, అగ్గిపెట్టి కొనలేదు. అగ్గిపెట్టి మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు అని రేవంతడ్డి విమర్శించారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి అన్యాయంపై శాసనసభలో చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పరస్పర విమర్శలతో సభ వేడెక్కింది.

# కేంద్ర బడ్జెట్‌పై కాంగ్రెస్ సెటైర్

**హైదరాబాద్ వ్యాప్తంగా గాడిద గుడ్డు ఫ్లెక్సీలు..**




తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్ర బడ్జెట్-2024లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్లో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చింది..? గాడిద గుడ్డు అంటూ వినూత్న రీతిలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8ఎంపీ సీట్లు గెలిచిందని.. అయితే 8సీట్లు ఇచ్చిన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్లో దక్కింది మాత్రం గాడిద గుడ్డు అంటూ బ్యానర్లపై పేర్కొన్నారు. హైదరాబాద్లోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై బీజేపీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సహా రాష్ట్ర ప్రతిపక్షాలు సైతం మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తెలంగాణ అంటే మీకెందుకంత ద్వేషం అని నిప్పులు చెరుగుతున్నారు. తెలంగాణపై వివక్ష చూపించారని, మాపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధిస్తున్నట్లు కనిపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చినప్పుడు స్వయంగా వెళ్లి స్వాగతం పలికి మరి పెద్దన్న పాత్ర పోషించమని అడిగానని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని చిన్నచూపు చూడడం సరికాదని మండిపడ్డారు. తాను మూడుసార్లు స్వయంగా ఢిల్లీకి వెళ్లి నిధులు ఇవ్వాలని మోడీని అడిగినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తమ నేతలు సైతం 18సార్లు కేంద్ర పెద్దలను కలిశారని అయినా చివరికి అన్యాయమే జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్లో తెలంగాణ పదాన్నే నిషేధించారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. తెలంగాణపై ఎందుకంత చులకన భావం అంటూ మండిపడుతున్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో భాజపాకు ఆదరణ పెరిగిందని అలాంటప్పుడు నిధులు కేటాయించకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్తో సమానంగా 8ఎంపీ సీట్లు ఇచ్చినా మీకు సరిపోలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విభజన హామీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్కి బడ్జెట్లో ప్రాధాన్యం కల్పించారని, అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు కేటాయించారని చెప్పారు. మరి తెలంగాణ మీకు గుర్తు రాలేదా అంటూ కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పదేపదే తెలంగాణకు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రజలు గుర్తున్నారు కదా, మరి బడ్జెట్ కేటాయింపులు చేసేటప్పుడు ఆ ప్రజలు మీకు గుర్తు రాలేదా? అంటూ మోడీని ప్రశ్నిస్తున్నారు. మీరు చేసిన పనిని తెలంగాణ సమాజం గమనిస్తోందని కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు.

# సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. లోక్సభ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్కు చెందిన పెద్దపల్లి ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానమిచ్చారు. సింగరేణి ప్రైవేటీకరణ ఆలోచన కేంద్రానికి లేదని తెలిపారు. దేశంలో ఏ బొగ్గు గనినీ ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన లేదని వివరించారు. సింగరేణిని ప్రైవేటుపరం చేయాలంటే... 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయమే ప్రధానమని పేర్కొన్నారు.

# మోడీ బడేభాయ్ నేను చోటేభాయ్ అన్నరు..?

**● ఇప్పుడు తత్వం బోధపడ్డందుకు సంతోషం..!**
**● సీఎం రేవంత్‌పై కేటీఆర్ సెటైర్లు**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్రంతో తమ ప్రభుత్వానికి ఇప్పటి నుంచి బంధాలు, అనుబంధాలు, సత్సంబంధాలు ఉంటాయి. మోదీ బడేభాయ్.. నేను ఛొటేభాయ్ అన్నరు. అన్నదమ్ముల అనుబంధం.. మంచి అద్భుతమైన సినిమాను వేదికపై పండించారు. మరి ఏమైంది ఈ రోజు? ఏం జరిగింది? తనదాకా వస్తే కానీ ఇవాళ తత్వం తెలియలేదా? అంటూ సీఎం రేవంత్పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసెంబ్లీలో కేంద్ర బడ్జెట్పై చర్చలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అన్న పదమే నిన్న బడ్జెట్ ప్రసంగంలో వినిపించలేదని శ్రీధర్బాబు అన్నరు అది వాస్తవమే. ఎందుకు వినబడలేదు ? ఆ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఇదే శాసనసభలో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. ఈ రోజు పార్లమెంట్లో తెలంగాణ అన్న పదం లేదంటే.. దానికి కారణం అక్కడ బీఆర్ఎస్ లేకపోవడమే తప్ప మరొకటి కాదు. గులాబీ జెండా ఎగిరినంకనే తెలంగాణ పేరు ఇక్కడ, అక్కడ ఉండేది. ఈ రోజు అక్కడ లేకకుండాపోయింది. కేంద్రం బడ్జెట్ చూశాక ఇవాళ తెలంగాణ ప్రజలు ఏమనుకుంటున్నారంటే.. లెక్కలు తప్పినయ్. 8 ప్లస్ 8 మామూలు గణితమైతే 16. కానీ, 8 ప్లస్ 8 గుండుసున్నా అని తెలంగాణ ప్రజలు అనుకే పరిస్థితి వచ్చింది అన్నారు. ఎందుకంటే తెలంగాణ గడ్డపై పుట్టిన ప్రతిబిడ్డకు కలిగిన భావన నిన్న.. ఈ పది సంవత్సరాలు ఏదైతే అన్యాయం జరిగిందో.. అదే అన్యాయానికి కొనసాగింపుగా ముందుకెళ్తున్నది. హాస్యాస్పదం ఏంటంటే.. మమ్మల్ని ముఖ్యమంత్రి ఏమన్నారంటే.. కేసీఆర్ అవనసరంగా పంచాయితీ పెట్టుకున్నరు. ముఖ్యమంత్రి కెలికి పంచాయితీ పెట్టుకొని అవనసర భేషజాలకు పోయిండు కాబట్టే.. పదేళ్లు ఏం కాలేదు. అందుకే నేను సఖ్యతతో ఉంటా అన్నరు. ఇక్కడ హైదరాబాద్లో మీటింగ్కు మోదీ వస్తే.. ఏమన్నరు. మా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఇప్పటి నుంచి బంధాలు, అనుబంధాలు, సత్సంబంధాలు ఉంటయ్. మోదీ బడేభాయ్.. నేను ఛొటేభాయ్ అన్నారు. అన్నదమ్ముల అనుబంధం.. మంచి అద్భుతమైన సినిమాను వేదికపై పండించారు.



# మోడీకి తెలంగాణ అంటే ఇష్టంలేదు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః 'తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా చెబుతున్నాను. మోదీకి తెలంగాణ అంటే ఇష్టం లేదు. తెలంగాణ ఏర్పాటును పార్లమెంట్ సాక్షిగా అవమానించారు. అమరవీరులనూ కించపరిచార'ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర బడ్జెట్పై తెలంగాణ అసెంబ్లీలో బుధవారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ... రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా... కాంగ్రెస్ అధికారంలో ఉన్నా తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. తెలంగాణ అంటే ప్రధాని మోదీకి మొదటి నుంచీ చిన్నచూపు అని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటును మోదీ ఎన్నోసార్లు అవమానించారన్నారు. తెలంగాణను మోదీ అవమానిస్తే ఈరోజు వరకు బీజేపీ నేతలు మాట్లాడలేదన్నారు. సుష్మస్వరాజ్ లేకుంటే బీజేపీ ఎప్పుడో తెలంగాణ పుట్టి ముంచేవారన్నారు. అందుకే సోనియాగాంధీతో పాటు సుష్మను తాము చిన్నమ్మ అని పిలుచుకుంటామని పేర్కొన్నారు. సుష్మ స్వరాజ్ను మేం చిన్నమ్మ అంటుంటే... మీరేమో తెలంగాణపై చిన్నచూపు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు, హైదరాబాద్కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. వంద సీట్లలో డిపాజిట్ రాని బీజేపీ నేతలు కూడా ఈరోజు కాంగ్రెస్ గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. బడ్జెట్పై జరిగిన అన్యాయం గురించి తెలంగాణ బీజేపీ నేతలు స్పందించరా? అని నిలదీశారు. సిరిసిల్లకు టెక్స్ టైల్ పార్క్ అడగడం తప్పా? అన్నారు. ఆత్మహత్యలు జరుగుతుంటే బండి సంజయ్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఏపీ, బీహార్ రాష్ట్రాల ఊసు తప్ప ఎక్కడా బడ్జెట్లో తెలంగాణ పేరును ప్రస్తావించలేదన్నారు. తన కుర్చీని కాపాడుకోవడానికే మోదీ ఏపీకి, బీహార్కు పెద్ద ఎత్తున నిధులను కేటాయించారన్నారు. సబ్ కా సాత్... సబ్ కా వికాస్ అంటే ఇదేనా? అని నిలదీశారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ భారత్లో భాగం కాదా? అని నిలదీశారు. తెలంగాణకు రావాల్సిన నిధులపై తాము కచ్చితంగా అడుగుతామన్నారు. రాష్ట్ర బీజేపీ నేతలు గుజరాత్ వెళతారో... ఢిల్లీకి వెళతారో... ఏపీకి వెళతారో కానీ రాష్ట్రానికి మాత్రం నిధులు రావాలన్నారు.

# తెలంగాణకు మొండి చెయ్యే



● రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర బడ్జెట్లో నిధులు దక్కలేదు ● పలు ప్రాజెక్టులు, పథకాలకు నిధులివ్వాలని సీఎం రేవంత్రెడ్డి ప్రధాని మోడీకి వినతి ● కేంద్ర బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను పట్టించుకోని కేంద్రం ● పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హెూదా ఊసేలేదు ● గిరిజన వర్సిటీకి కేటాయింపులు లేవు ● రైల్వే కోచ్, ఉక్కు కర్మాగారం సహా విభజన హామీల సంగతి సరేసరి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర బడ్జెట్లో నిధులు దక్కలేదు. పలు ప్రాజెక్టులు, పథకాలకు నిధులివ్వాలని సీఎం రేవంతడ్డి స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీకి వినతిపత్రం సైతం ఇచ్చారు. రాష్ట్ర ఆర్థికశాఖ కేంద్రానికి విడిగా వివరాలను కూడా పంపింది. అయినా ప్రధాన ప్రాజెక్టులకు నిధులేవీ పెద్దగా రాలేదు. తెలంగాణ ఏర్పడిన తరవాత తొలిసారి రాష్ట్రం నుంచి భాజపా తరఫున 8 మంది లోక్సభకు ఎంపికయ్యారు. వారి నుంచి ఇద్దరికి కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కింది. ఈ నేపథ్యంలో ఈసారైనా నిధులు ఆశించిన స్థాయిలో దక్కుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూసింది. కేంద్ర బడ్జెట్ కేటాయింపులను బట్టే రాష్ట్ర బడ్జెట్ను ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత మూడేళ్లుగా కేంద్రం నుంచి గ్రాంట్ల పద్దు కింద పూర్తిస్థాయిలో నిధులు రాక తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఇటీవల ప్రధాని మోదీకి సీఎం రేవంతడ్డి తెలిపారు. కేంద్ర పథకాల ద్వారా అన్ని రాష్ట్రాలకు జనాభా నిష్పత్తిలో నిధులు కేటాయించాలని సైతం కోరారు. కానీ అలా రావడం లేదు. ఉదాహరణకు గతేడాది(2023-24)లో అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్ర ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) కింద రూ.4.60 లక్షల కోట్లను కేంద్రం విడుదల చేయగా తెలంగాణకు కేవలం 1.4 శాతం(రూ.6,577 కోట్లు) మాత్రమే వచ్చినట్లు రాష్ట్ర ఆర్థికశాఖ తెలిపింది. కానీ జనాభా ప్రాతిపదికన 3 శాతం కింద దాదాపు రూ.14 వేల కోట్లు రావాలని అంచనా. గతేడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.41,259 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్లుగా వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. చివరికి అందులో రూ.9,729 కోట్లు రావడంతో పలు శాఖల్లో అనుకున్న విధంగా నిధులు విడుదల కాలేదు. ఈసారి అలా జరగకుండా కేంద్రం నుంచి ఎన్ని నిధులు వస్తాయనే పక్కా అంచనాలతో రాష్ట్ర బడ్జెట్ను రూపొందించాలని ప్రభుత్వం కసరత్తు చేసింది. కేంద్ర బడ్జెట్ను పరిశీలిస్తే రాష్ట్ర ప్రాజెక్టులు, సంస్థలు, పథకాలకు నిధులేమీ పెద్దగా కేటాయించలేదని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ చుట్టూ ప్రాంతీయ వలయ రహదారికి, హైదరాబాద్లో మెట్రో రైలు రెండోదశ ప్రాజెక్టుకు, మూసీ రివర్ అర్బన్ ఫ్రంట్ ప్రాజెక్టుకు... ఇలా ఎన్నింటికో సాయం కోసం కేంద్రానికి ప్రతిపాదనలను సమర్పించినా వాటిలో ఏ ప్రాజెక్టుకూ భారీగా నిధులు దక్కలేదని రాష్ట్ర అధికారులు వివరించారు.

**ఎదురు చూపులే... :** దాదాపు పదేళ్లుగా విభజన హామీల అమలు కోసం ఎదురుచూస్తున్న తెలంగాణకు ఈ సారి కేంద్ర బడ్జెట్లోనూ నిరాశే మిగిలింది. భారీగా యువతకు అవకాశాలు ఉండే కాజీపేట రైల్వేకోచ్ల కర్మాగారం, బయ్యారం ఉక్కు కర్మాగారం వంటి పెద్ద ప్రాజెక్టులను విభజన చట్టంలోని 13వ షెడ్యూలులోని పదో అంశంగా చేర్చారు. వాటికి కేంద్రం కరుణిస్తుందని ఆది నుంచి యువత ఎదురుచూస్తోంది. కానీ ఈసారీ మంజూరు కాలేదు. కోచ్ల కర్మాగారానికి అవసరమైన భూమి అందుబాటులో ఉంది. కాజీపేటలో రైల్వే జంక్షన్ ఉంది. ఇలా ఎన్నో సానుకూలతలున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆచరణ సాధ్యం కాదని కేంద్రం ఆది నుంచి వాదిస్తోంది. మరోవైపు ఈ మధ్యకాలంలోనే కోచ్ల కర్మాగారాన్ని గుజరాత్లో ఏర్పాటు చేసింది.

విశాఖ ఉక్కు కర్మాగారంతో పోల్చితే తక్కువ దూరంలో బొగ్గుగనులు ఉండి, ఇతత్రా అనుకూలతలున్నా బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని కేంద్రం ఇవ్వడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో కర్మాగారం ఏర్పాటు చేయడం వల్ల ఆరు జిల్లాలకు ప్రయోజనం చేకూరేది. బయ్యారానికి సమీపంలో ఉన్న ఛత్తీస్గఢ్లోని గనులను గుజరాత్లోని ఉక్కు కర్మాగారానికి కేటాయించింది. ప్రస్తుతం కిషన్రెడ్డి గనుల శాఖ మంత్రి కావడంతో ఈసారి బడ్జెట్లో దాని మంజూరుకు ఆటంకాలు తొలగిపోతాయని అందరూ భావించినా సాకారం కాలేదు.

తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలో హామీ ఇచ్చి... చివరికి లోక్సభ ఎన్నికలకు ముందు గత డిసెంబరులో దానికి సంబంధించిన బిల్లును ఆమోదించింది. విశ్వవిద్యాలయం స్థాపనకు రూ.900 కోట్లు మంజూరు కావాల్సి ఉండగా... ఆ కేటాయింపులు కూడా జరగలేదు.

తెలంగాణలో ఏదైనా ఒక సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని విభజన చట్టంలో ఉంది. దీనిని పరిగణనలోకి తీసుకొని గత భారాస ప్రభుత్వం పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంతడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కోరారు. ఈసారీ అది మంజూరు కాలేదు.

విభజన చట్టం ప్రకారం హైదరాబాద్- వరంగల్, హైదరాబాద్-నాగ్పూర్ పారిశ్రామిక నడవా (కారిడార్)లను మంజూరు చేసి నిధులివ్వాలని పదేళ్లుగా రాష్ట్ర కోరుతోంది. ఈసారీ వాటిని పట్టించుకోలేదు. బెంగళూరు నడవాలో హైదరాబాద్ను జత చేస్తామని ప్రకటించింది. దీని వల్ల ప్రయోజనాలు పరిమితమే.

అలాగే కేంద్రం నుంచి వెనుకబడిన ప్రాంత అభివృద్ధి నిధులు రావాలి. పదేళ్లుగా విడుదల చేయడం లేదు.

2019-20 నుంచి 2023-24 సంవత్సరాలకు సంబంధించిన గ్రాంట్లు రూ.1,800 కోట్లు పెండింగులో ఉన్నాయి.తెలంగాణలో ఏర్పాటు చేసే పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఇస్తామని, కొత్త పరిశ్రమలకు ఐదేళ్ల తర్వాత యంత్రాల కొనుగోలుపై పన్ను మినహాయింపులు వర్తిస్తాయని విభజన చట్టంలో చెప్పింది. ఈ లెక్కన రాష్ట్రానికి రూ.పది వేల కోట్లకు పైగా నిధులు రావాలి. కానీ ఇప్పటి వరకు ఎలాంటి నిధులు అందలేదు.

తెలంగాణకు ఉద్యాన విశ్వవిద్యాలయంపై కేంద్రం హామీ ఇచ్చినా అందుకు చొరవ చూపలేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వమే 2014 డిసెంబరు 22న కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయం ప్రారంభించింది. దీనికి కేంద్రం నిధులివ్వలేదు. ఏపీలోని విశ్వవిద్యాలయం నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు రాలేదు. విభజన చట్టం కింద నాలుగు వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రం ఏర్పాటు చేయాలి. రామగుండంలో ఎన్టీపీసీ 1,600 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. మిగిలిన 2,400 మెగావాట్లవి ఇంకా ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ చట్టప్రకారం జిల్లాకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఇవ్వలేదు. ఐఐఎం, ఐఐటీహెచ్ వంటి ఉన్నత విద్యాసంస్థలను కోరినా కేంద్రం వాటిని మంజూరు చేయలేదు. ఇవే కాకుండా మరెన్నో విభజన హామీలకు కేంద్ర బడ్జెట్లో ప్రాధాన్యం దక్కలేదు.

# కేటీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు పుట్టిన రోజు నేడు బుధవారం. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. జై కేటీఆర్, పుట్టిన రోజు శుభాకాంక్షలు కేటీఆర్ అన్న అంటూ కార్యకర్తలు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. కేటీఆర్పై ఉన్న అభిమానంతో ఆయన అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. అదే విధంగా కేటీఆర్కు పార్టీల నేతలు, అధినేతలు, ఇతర పార్టీల నేతలు కూడా విషెస్ తెలుపుతున్నారు. తాజాగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కేటీఆర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కల్వకుంట్ల తారకరామారావు గారు, మీకు హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు. ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్రంలో ప్రజాపాలనలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అంటూ కేటీఆర్ సీఎం రేవంత్ విషెస్ తెలిపారు. ఈమేరకు బుధవారం ప్రెస్నోట్ను విడుదల చేశారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ ఒకరికొకరు రాజకీయంగా ప్రత్యర్థులు అయినప్పటికీ ఇలాంటి ప్రత్యేకమైన సందర్భాలలో విషెష్ చెప్పుకోవడం కామన్. తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేలారు కూడా. అసెంబ్లీ బయట, లోపల కూడా విమర్శలు గుప్పించుకున్నారు. అయితే రాజకీయపరంగా నాయకులు ఎలా ఉన్నప్పటికీ పుట్టిన రోజున మాత్రం ఏమాత్రం సంకోచించకుండా శుభాకాంక్షలు తెలుపుకోవడం అనేది పరిపాటి జరుగుతుంటుంది. ఇదిలా ఉంటే... బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ రెండు దఫాలుగా మంత్రిగా పనిచేశారు. ఐటీ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన పనితీరును, రాష్ట్రానికి తీసుకొచ్చిన ఇండస్ట్రీస్ గురించి ఈ సందర్భంగా ఆయన అభిమానులు, కార్యకర్తలు సోషల్ మీడియా వేదికగా గుర్తు చేసుకుంటూ.. దటీజ్ కేటీఆర్ అంటూ ఆకాశానికి ఎత్తుతున్నారు

# రేవంత్, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం

● కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించాలని కేటీఆర్ పట్టు
● ఢిల్లీ వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకున్నదెవరో చెప్పాలన్న సీఎం రేవంత్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య మాటల యుద్ధం సాగింది. కేంద్రబడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరగడంపై జరిగని చర్చలో భాగంగా రేవంత్, కేటీఆర్ ఒకరిపై మరొకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సభలో ఉండి సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబుతో మాట్లాడించడంపై కేటీఆర్ విమర్శించగా.. రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని.. ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉందని.. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చకు అనుమతించాలని కోరామని.. సభకు లేట్గా వచ్చిన సభ్యుడు అసలు విషయం తెలుసుకోకపోతే ఎలా అన్నారు. నాలుగు కోట్ల తెలంగాన ప్రజల హక్కుల గురించి సభలో చర్చ జరుగుతున్నప్పుడు 25 ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది.. పదేళ్లు సీఎం అని చెప్పుకునే ప్రతిపక్ష నేత ఎక్కడ దాక్కున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సభలో కనిపిస్తే ప్రధాని మోదీ ఏమనుకుంటారో అనే భయంతో కేసీఆర్ ఎక్కడో దాక్కున్నారంటే రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష సభ్యులు వివాదాల జోలికి వెళ్లకుండా సబ్జెక్టు మాట్లాడాలని సూచించారు. సభలో ముఖ్యమైన అంశంపై చర్చ జరుగుతున్నప్పుడు సభను కేటీఆర్ తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గాలివాటం మాటలను సభలో మాట్లాడుతున్నారని.. ఇప్పటికైనా ప్రతిపక్షం తమ పద్ధతిని మార్చుకోవాలని సూచించారు. ఢిల్లీ వెళ్లి చీకటి ఒప్పందాలు చేసుకున్నారని.. సభలో ఆ చీకటి ఒప్పందాల గురించి చెప్తారా.. లేదా బడ్జెట్పై ఇంకేమైనా వాళ్ల అభిప్రాయం చెబుతారో తెలుసుకోవడానికి చర్చను ప్రారంభించామన్నారు. ఇప్పటిరవకు కేటీఆర్ పేమెంట్కోటా అనుకున్నానని.. కానీ ఇప్పుడే ఆయన అబ్సెంట్ ల్యాండ్ లార్డ్ అని తేలిందన్నారు. మా నాన్న మాకు చదువు లేకపోయినా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. తాము స్వయం కృషితో రాజకీయాల్లో ఎదిగామన్నారు. జడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా పనిచేశానని.. తాను తండ్రిని అడ్డుపెట్టుకుని మంత్రి అవ్వలేదన్నారు. అవతలి వారిని కించపర్చాలనే ఉద్దేశంతో అహంకారపూరితంగా మాట్లాడటం సరికాదన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేంద్రంలోని మోదీ తీసుకున్న అన్ని నిర్ణయాలకు మద్దతు తెలిపారన్నారు. జీఎస్టీ, రైతు చట్టాలపై కేంద్రంలో బీజేపీకి కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. తెలంగాణను అప్పులలోకి నెట్టిన ఘనత కేసీఆర్కు దక్కుతుందన్నారు. మోదీతో పదేళ్లపాటు స్నేహం చేసిన కేసీఆర్.. ఇప్పుడు కాంగ్రెస్ను దోషిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తెలంగాణ హక్కుల కోసం మాట్లాడితే ప్రజలు విశ్వసిస్తారని.. లేదంటే ప్రజలు బీఆర్ఎస్ నాయకులను క్షమించబోరన్నారు. ఎన్నో రకాల జబ్బులు ఉన్న వ్యక్తి.. నేను ఎంతో ఆరోగ్యంగా ఉన్నా.. తనకు పెళ్లికి పిల్ల కావాలని అడిగినట్లు బీఆర్ఎస్ తీరు ఉందన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి పాపాలు పోగొట్టుకోవడానికి తీర్థయాత్రలు చేసినట్లు బీఆర్ఎస్ పరిస్థితి ఉందన్నారు



# కాంగ్రెస్ పాలనలో అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తుంది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః 10 ఏళ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజా స్వామ్యం కనిపిస్తోందని, బీఆర్ఎస్ హయంలో శాసనసభలో ప్రొటెస్ట్ చేస్తే సస్పెండ్ చేసే వారని, తెలంగాణ ఏర్పడిందే నియామకాల మీదని అలాంటి నియామకాలపై అధికారంలో వున్నవుడు బీఆర్ఎస్ స్పందించలేదని మంత్రి సీతక్క ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ లాబీలో మంత్రి మీడియాతో చిట్ చాట్గా మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం రాగానే 30 వేల ఉద్యోగాలతో పాటు, జాబ్ నోటిఫికేషన్లు ఇచ్చామన్నారు. అధికారం పోయాక బీఆర్ఎస్ నేతలకు నిరుద్యోగులు గుర్తుకు వచ్చి ప్రొటెస్ట్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పదేళ్లుగా ఉద్యోగాల భర్తీని పట్టించుకోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం డిమాండ్ చేయడం విడ్డూరమన్నారామె. అసెంబ్లీ పోడియంలోకి వెళ్లినా.. ప్లకార్డులు ప్రదర్శించినా.. గత ప్రభుత్వం సస్పెండ్ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయడంలేదని మంత్రి సీతక్క అన్నారు. గతంలో నిరసనలను అనగదొక్కిన బీఆర్ఎస్.. ఇప్పుడు నిరసనకు దిగడం ఆశ్చర్యకరమన్నారు. బీఆర్ఎస్ నిరసనలతో రాష్ట్రంలో ఎంత ప్రజా స్వామ్యం వుందో అర్థం అవుతుందని, ఉద్యోగాల భర్తీలో వున్న చిక్కు ముడులను విప్పి నియామకాలు చేపట్టామని చెప్పారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారామె. తండాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నామని, తండాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చే అంశం చర్చిస్తున్నా మన్నారు. 1936 నాటి రెవెన్యూ గ్రామాలే ఇంకా కొనసాగుతున్నాయని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. కాగా దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు సరికాదని, దివ్యాంగులను కించ పరిచేలా ఉన్నాయని.. దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్లో ఫ్యూడల్ భావజాలం ఉందని, ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. దేవుడు ఇచ్చిన జన్మకు ఎవరు ఏం చేస్తారన్నారు. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలన్నారు. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారని, ఇతరుల సమర్థతను గుర్తించాలన్నారు. ఈ విషయం సీఎం రేవంతడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సీతక్క స్పష్టం చేశారు

# కేంద్ర బడ్జెట్ అత్యంత ప్రమాదకరంగా ఉంది



## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః అసెంబ్లీలో శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అత్యంత ప్రమాదకరంగా ఉందని, రాజ్యాంగానికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అనుసరించాల్సిన సమైక్య న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ఏపీ పునర్విభజన చట్టం 2014 అనుగుణంగా నిధుల కేటాయింపు జరగలేదని ఆయన మండిపడ్డారు. షెడ్యూల్ తొమ్మిది, పది అంశాలని పట్టించుకోలేదని, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం కులమత బేదాలకు తావులేకుండా బడ్జెట్ ఉంటుందని చెప్పారన్నారు మంత్రి శ్రీధర్ బాబు. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్లో ఒక్కసారి కూడా తెలంగాణ పదాన్ని పలకలేదని, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో 35 హామీలున్నవని ఆయన పేర్కొన్నారు. హామీల కోసం మేము చాలాసార్లు ప్రస్తావించామన్నారు. కానీ బీఆర్ఎస్ నాయకులు ఏనాడు పోరాటం చేయలేదని, కానీ తెలంగాణను బడ్జెట్లో నిర్లక్ష్యం చేశారన్నారు. పునర్విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణకు కూడా ప్రాధాన్యత ఇస్తామని ఉందని, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఎకనామిక్ గ్రోత్ ఉన్న రాష్ట్రమని ఆయన వెల్లడించారు.

అంతేకాకుండా.ఇండస్ట్రియల్ కారిడార్ లో హైదరాబాద్ పేరు ఉంది. వాళ్ల నోడ్ లో ఇప్పుడు ఏపీలో ఉంది. ఏపీకి పునర్విభజన చట్టంలో భాగంగా నిధులు ఇస్తే మాకు అభ్యంతరం లేదు. కానీ తమ ప్రభుత్వంలో భాగస్వాములు గా ఉన్నారు అందుకే వాళ్లకు నిధులు ఇస్తామనేది కరెక్ట్ కాదు. ఎందుకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణను చిన్న చూపు చూస్తుంది. ఉరుముదయ పథకంలో ఏపీకి,బీహార్ కి న్యాయం చేస్తామనడం కరెక్ట్ కాదు. నీటి ప్రాజెక్టులో తెలంగాణకు నిధులు ఇవ్వాలని కోరితే ఆ ప్రస్తావని చేయలేదు. బీజేపీ ఎంపీలు ఎందుకు మాట్లాడటం లేదు. ప్రపంచ స్థాయిలో పేరొందిన టూరిజం ప్రాంతాలు తెలంగాణలో ఉన్నవి. వాటి ప్రస్తావనే లేదు. ఎన్డీయే గవర్నమెంట్ లో నీతి ఆయోగ్ ప్రవేశపెట్టి ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి విధులు, నిధులు హక్కులని తుంగలో తొక్కుతుంది. 14వ ఆర్థిక సంఘానికి సంబంధించిన నిధులని అనేకసార్లుగా రాష్ట్ర ప్రభుత్వం అడుగుతుంది. కానీ దాన్ని కూడా పక్కన పెట్టడం జరిగింది. ఆర్టికల్ 275 ని కూడా పట్టించుకోలేదు. ఇతర రాష్ట్రాలతో పాటు తెలంగాణని ముందుకు తీసుకపోకపోతే వికసిత్ భారత్ కి సాధ్యం కాదు. తెలంగాణ రాష్ట్రంలో అనేక వెనుకబడిన జిల్లాలు ఉన్నాయి. అని శ్రీధర్ బాబు అన్నారు

# ఆర్టీసీ ఉద్యోగులను ఎప్పటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఆర్టీసీ కార్మికులను ఎప్పటిలోగా, ఏ రోజు నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు.. పరిశీలనలో ఉంది.. చూస్తాం.. చేస్తామని కాలయాపన కాదని.. ఖచ్చితమైన తేదీని ప్రకటించాలని బీఆర్ఎస్ నేత , మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీ లో ప్రశ్నోత్తర సమయంలో ఆర్టీసీపై జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చారని, ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారో చెప్పాలన్నారు. చనిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక రూ. 300 కోట్ల బకాయిలు ఇస్తున్నట్లు చెక్కులు చూపించారని, ఇప్పటి వరకు ఆ చెక్కు బస్ భవన్కు చేరలేదని హరీష్ రావు అన్నారు. మహాలక్ష్మి పథకం నిధులు నెల నెలా ఆర్టీసీకి ఇస్తున్నారా? ఎప్పటిలోగా ఇస్తారని ప్రశ్నించారు., రెండు పీఆర్సీలు వెంటనే చెల్లిస్తాం అన్నారు.. ఇంత వరకు చెల్లించలేదన్నారు. కాగా హరీష్ రావు మాట్లాడుతుంటే.. మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని ఆయన ప్రశ్నోత్తరాలలో స్పీచ్ మొదలు పెట్టారని అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో భట్టి పట్టినందుకు ధన్యవాదాలు అన్నారు. హరీష్ రావుకు పాస్ మార్కులు వేస్తున్ననని శ్రీధర్ బాబు సెటైర్ వేశారు. మా మేనిఫెస్టో భట్టి పట్టినందుకు మీకు తాను సూటిగానే ప్రశ్నలు అడుగుతున్నానని హరీష్ రావు అన్నారు.

హరీష్ రావు వ్యాఖ్యాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వాళ్లు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని, యూనియన్లు రద్దు చేసింది ఎవరని ప్రశ్నించారు. రూ. 4 వేల కోట్ల బకాయిలు మాకు ఇచ్చి వెళ్లారని, ఆర్టీసీ ఉద్యోగులకు పని భారం పెరిగినా డబుల్ పెమెంట్ ఇస్తున్నామన్నారాయన. ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల బాట పట్టిస్తున్నామని, గతంలో రిటైర్డ్ ఈడీని ఎండిగా పెట్టి సంస్థను నడిపించిన చరిత్ర బీఆర్ఎస్దని ఎద్దేవా చేశారు. ఆర్టీసీ ఆస్తులను మీ నాయకులకు అప్పనంగా అప్పగించారని ఆరోపించారు. గత ఆర్థిక శాఖ మంత్రిగా ఆర్టీసీ మీద మాట్లాడే నైతిక హక్కు హరీష్ రావుకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# గేమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రేవంత్ రెడ్డి కేబినెట్లో మంత్రి పదవి కోసం పైరవీలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అయ్యేదుంటే ముఖ్యమంత్రి కావచ్చునని ఆయన పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ అసెంబ్లీ లాబీలో మాజీ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రశాంత్ రెడ్డీ, మల్లారెడ్డి, గంగుల కమలకర్, పల్లా రాజేశ్వర్రెడ్డితో రాజగోపాలడ్డి సంభాషించారు. ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ఆ క్రమంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గేమ్ ఇప్పుడు స్టార్ట్ అయిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఒకరు జైలుకు వెళ్లే వారి జాబితాలో తొలి స్థానంలో ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి లాంటి వారిని తాము కొనుగోలు చేయలేమన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్... రూ. 20, రూ. 30 కోట్లు ఇచ్చి రేటు ఎక్కువ పెట్టి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. కానీ తాము మాత్రం రూ.5, రూ. 10 కోట్లకు మాత్రమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడుగుతున్నామని చెప్పారు. అందుకే ఇంకా 26 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్లోకి రాలేదని స్పష్టం చేశారు. ఇక గతంలో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో రూ.300 కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. మహాభారతంలో కర్ణుడిని ఓడించినట్లు తనను ఆ ఉప ఎన్నికల్లో ఓడించారన్నారు.

# ఓపిక పట్టండి

● రేవంత్‌కు అసహనం ఎందుకో అర్థం కావడంలేదు
● మాజీ మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రేవంత్ రెడ్డి సహనంతో ఉండాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్న చర్చపై కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. సీఎంగా ఉంటూ ఓపిక కోల్పోయి రన్నింగ్ కామెంటరీ అవసరమా అంటూ ప్రశ్నించారు. పేమెంట్ కోటాలో సీఎం పదవిని కొట్టేశారంటూ తాను విమర్శించవచ్చన్నారు. అయ్యల పేరు చెప్పి పదవులు తెల్చుకున్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. ఆయన రాజీవ్గాంధీని అంటున్నారా.. రాహుల్ గాంధీని అంటున్నారో తనకు అర్థం కావడంలేదన్నారు. వెంటనే శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్బాబు జోక్యం చేసుకుంటూ కేటీఆర్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన కామెంట్స్ను వెనక్కి తీసుకోవాలని కోరారు. తమపై అసత్య ఆరోపణలు చేస్తే తాము తగిన జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందనే చర్చను రేవంతడ్డి ఎందుకు ప్రారంభించలేదని.. ఆయన ఏదైనా ఇబ్బంది పడుతున్నారా అని కేటీఆర్ ప్రశ్నించారు. శ్రీధర్బాబు తన ప్రసంగంలో చెప్పినదాంట్లో గత ఐదేళ్లు తాము అధికారపక్షంలో ఉండి చెప్పిందే తప్పితే కొత్తగా చెప్పిందేమి లేదన్నారు. కేసీఆర్ను విమర్శించే స్థాయి కాంగ్రెస్కు లేదన్నారు. రేవంత్ స్థాయికి తాము చాలని.. కేసీఆర్ అవసరం లేదన్నారు. సీఎం సత్తా తమకు తెలుసని.. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమాధానం చెప్పడానికి తాము సరిపోతామని కేటీఆర్ తెలిపారు. మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. అవగాహన లేకుండా సభను నడుపుతున్నారన్నారు. తాము పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపామని.. ఎలా నడపాలో చెబుతామన్నారు. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం రేవంత్కు లేకపోవడంతోనే ఆయన అవగాహన లోపంతో మాట్లాడుతున్నారన్నారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ జరుగుతున్న చర్చకు తాము పూర్తి మద్దతు ఇస్తున్నామని కేటీఆర్ తెలిపారు. తమకు ఎవరితో చీకటి ఒప్పందాలు చేసుకోవల్సిన అవసరం లేదని, తెలంగాణ ప్రజల పక్షాన తాము పోరాడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుచేసే వరకు ప్రజల తరవున పోరాడతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమన్నారు. ప్రజల తరవున ఈ ప్రభుత్వాన్ని అడుగుతామని.. కడుగుతామన్నారు. ఎవరు డ్రామాలు చేస్తున్నారో వారిని ఎండగడతామన్నారు. లోక్సభ ఎన్నికల్లో బీజేపీ 8, కాంగ్రెస్ ఎనిమిది మంది ఎంపీలు గెలిచారని.. గణితంలో ఎనిమిది, ఎనిమిది కలిపితే పదహారు అవుతుందని.. కానీ ఎనిమిది ప్లస్ ఎనిమిది గుండుసున్నా అని తేలిందన్నారు. పార్లమెంట్లో తెలంగాణ అనే పదం రాకపోవడానికి లోక్సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేకపోవడమే కారణమన్నారు.

# తుమ్మిడిహట్టి వద్దే ప్రాజెక్టు కట్టాలి : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ శాసన మండలిలో సాగునీటి ప్రాజెక్టులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడారు. తుమ్మిడహట్టి వద్దే ప్రాజెక్టు కట్టాలి. అప్పుడే ప్రాణహిత నది నుంచి పుష్కలంగా నీళ్లు అందుతాయి. ప్రాజెక్టుకు బడ్జెట్లో రూ.5 వేలకోట్లు కేటాయించాలి అని కోరారు. గంధమల్ల రిజర్వాయర్ అంశం సుదీర్ఘంగా పెండింగ్లో ఉందని మరో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇది పూర్తయితే ఆలేరు ప్రాంతానికి లాభం చేకూరుతుందని.. ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఒలంపిక్స్

# కౌంటౌ డౌన్ స్టార్ట్

● 117 మందితో భారత జట్టు ● భారీ అంచనాలతో అడుగుపెట్టిన భారత్



**ఒలంపిక్స్ వచ్చాయంటే మన అథ్లెట్ల పోటీలను అమితాసక్తితో చూస్తాం. పతకాలొస్తే సంబరపడతాం! విశ్వ క్రీడలు అంటే అంతేనా? ఎంతమాత్రం కాదు. ప్రపంచ మేటి అథ్లెట్లు అత్యుత్తమ ప్రదర్శన చేస్తుంటే అందరి దృష్టి అటు మళ్లాల్సిందే. ప్రతి ఒలంపిక్స్లోనూ అలా ప్రపంచం దృష్టిని ఆకర్షించే క్రీడాకారులు కొందరుంటారు. ఈసారి కూడా అలాంటి అథ్లెట్లకు ఢోకా లేదు. మరి పారిస్లో వారి విన్యాసాలు చూసేందుకు మొత్తం ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది.**

మరికొద్ది గంటల్లో పారిస్ ఒలంపిక్స్ ప్రారంభం కానుండడంతో ప్రపంచ వ్యాప్తంగా స్పోర్ట్స్ లవర్స్ పారిస్ కు చేరుకుంటున్నారు. ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాల జట్లన్నీ ఆతిథ్య దేశంలో అడుగుపెట్టగా.. 117 మంది క్రీడాకారులతో భారత జట్టు పారిస్ లో కాలుమోపింది. భారత కాలమానం ప్రకారం జులై 26న ప్రారంభం అవుతున్న ఒలంపిక్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. గత టోక్యో ఒలింపిక్స్లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి మొత్తం 7 పతకాలు సాధించిన భారత జట్టుపై భారీ అంచనాలు.. ఆశలు ఉన్నాయి. మరోసారి భారత జట్టు పతకాలు పెంచుకోవాలని భావిస్తుండడంతో అందరి దృష్టి ఒలింపిక్స్ పై ఫోకస్ అవుతోంది. ఒలంపిక్స్ కోసం భారత ప్రభుత్వం మొత్తం గతంలో ఎన్నడూలేనంతగా రూ. 417 కోట్లు వెచ్చించడం క్రీడారంగానికి మంచి ఊపునిచ్చింది.

### భారత బడ్జెట్ ఎంతంటే..

పారిస్ ఒలింపిక్స్కు సర్వం సిద్ధమైంది. పతకాల వేటకు భారత బృందం సిద్ధమైంది. ఈ ప్రతిష్టాత్మక క్రీడల్లో పతకం సాధించి సత్తా చాటాలని అథ్లెట్లు పట్టుదలతో ఉన్నారు. ఈ ఒలింపిక్స్లో భారత్ మొత్తం 16 ఈవెంట్లలో పాల్గొంటోంది. అయితే ఈ ఒలింపిక్స్కు అథ్లెట్లను సిద్ధం చేసేందుకు... వారికి శిక్షణ ఇచ్చేందుకు భారత క్రీడా మంత్రిత్వ శాఖ భారీగా ఖర్చు పెట్టింది.వాటి వివరాలపై ఓ లుక్కేద్దామా..?

### నీరజ్ చోప్రా

గత ఒలింపిక్స్లో వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకంతో మెరిసిన జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా..ఈ ఏడాది కూడా పతకంపై కన్నేశాడు. దీని కోసం నీరజ్ చోప్రా పాటియాల లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో పాటు... యూరప్లో శిక్షణ పొందాడు. నీరజ్పై కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ రూ. 5.72 కోట్లు ఖర్చు పెట్టింది. పారిస్లో నీరజ్ మరో స్వర్ణం కొల్లగొట్టేందుకు సిద్ధమయ్యాడు.

### మెన్స్ హాకీ జట్టు

టోక్యోలో కాంస్య పతకంతో 41 సంవత్సరాల ఒలింపిక్ పతక ఎదురుచూపులకు తెరదించిన భారత పురుషుల హాకీ జట్టు...ఈ విశ్వ క్రీడల్లోనూ పతకంపై కన్నేసింది. హాకీ జట్టు బెంగళూరులోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందారు. హాకీ జట్టుపై క్రీడా మంత్రిత్వ శాఖ రూ. 41.81 కోట్లు ఖర్చు పెట్టింది.

### సాత్విక్సాయిరాజ్ –చిరాగ్ శెట్టి

బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్ సాత్విక్సాయిరాజ్ – చిరాగ్ శెట్టి హైదరాబాద్లోని పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతూ స్వర్ణంపై కన్నేశారు. వీరు క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి రూ. 5.62 కోట్లు అందుకున్నారు.

### పీవీ సింధు

బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు రియో ఒలింపిక్స్ లో రజతం, టోక్యో 2020లో కాంస్యం సాధించింది. ఈసారి స్వర్ణంపై గురిపెట్టింది. బెంగళూరులోని ప్రకాష్ పదుకొనే బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతోంది. సింధు శిక్షణ కోసం క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి రూ. 3.13 కోట్లు అందుకుంది.

### మీరాబాయి చాను

టోక్యోలో రజతం గెలుచుకున్న మీరాబాయి చాను.. రూ. 2.74 కోట్లు అందుకుంది. పాటియాలాలోని సాయ్లో శిక్షణ పొందుతోంది.

### మను భాకర్

షూటింగ్ స్టార్ మను భాకర్ పారిస్లో పతకం తెస్తుందన్న అంచనాలు భారీగా ఉన్నాయి. క్రీడా మంత్రిత్వ శాఖ ఈ స్టార్ శిక్షణ కోసంరూ. 1.68 కోట్లు ఖర్చు పెట్టింది.

### రోహన్ బోపన్న

44 ఏళ్ల రోహన్ బోపన్న శిక్షణ కోసం క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి రూ. 1.56 కోట్లు అందుకున్నాడు.

### మనిక బత్రా

టేబుల్ టెన్నిస్లో అంచనాలు ఉన్న మనిక బత్రా క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి శిక్షణ కోసం రూ. 1.30 కోట్లు అందుకుంది.

### నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గోహైన్

నిఖత్ జరీన్కు రూ. 91.71 లక్షలు, లవ్లీనాకు రూ. 81.76 లక్షల రూపాయలను కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ శిక్షణ కోసం ఇచ్చింది.

### వినేష్ ఫోగట్

స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ శిక్షణ కోసం కేంద్రం రూ. 70.45 లక్షలు అందజేసింది.

### జట్లుగా కేటాయింపులు ఇలా...



| | |
|---|---|
| ఆర్చరీ జట్టు : రూ. 39.18 కోట్లు | రోయింగ్: రూ. 3.89 కోట్లు |
| అథ్లెటిక్స్: రూ. 96.08 కోట్లు | సెయిలింగ్: రూ. 3.78 కోట్లు |
| బ్యాడ్మింటన్: రూ 72.03 కోట్లు | షూటింగ్: రూ. 60.42 కోట్లు |
| బాక్సింగ్: రూ. 60.93 కోట్లు | స్విమ్మింగ్: రూ. 3.90 కోట్లు |
| ఈక్వెస్ట్రియన్: రూ. 95.42 లక్షలు | టేబుల్ టెన్నిస్: రూ. 12.92 కోట్లు |
| గోల్ఫ్: రూ. 1.74 కోట్లు | టెన్నిస్: రూ. 1.67 కోట్లు |
| హాకీ: రూ. 41.30 కోట్లు | వెయిట్ లిఫ్టింగ్: రూ. 27 కోట్లు |
| జూడో: రూ. 6.33 కోట్లు | రెజ్లింగ్: రూ. 37.80 కోట్లు |

### ఇంతకీ వారేం చేశారంటే..




వాడి పారేసిన షటిల్ కాక్స్ తో కాఫీ టేబుళ్లను తయారుచేశారు. అవి చూసేందుకు ఎంతో బాగున్నాయని, పక్షుల గుంపు ఒకచోట చేరినట్టు ఉందని అంటున్నారు. అలాగే పారాచ్యూట్ ల నుంచి రెగ్యులర్ గా వాడే బ్యాగ్ లు తయారుచేశారు. ఇక పారేసిన కూల్ డ్రింక్, బీరు బాటళ్లు, ఇతర సీసా మూతలతో కుర్చీలు తయారు చేశారు. వాబన్ కవర్లతో సోఫా సెట్లు చేసేశారు. ఇలా ఎన్నో వినూత్నంగా, సృజనాత్మకంగా తయారు చేయడం విశేషం. ఇక గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించడానికి వేస్ట్ ప్లాస్టిక్ తో 11వేల కుర్చీలను తయారు చేశారు.పడవల పోటీల కారణంగా అక్కడ సముద్రగడ్డికి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎందుకంటే ఇవి కార్బన్ డయాక్సైడ్ ను గ్రహించి పర్యావరణానికి హితవు చేస్తుంది. అందుకే దీన్ని కాపాడేందుకు గాల్లో తేలియాడే డ్రోన్ల వంటి సూచికలను ఏర్పాటు చేశారు.పారిస్ లో జులై నెలలో 80 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. వీటిని తట్టుకునేందుకు ఏసీల బదులు, పాదాల కింద పర్యావరణ హిత కూలింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. భూగర్భంలో కొన్ని మీటర్ల లోతు నుంచి చల్లదనం ప్రసరించేలా చేస్తున్నారు.





### పర్యావరణ హితంగా ఒలంపిక్స్




పారిస్ ఒలింపిక్స్ లో ఈసారి అన్నీ వినూత్నంగా జరుగుతున్నాయి. ఇన్ని వేలమంది ఒకేసారి పారిస్ కి వచ్చేసరికి భూమి మీద ఒత్తిడిపెరగడమే కాదు. పర్యావరణానికి కూడా చేటు కలుగుతుందని భావించిన నిర్వాహకులు వేస్టేజ్ ను కూడా వినియోగిస్తూ సరికొత్త ఆవిష్కరణలు చేస్తున్నారు. అంతేకాకుండా వృథాగా పడేసే వస్తువులతో ఏమేం చేయవచ్చునో ఒక ఎగ్జిబిషన్ గా కూడా పెడుతున్నారు. అలా పర్యావరణానికి హితం చేసేలా ప్రచారం కల్పిస్తున్నారు. ఒలింపిక్స్ లో 206 దేశాలు పాల్గొంటున్నాయి.ఈ వార్తలను కవర్ చేయడానికి అన్ని దేశాల నుంచి మీడియా ప్రతినిధులు వస్తారు. సోషల్ మీడియా ఎలాగూ ఉండనే ఉంది. పర్యావరణంపై ప్రపంచం అంతటికి ఒక అవేర్ నెస్ కల్పించడానికి ఇంతకన్నా మంచివేదిక ఏముంది? అనే ఆలోచనతో చేసిన ప్రయత్నానికి పారిస్ నిర్వాహకులు అభినందనలు అందుకుంటున్నారు.

### పారిస్ ఒలింపిక్స్లో ఎన్నో విశేషాలు

పారిస్ ఒలింపిక్స్కు ఎన్నో విశేషాలున్నాయి. సర్ఫింగ్ వంటి క్రీడలు సరికొత్త రికార్డులు సృష్టించాయి. ఇక ఆహారం విషయానికి వస్తే గ్రీన్ ఒలింపిక్స్ అనిపించుకొనేలా ఏర్పాట్లు చేశారు. క్రీడాకారులతోపాటు.. ప్రేక్షకుల కోసం ఏర్పాటు చేసిన భారీ ఏర్పాట్లు.. మరీ ముఖ్యంగా తొలిసారిగా కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే ఎన్నో పరికరాలతో చేసిన ఏర్పాట్లు.. ఇలాంటి ఎన్నో విశేషాలు ప్రపంచ వ్యాప్తంగా క్రీడాభిమానుల్లో ఉత్కంఠ రేపుతున్నాయి.

ఒలింపిక్స్లో క్రీడలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ విలేజ్, దాని చుట్టుపక్కలే నిర్వహిస్తారు. కానీ, ఈ సారి సర్ఫింగ్ పోటీలు పారిస్కు ఏకంగా 15,000 కిలోమీటర్ల దూరంలో జరగనున్నాయి. సర్ఫింగ్ క్రీడలను ఫ్రాన్స్ ఓవర్సీస్ టెరిటరీలోని తాహితీ వద్ద పసిఫిక్ సముద్రంలో నిర్వహించనున్నారు. ఆతిథ్య నగరానికి అత్యధిక దూరంలో ఏర్పాటు చేసిన వేదికగా ఇది రికార్డు సృష్టించింది. ఈ క్రీడలో పాల్గొనేందుకు ఆటగాళ్లు ప్రపంచంలో సగం దూరం ప్రయాణించాల్సి ఉంటుంది.ఈ సారి పారిస్ ఒలింపిక్స్లో స్త్రీ, పురుష సమానత్వం స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తంగా 10,500 మంది అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొననున్నారు. వీరిలో 5,250 మంది పురుషులు ఉండగా.. అంతే సంఖ్యలో మహిళా అథ్లెట్లు ఉండటం విశేషం.

ఒలింపిక్ చరిత్రలో సమానత్వం ఈ స్థాయిలో ఉండటం ఇదే తొలిసారి. అతిపెద్ద క్రీడా సంబరాల్లో స్త్రీ – పురుష క్రీడాకారులు సమాన సంఖ్యలో ఉండటం కూడా ఇప్పుడే. 2012లో లండన్ ఒలింపిక్స్తో పోలిస్తే వృక్షాధారిత ఆహార సరఫరాను రెట్టింపు చేశారు. ప్రేక్షకులు, వలంటీర్లు, కార్మికుల కోసం దీనిని అత్యధికంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. స్థానిక వ్యవసాయదారుల నుంచే 80 శాతం కొనుగోలు చేశారు.

అర్బన్ స్పోర్ట్స్ నిర్వహించే డే లా కాంకోర్డే వేదిక వద్ద పూర్తిగా శాకాహారమే లభిస్తుంది. మాంసాహారులు అత్యధికంగా ఉండే సమాజంలో పూర్తిగా శాకాహారం వడ్డించడం విశేషం.

డీజిల్ జనరేటర్ల వినియోగం పూర్తిగా నిలిపేశారు. ఈ సారి మైదానాలను పబ్లిక్ ఎలక్ట్రిక్ నెట్వర్క్తో అనుసంధానం చేశారు. అన్ని మైదానాలను కలిపేట్లు 60 కిలోమీటర్ల మేరకు సైక్లింగ్ నెట్వర్క్ ఏర్పాటు.

ఈ సారి ఒలింపిక్ మారథాన్ నిర్వహించే మార్గంలో ప్రజలు కూడా ఆ క్రీడ అనుభవం పొందవచ్చు. దానిని నిర్వహించే మార్గంలో ప్రజలను అదే రోజు పరుగుకు అనుమతించనున్నారు. దీనిలో 35,000 మంది అమెచ్యూర్ రన్నర్స్ పాల్గొననున్నారు.

ఒలింపిక్స్కు మూడుసార్లు ఆతిథ్యమిచ్చిన నగరంగా పారిస్ రికార్డుల్లోకి ఎక్కనుంది. దీనికంటే ముందు లండన్ ఈ రికార్డును సాధించింది.

పారిస్కు ఈ సారి 1.5 కోట్ల మంది అతిథులు వస్తారని అంచనా. దీంతో వారి




సౌకర్యార్థం నగర ప్రజారవాణా విభాగం ఆర్ఏటీపీ మొత్తం 3,000 మంది దుబాసీలను సిద్ధం చేసింది. వీరికి సాయంగా కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే పరికరాలను కూడా అందించింది. 16 భాషల్లో అతిథులకు వీరు మార్గదర్శనం చేయనున్నారు.



# యువరాజ్ సింగే నా హీరో : అభిషేక్ శర్మ

టీమిండియా రైజింగ్ స్టార్ అభిషేక్ శర్మ.. తన ఆరాధ్య క్రికెటర్ ఎవరో చెప్పాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్లో భారత్ విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించిన యురాజ్ సింగే తన ఆరాధ్య దైవమని అభిషేక్ శర్మ తెలిపాడు. 2007 టీ20 ప్రపంచకప్లో స్టువర్ట్ బ్రాడ్ బౌలింగ్లో యువరాజ్ సింగ్ కొట్టిన 6 బంతుల్లో 6 సిక్సను చూసి తాను క్రికెటర్ కావాలని నిర్ణయించుకున్నానని అభిషేక్ శర్మ గుర్తు చేసుకున్నాడు. తన అభిమాన ఆటగాడి మార్గదర్శకంలోనే తాను ప్రొఫెషనల్ క్రికెటర్గా ఎదగడం సంతోషంగా ఉందని చెప్పాడు. జింబాబ్వే పర్యటనతో అంతర్జాతీయ టీ20ల్లోకి అడుగుపెట్టిన అభిషేక్ శర్మ.. రెండో మ్యాచ్లోనే విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ఈ సిరీస్లో బ్యాట్తో కాకుండా బౌలింగ్లోనూ సత్తా చాటి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. అభిషేక్ శర్మ మెరుగైన ప్రదర్శన చేసినా.. సీనియర్ల రీఎంట్రీతో శ్రీలంక పర్యటనకు ఎంపికచేయలేదు.

తాజాగా ఓ యూట్యూబ్ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభిషేక్ శర్మ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నేను రంజీ క్రికెట్లోకి అరంగేట్రం చేసినప్పుడు తొలిసారి యువరాజ్ సింగ్ను కలిసాను. అప్పుడు నా వయసు 16 ఏళ్లు. అది యువరాజ్ సింగ్కు కమ్బ్యాక్ సీజన్. అతను ఆ సీజన్లో 800-900 రన్స్ చేశాడు. అప్పటికే అతను నా ఆరాధ్య క్రికెటర్. 2007 టీ20 ప్రపంచకప్ విజయంతోనే యువరాజ్ సింగ్ను నేను ఆరాధించడం మొదలుపెట్టాను. ఆ టోర్నీలో యువరాజ్ సింగ్ ఆటను చూసి అతనిలా బ్యాటింగ్, బౌలింగ్తో పాటు ఫీల్డింగ్ చేయాలని అనుకునేవాడిని. అతను నన్ను తీవ్రంగా ప్రభావితం చేశాడు. దాంతో డ్రెస్సింగ్ రూమ్లో యువరాజ్ సింగ్ వైపు అలానే చూస్తూండేవాడిని.'అని అభిషేక్ శర్మ గుర్తు చేసుకున్నాడు. భారత్ గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ టోర్నీల్లో అభిషేక్ శర్మనే ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. 2019లో రిటైర్మెంట్ ప్రకటించిన యువరాజ్ సింగ్... ఆ తర్వాత పంజాబ్లోని కొంతమంది కుర్రాళ్లకు మెంటార్గా వ్యవహరించాడు.



# షెఫాలీ వర్మ ఊచకోత..

## నేపాల్కు భారీ లక్ష్యం

షెఫాలీ వర్మ (81; 48 బంతుల్లో, 12 ఫోర్లు, 1 సిక్సర్) విధ్వంసం సృష్టించడంతో నేపాల్కు భారత్ 179 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. మహిళల ఆసియా కప్లో భాగంగా ఇవాళ నేపాల్తో జరుగుతున్న గ్రూప్ మ్యాచ్లో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 178 పరుగులు చేసింది. హేమలత (47; 42 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్) రాణించింది. అయితే శుభారంభానికి తగ్గట్లుగా ఇన్నింగ్స్ను భారత్ గొప్పగా ముగించలేకపోయింది. ఓపెనర్లు షెఫాలీ, హేమలత తొలి వికెట్కు శతక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. 14 ఓవర్లో వీరిద్దరు 122 పరుగులు చేశారు. ఆది నుంచే షెఫాలీ దూకుడుగా ఆడగా, హేమలత నిలకడగా ఆడింది. తొలి ఓవర్ నుంచే షెఫాలీ బౌండరీ మోత మోగించింది. దీంతో భారత్ పవర్ప్లేలో 50 పరుగులు చేసింది. కాగా, పవర్ప్లే అనంతరం హేమలత కూడా గేర్ మార్చడంతో పరుగులు పోటెత్తాయి. 11 ఓవర్లకే టీమిండియా 100 పరుగుల మార్కు అందుకుంది. ఈ క్రమంలో షెఫాలీ 26 బంతుల్లో అర్ధశతకం సాధించింది. అయితే వేగంగా పరుగులు సాధించే ప్రయత్నంలో హేమలత పెవిలియన్కు చేరింది. కాసేపటికే షెఫాలీ కూడా వెనుదిరిగింది. వన్డౌన్లో వచ్చిన సంజన (10; 12 బంతుల్లో, 1 ఫోర్) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయింది. దీంతో స్కోరు వేగం తగ్గింది. అయితే ఆఖర్లో జెమీమా రోడ్రిగ్స్ (28 నాటౌట్; 15 బంతుల్లో, 5 ఫోర్లు) చెలరేగింది. బౌండరీలతో విరుచుకుపడి నేపాల్ ముంగిట కొండంత లక్ష్యాన్ని నిర్దేశించింది. నేపాల్ బౌలర్లలో సీతా రంగా రెండు వికెట్లు, కబితా జోషి ఒక వికెట్ తీశారు.




# సెమీఫైనల్లో భారత్-పాకిస్థాన్




దంబుల్లా వేదికగా మంగళవారం నేపాల్తో జరిగిన మ్యాచ్లో భారత జట్టు ఆల్రౌండ్ షోతో సత్తా చాటింది. 82 పరుగుల తేడాతో ఘనంగా నెగ్గింది. ఈ విజయంతో మహిళల ఆసియాకప్ సెమీఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. గ్రూప్-ఏలో భారత్తో పాటు పాకిస్థాన్ కూడా సెమీస్కు చేరింది. గ్రూప్-ఏలో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన టీమిండియా గ్రూప్-బీలో రెండో స్థానంలో నిలిచే జట్టుతో సెమీస్లో తలపడుతుంది. బంగ్లాదేశ్ లేదా థాయిలాండ్తో డిఫెండింగ్ ఛాంపియన్ ఇండియా పోటీపడే అవకాశాలు ఉన్నాయి. కాగా, మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లకు 178 పరుగులు చేసింది. షెఫాలీ వర్మ (81; 48 బంతుల్లో, 12 ఫోర్లు, 1 సిక్సర్) విధ్వంసం సృష్టించింది. హేమలత (47; 42 బంతుల్లో, 5 ఫోర్లు, 1 సిక్సర్) రాణించింది. ఓపెనర్లు షెఫాలీ, హేమలత తొలి వికెట్కు శతక భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. 14 ఓవర్లో వీరిద్దరు 122 పరుగులు చేశారు. ఆది నుంచే షెఫాలీ దూకుడుగా ఆడగా, హేమలత నిలకడగా ఆడింది. దీంతో భారత్ పవర్ప్లేలో 50 పరుగులు చేసింది. కాగా, పవర్ప్లే అనంతరం హేమలత కూడా గేర్ మార్చడంతో పరుగులు పోటెత్తాయి. 11 ఓవర్లకే టీమిండియా 100 పరుగుల మార్కు అందుకుంది. ఈ క్రమంలో షెఫాలీ 26 బంతుల్లో అర్ధశతకం సాధించింది. అయితే వేగంగా పరుగులు సాధించే ప్రయత్నంలో హేమలత పెవిలియన్కు చేరింది. కాసేపటికే షెపాలీ కూడా వెనుదిరిగింది. వన్డౌన్లో వచ్చిన సంజన (10; 12 బంతుల్లో, 1 ఫోర్) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయింది. దీంతో స్కోరు వేగం తగ్గింది. అయితే ఆఖర్లో జెమీమా రోడ్రిగ్స్ (28 నాటౌట్; 15 బంతుల్లో, 5 ఫోర్లు) చెలరేగింది. నేపాల్ బౌలర్లలో సీతా రంగా రెండు వికెట్లు, కబితా జోషి ఒక వికెట్ తీశారు. అనంతరం ఛేదనలో నేపాల్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 96 పరుగులకే పరిమితమైంది. సీతా రాణా (18; 22 బంతుల్లో, 3 ఫోర్లు) టాప్ స్కోరర్. టీమిండియా బౌలర్లలో దీప్తి శర్మ మూడు వికెట్లు, రాధా యాదవ్, అరుంధతి రెడ్డి తలో రెండు వికెట్లు తీశారు. ఛేజింగ్లో నేపాల్ ఆది నుంచే వికెట్లు కోల్పోయింది. ఏ దశలోనూ పోరాట పటిమ చూపించలేకపోయింది. మూడో వికెట్కు ఇందు (14; 18 బంతుల్లో, 2 ఫోర్లు)తో కలిసి సీతా నెలకొల్పిన 22 పరుగుల భాగస్వామ్యమే అత్యధికం. కాగా, శుక్రవారం భారత్ సెమీఫైనల్ మ్యాచ్ ఆడనుంది.

# ఆర్సిబిలోకి రోహిత్ శర్మ?



ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలం నేపథ్యంలో ఫ్రాంచైజీలు సంచలన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రిటెన్షన్ ప్రక్రియలో నాలుగు నుంచి ఐదుగురు ఆటగాళ్లనే అంటిపెట్టుకునే అవకాశం ఉండటంతో జట్లన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. తన ఐపీఎల్ టీమ్ ముంబై ఇండియన్స్ను వీడనున్నాడని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఐదు సార్లు ఛాంపియన్గా నిలబెట్టిన తనను తప్పించి హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలను కట్టబెట్టడంపై రోహిత్ అసంతృప్తిగా ఉన్నాడు. ఐపీఎల్ 2024 సీజన్ సందర్భంగా ఈ విషయం స్పష్టమైంది. కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్తో ముంబై ఇండియన్స్ గురించి రోహిత్ శర్మ చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియా వేదికగా వైరల్ అయ్యాయి.

**రోహిత్ గుడ్బై..** ముంబై ఇండియన్స్ జట్టుతో తన ప్రయాణం ముగిసిందని అభిషేక్తో రోహిత్ అన్నాడు. అప్పట్లో ఈ వీడియో సోషల్ మీడియా వేదికగా దుమారం రేపింది. బ్రాడ్కాస్టర్పై రోహిత్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రాలు కూడా ముంబై ఇండియన్స్ రిటెన్షన్కు ఒప్పుకోవడం లేదని తెలుస్తోంది. ఇతర జట్ల కెప్టెన్సీ ఆఫర్స్ నేపథ్యంలోనే ఈ ముగ్గురు స్టార్ ఆటగాళ్లు ముంబై ఇండియన్స్ను వీడనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రోహిత్ శర్మకు ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ నుంచి కెప్టెన్సీ ఆఫర్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) జట్టులోకి కూడా రోహిత్ శర్మ వెళ్లే అవకాశం లేకపోలేదు.

**ఆర్సీబీ హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్..** టీమిండియా హెడ్ కోచ్గా వీడ్కోలు పలికిన రాహుల్ ద్రవిడ్.. ఆర్సీబీ హెడ్ కోచ్గా బాధ్యతలు స్వీకరించనున్నాడని ఆ జట్టు వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే రాహుల్ ద్రవిడ్తో ఆర్సీబీ మేనేజ్మెంట్ సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ద్రవిడ్ కూడా తన సొంత రాష్ట్రానికి చెందిన ఆర్సీబీకి కోచ్గా లేదా మెంటార్గా పని చేసేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్గా ఎంపికైతే.. రోహిత్ శర్మను ఆర్సీబీలోకి తీసుకొస్తాడని ఆ జట్టు ఫ్యాన్స్ భావిస్తున్నారు. రోహిత్ శర్మ సారథ్యంలో ఆర్సీబీ.. ఐపీఎల్ టైటిల్ కలను నెరవేర్చుకుంటుందని కామెంట్ చేస్తున్నారు. అండర్ 19 టీమ్ కోచ్గా, ఎన్సీఏ డైరెక్టర్గా.. టీమిండియా హెడ్ కోచ్గా అపారమైన అనుభవం ఉన్న రాహుల్ ద్రవిడ్ కోసం ఫ్రాంచైజీలు పోటీపడుతున్నాయి. ఆయనకు భారీ ఆఫర్స్ ప్రకటిస్తున్నాయి. గతంలో ఆర్సీబీ, రాజస్థాన్ రాయల్స్కు ఆడిన ద్రవిడ్.. ఐపీఎల్కు వీడ్కోలు పలికిన అనంతరం రాజస్థాన్ రాయల్స్ మెంటార్గా పనిచేశాడు. మరోసారి ఆ జట్టు బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనా రోహిత్, కోహ్లీ కలిసి ఆర్సీబీకి ఆడితే అంతకు మించిన అనందం మరొకటి ఉండదని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు.

# బరిలో 61 ఏళ్ల బామ్మ



పారిస్ ఒలింపిక్స్ 2024లో 61 ఏళ్ల బామ్మ పోటీపడుతోంది. ఆమె వయసు వాళ్లు ఎప్పుడో ఆటను వదిలేసి విశ్రాంతి తీసుకుంటున్నారు. కొంతమంది కోచ్లుగా మారి యువ ప్లేయర్లను తయారు చేస్తున్నారు. కానీ ఆ 61 ఏళ్ల బామ్మ మాత్రం పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలిచి యువతరంతో పోటీపడుతోంది. ఆ బామ్మే జిల్ ఇర్వింగ్.. 'బామ్మ ఆట బంగారు బాట'అన్నట్లు పసిడి పతకమే లక్ష్యంగా పారిస్ ఒలింపిక్స్ బరిలో నిలిచింది. కెనడాకు చెందిన జిల్ ఇర్వింగ్.. 61 ఏళ్ల వయసులో అత్యంత కష్టమైన ఈక్వెస్ట్రియన్లో పోటీ పడుతోంది. ఆరు పదుల వయసు ధాటినా గుర్రాల స్వారీ ఆటలో పోటీ పడుతూ యువతరానికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈక్వెస్ట్రియన్ టీమ్ విభాగంలో ఈ బామ్మ పోటీపడుతోంది. పారిస్ ఒలింపిక్స్ 2024లో పోటీపడుతున్న అత్యంత పెద్ద వయస్కురాలిగా జిల్ ఇర్వింగ్ రికార్డ్ సాధించింది. అయితే ఒలింపిక్స్కు ఆమె అర్హత సాధించడం ఇదే తొలిసారి కావడం విశేషం. గుర్రాల స్వారీ అంటే జిల్ ఇర్వింగ్కు చాలా ఇష్టం. దాంతో ఆమె 2008లో ప్రొఫెషనల్ ఈక్వెస్ట్రియన్ ప్లేయర్గా మారింది. 2019 పాన్ అమెరికా క్రీడల్లో కెనడా ఈక్వెస్ట్రియన్ టీమ్ స్వర్ణం సాధించడంలో జిల్ ఇర్వింగ్ కీలక పాత్ర పోషించింది. టోక్యో ఒలింపిక్స్కు అర్హత సాధించినా.. చివరి నిమిషంలో పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఆమె ఆడే గుర్రానికి వయోభారం కారణంగా తప్పుకోవాల్సి వచ్చింది. కానీ నిరుత్సాహానికి గురికాకుండా మరింత కష్టపడి పారిస్ ఒలింపిక్స్కు అర్హత సాధించింది. చైనా స్కేటింగ్ బోర్డ్ ప్లేయర్ జెంగ్ పారిస్ బరిలో నిలిచిన అత్యంత పిన్నవయస్కురాలిగా రికార్డు సాధించింది. 11 ఏళ్ల 11 నెలల వయసులో జెంగ్ పారిస్ ఒలింపిక్స్ ఆడుతోంది.

# భారత ఆటగాళ్లకు గంభీర్ కీలక ఆదేశం



శ్రీలంక పర్యటనకు వెళ్లిన టీమిండియా తొలి ప్రాక్టీస్ సెషన్లో పాల్గొంది. నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో మంగళవారం ఈ ప్రాక్టీస్ సెషన్ జరిగింది. ఈ పర్యటనతో గౌతమ్ గంభీర్ కోచ్గా బాధ్యతలు స్వీకరిస్తుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. కోచ్గా గంభీర్ ఏం చేయబోతున్నాడు? ఆటగాళ్లను ఎలా ట్రీట్ చేస్తున్నాడు? అనే ప్రశ్నలు అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ పర్యటనలో భాగంగా టీమిండియా.. ఆతిథ్య శ్రీలంకతో మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్లు ఆడనుంది. ముందుగా టీ20 సిరీస్ జరగనుండగా జులై 27న పల్లెకెలె వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్ కోసం భారత టీ20 ఆటగాళ్లంతా నెట్స్లో చెమటోడ్చారు. అయితే భారత బ్యాటర్లకు గౌతమ్ గంభీర్ కీలక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. టీ20 ఫార్మాట్లో ప్రతీ బ్యాటర్ దూకుడుగానే ఆడాలని, ఎవరు కూడా యాంకర్ రోల్ పోషించవద్దని గంభీర్ సూచించినట్లు అక్కడికి వెళ్లిన మీడియా ప్రతినిధులు పేర్కొన్నారు. బ్యాటర్లంతా ట్యాక్లింగ్ చేయడమే మర్చిపోవాలని సూచించినట్లు తెలుస్తోంది. టీ20ల్లో మాజీ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, రోహిత్ శర్మ అనుసరించిన దూకుడు మంత్రాన్నే కొనసాగించాలని గంభీర్.. ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పినట్లు సమాచారం. గంభీర్ తాజా నిర్ణయం బిగ్ హిట్టర్స్ అయిన యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివమ్ దూబే, సంజూ శాంసన్లను సంతోషపరుస్తుండగా.. నిదానంగా ఆడే వైస్ కెప్టెన్ను శుభ్మన్ గిల్ను కలవరపరుస్తోంది. శుభ్మన్ గిల్ కాస్త నిదానంగా ఆడుతాడు. ఎలాంటి ర్యాంప్ షాట్స్ కాకుండా టెస్ట్ బుక్ షాట్స్ ఆడుతూ ఉంటాడు. దూకుడుగా ఆడే సామర్థ్యం ఉన్నా.. క్రీజులో సెట్ అయ్యేందుకు టైమ్ తీసుకుంటాడు. అలాంటి శుభ్మన్ గిల్ గంభీర్ ఆదేశాలతో తన సహజశైలికి విరుద్ధంగా ఆడబోయి ఇబ్బందులు ఎదుర్కొంటాడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ప్రాక్టీస్ సెషన్లో గంభీర్.. ప్రతీ ఆటగాడితో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. బీసీసీఐతో పాటు అధికారిక బ్రాడ్కాస్టర్ సోనీ స్పోర్ట్స్ విడుదల చేసిన వీడియోలను చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థమవుతోంది. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా ఆటగాళ్లను ఉద్దేశించి ప్రత్యేకంగా మాట్లాడటం... బీసీసీఐ షేర్ చేసిన వీడియోలో కనిపించింది.

### టేబుల్ టెన్నిస్లో తెలంగాణ అమ్మాయి

# శ్రీజ పతకం సాధించేనా?



పారిస్ ఒలింపిక్స్ 2024కు రంగం సిద్ధమైంది. మరో 24 గంటల్లో అనధికారికంగా.. 48 గంటల్లో అధికారికంగా ఈ మెగా ఈవెంట్కు తెరలేవనుంది. ఇప్పటికే ఆయా దేశాల అథ్లెట్లు పారిస్ చేరి అక్కడి పరిస్థితులకు అలవాటు ప్రయత్నం చేస్తున్నారు. భారత అథ్లెట్లు సైతం పారిస్లో అడుగుపెట్టి ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. టేబుల్ టెన్నిస్ క్రీడలో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ భారీ అంచనాలతో బరిలోకి దిగుతోంది. సాధారణంగా టేబుల్ టెన్నిస్.. మనకు సంబంధం లేని ఆటలా అనిపిస్తోంది. ఎందుకంటే చైనా, జపాన్, కొరియా వంటి దేశాలే పతకాలన్నీ గెలుస్తాయి. కానీ ఈసారి భారత టేబుల్ టెన్నిస్ ఆటగాళ్లు పతకాలపై ఆశలు రేపుతున్నారు.

**శ్రీజపైనే ఆశలు..** మహిళల సింగిల్స్లో హైదరాబాద్ అమ్మాయి ఆకుల శ్రీజతో పాటు స్టార్ ప్లేయర్ మనిక బత్రా బరిలోకి దిగుతుండగా.. పురుషుల విభాగంలో శరత్ కమల్ పోటీ పడుతున్నాడు. మనిక బత్రా, శరత్ కమల్ కంటే తెలుగమ్మాయి ఆకుల శ్రీజ వరుస విజయాలతో జోరు మీదుంది. 2022 కామన్వెల్త్ గేమ్స్లో శరత్ కమల్తో కలిసి మిక్స్డ డబుల్స్లో స్వర్ణం గెలిచిన శ్రీజ.. ఈ ఏడాది డబ్ల్యూటీటీ ఫీడర్ కార్పస్ టోర్నీ.. డబ్ల్యూటీటీ కంటెండర్ టైటిళ్లు సాధించింది. వరల్డ్ టీమ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలోనూ ప్రపంచ నెంబర్ 2 ర్యాంకర్ను ఓడించింది. కెరీర్లో తొలిసారి ఒలింపిక్స్ అర్హత సాధించిన ఆకుల శ్రీజ.. పతకాన్ని అందుకోవాలని ఉవ్విళ్లూరుతోంది.

**మనిక బత్రా.. ఈసారైనా..!** మరోవైపు టోక్యో ఒలింపిక్స్లో నిరాశపరిచిన మనిక బత్రా.. ఈ సారైనా సత్తా చాటాలనే లక్ష్యంతో ఉంది. 2022 ఆసియాకప్, ఆసియా క్రీడల్లో కాంస్యాలు సాధించింది. మహిళల విభాగంలో మూడో ప్లేయర్గా అర్చన కామత్ అర్హత సాధించింది. అయితే ఈమెపై పెద్దగా అంచనాలు లేవు.

**41 ఏళ్ల శరత్...** కెరీర్లో ఐదోసారి ఒలింపిక్స్ బరిలోకి దిగుతున్న 41 ఏళ్ల శరత్ కమల్.. మెడల్ సాధించి తన కెరీర్ను ఘనంగా ముగించాలనే పట్టుదలతో ఉన్నాడు. అతని అపారమైన అనుభవం యువ ప్లేయర్లకు ఉపయోగపడనుంది. గత మూడేళ్లుగా నిలకడగా రాణిస్తున్న శరత్ ఈసారి పతకం సాధించేలా కనిపిస్తున్నాడు. పురుషుల సింగిల్స్లో శరత్ కమల్తో పాటు హర్మీత్ దేశాయ్, మానవ్ ధక్కర్ బరిలోకి దిగనుండగా... రిజర్వ్ ఆటగాడిగా సత్యన్ పారస్ వెళ్లనున్నాడు.

# కుటుంబాన్ని వదిలి ఉండలేకనే హెడ్ కోచ్ పదవిపై ఆసక్తి చూపలేదు



కుటుంబాన్ని వదిలి ఉండలేకనే టీమిండియా హెడ్ కోచ్ పదవికి దరఖాస్తు చేసుకోలేదని మాజీ పేసర్, గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా అన్నాడు. తన పిల్లలు చాలా చిన్నవారని, వారిని వదిలి టీమిండియాతో సుదీర్ఘ కాలం పనిచేయలేనని చెప్పాడు. గౌతమ్ గంభీర్కు కూడా చిన్న పిల్లలు ఉన్నారని, కానీ అతని ఆలోచనలు భిన్నంగా ఉంటాయని తెలిపాడు. టీ20 ప్రపంచకప్ 2024తో హెడ్ కోచ్గా రాహుల్ ద్రవిడ్ పదవి కాలం ముగియగా.. గౌతమ్ గంభీర్ను కొత్త కోచ్గా బీసీసీఐ నియమించింది. వాస్తవానికి ద్రవిడ్ వారసుడిగా ఆశిష్ నెహ్రా.. టీమిండియా హెడ్ కోచ్గా బాధ్యతలు చేపడుతాడని జోరుగా ప్రచారం జరిగింది. ఐపీఎల్ 2022 సీజన్లో గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్గా ఆ జట్టును ఛాంపియన్గా నిలబెట్టడంతో పాటు ఐపీఎల్ 2023లో రన్నరప్గా నిలపడంతో ఆశిష్ నెహ్రా పేరు తెరపైకి వచ్చింది. టీ20 ప్రపంచకప్ 2024 ముందే నెహ్రాకు హెడ్ కోచ్ బాధ్యతలు ఇవ్వాలనే డిమాండ్ వ్యక్తమైంది. గంభీర్ నియామకం ముందు కూడా బీసీసీఐ.. నెహ్రాను సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో హెడ్ కోచ్ బాధ్యతలను చేపట్టేందుకు తాను సిద్ధంగా లేనని నెహ్రా తెలిపాడు. ఓ చానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

**నాకు ఆసక్తి లేదు..** 'టీమిండియా హెడ్ కోచ్ పదవి గురించి నేను ఏ రోజు ఆలోచించలేదు. నా పిల్లలు చాలా చిన్నవారు. గౌతమ్ గంభీర్ పిల్లలు కూడా చిన్నవారే. కానీ అతని ఆలోచనలు భిన్నం. ప్రతీ ఒక్కరికి భిన్నమైన ఆలోచనలు ఉంటాయి. అందుకే నా ప్రస్తుత బాధ్యతలతోనే నేను సంతోషంగా ఉన్నాను. కుటుంబానికి దూరంగా 9 నెలల పాటు జట్టుతో ప్రయాణం చేసే మూడ్ నాకు లేదు.

**కెప్టెన్సీ మార్పు సహజమే..** హార్దిక్ పాండ్యాను కెప్టెన్సీ నుంచి తప్పించడం ఆశ్చర్యం కలిగించలేదు. క్రికెట్లో ఇలాంటివి సహజమే. కోత్ కోచ్ వచ్చినప్పుడు వారి ప్రణాళికలు, ఆలోచనలకు తగ్గట్లు జట్టులో మార్పులు చేస్తుంటారు.అయితే ఈ విషయాన్ని గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ హార్దిక్ పాండ్యాకు వివరించారని భావిస్తున్నా. పరిమిత ఓవర్లలో క్రికెట్లో హార్దిక్ పాండ్యా చాలా కీలకమైన ఆటగాడు. అతను జట్టులో ఉంటే ఇంపాక్ట్ ప్లేయర్ అందుబాటులో ఉన్నట్లే. జట్టుకు మంచి సమతూకం వస్తుంది.'అని ఆశీష్ నెహ్రా చెప్పుకొచ్చాడు. గంభీర్, కోహ్లీ మధ్య ఉన్న పాతగొడవలు టీమిండియాకు సమస్యగా మారవని ఆశిష నెహ్రా అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం ఇద్దరి మధ్య మంచి సంబంధాలే ఉన్నాయని చెప్పాడు. గంభీర్, కోహ్లీ ఇద్దరూ ఆట పట్ల అంకిత భావంతో ఉంటారని, డ్రెస్సింగ్ రూమ్లో ఉన్నప్పుడు జట్టు కోసం ఒక్కటవుతారని నెహ్రా స్పష్టం చేశాడు. కోహ్లీ, గంభీర్ ఇద్దరూ ఉద్వేగభరితమైన వ్యక్తులని.. ఇద్దరూ జట్టు కోసం ఆడినప్పుడల్లా ప్రత్యర్థి జట్టును ఇబ్బంది పెట్టేవారని గుర్తు చేసుకున్నాడు. డ్రెస్సింగ్ రూమ్లో కలిసి ఉన్నప్పుడు జట్టు కోసం ఐక్యంగా ఉంటారని తెలిపాడు గంభీర్ ఎప్పుడూ ముక్తసరిగా ఉంటాడని, తన మనసులోని మాటను మాత్రమే వింటాడని నెహ్రా చెప్పుకొచ్చాడు.

# పాకిస్థాన్కు బిగ్ షాక్..

## హైబ్రిడ్ మోడల్కే ఐసీసీ సై!

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)కి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) షాకిచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ 2025 టోర్నీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించేందుకు ఐసీసీ సిద్ధమవుతున్నట్లు సమాచారం. 8 దేశాలు పాల్గొనే ఈ టోర్నీని ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9వ తేదీ వరకు నిర్వహించాలని పీసీబీ భావించింది. ఈ మేరకు డ్రాఫ్ట్ షెడ్యూల్ను ఐసీసీకి అందజేసింది. అయితే పాకిస్థాన్తో సత్సంబంధాలు లేకపోవడంతో ఆ దేశంలో పర్యటించేందుకు భారత్ నిరాకరించింది. తమ మ్యాచ్లను తటస్థ వేదికల్లో నిర్వహించాలని, దుబాయ్ లేదా శ్రీలంక వేదికగా జరపాలని ఐసీసీని బీసీసీఐ కోరినట్లు వార్తలు వచ్చాయి. ఆసియా కప్ 2023ను కూడా పీసీబీ.. హైబ్రిడ్ మోడల్లోనే నిర్వహించింది. శ్రీలంక వేదికగా భారత్ మ్యాచ్లను జరిపింది. అయితే ఈ పద్ధతిన టోర్నీ నిర్వహిస్తే తమకు తీవ్ర నష్టం జరుగుతుందని, భారత్ మ్యాచ్లన్నీ లాహోర్లోనీ గడాఫీ స్టేడియంలో నిర్వహిస్తామని ఐసీసీకి సూచించింది. ఒకవేళ భారత్ సెమీస్, ఫైనల్ చేరినా ఆ స్టేడియంలోనే మ్యాచ్లు ఉంటాయని స్పష్టం చేసింది. ఆ దేశ మాజీ ఆటగాళ్లు కూడా పాకిస్థాన్కు రావాలని స్పెషల్ రిక్వెస్ట్ చేస్తున్నారు. టీమిండియా.. పాకిస్థాన్ వెళ్లేందుకు బీసీసీఐ సుముఖత వ్యక్తం చేసినా.. భారత ప్రభుత్వం అనుమతివ్వాల్సి ఉంది. ఈ క్రమంలోనే భారత్.. పాక్ వచ్చే బాధ్యతను పీసీబీ ఐసీసీకి అప్పగించింది. ఇటీవల కొలంబోలో జరిగిన ఐసీసీ వార్షిక సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన డ్రాఫ్ట్ బడ్జెట్, షెడ్యూల్ను పీసీబీ.. ఐసీసీకి అందజేసింది.

# సూర్య సినిమా

## డబుల్ ఇస్మార్ట్ డబ్బింగ్ కంప్లీట్ చేసిన సంజయ్ దత్

ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ఫస్ట్ టైం తెలుగులో ఫుల్ లెంత్ రోల్ పోషిస్తున్నారు. సంజయ్ దత్ తన వాయిస్‌ని అందించడం ద్వారా అతని క్యారెక్టర్, మూవీకి పవర్ ఇచ్చారు. సంజయ్ దత్ తన పాత్రకు హిందీలో డబ్బింగ్ చెప్పారు. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి



కావస్తుండగా, ప్రమోషనల్ యాక్టివి టీస్ కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా మాస్ నుంచి వచ్చిన అద్భుతమైన రెస్పాన్స్‌తో రెండు పాటలు, టీజర్ భారీ అంచనాలు నెలకొల్పాయి. ఈ సినిమాలో మాస్, యాక్షన్, డ్రామా, ఎంటర్‌టైన్‌మెంట్ డబుల్ డోస్ ఉంటుంది. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో రామ్ సరసన కావ్య థాపర్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం సమకూర్చారు. సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ అందించారు. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్యరెడ్డి ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా మొత్తం ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు.

## "ధూం ధాం" థర్డ్ సింగిల్

చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "ధూం ధాం". సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. "ధూం ధాం" సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శ కుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్ ప్లే అందిస్తున్నారు. ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "ధూం ధాం" సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ సక్సెస్ ఫుల్ గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన 'మల్లెపూల టాక్సీ..', 'మాయా సుందరి..' పాటలు పాట ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ రోజు థర్డ్ సింగిల్ 'టమాటో బుగ్గల పిల్ల..' లిరికల్ సాంగ్ విడుదల చేశారు. ఈ పాటకు సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా..గోపీ సుందర్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. శ్రీకృష్ణ, గీతా మాధురి ఆకట్టుకునేలా పాడారు. 'ఎట్టెట్ట గున్నా నువ్వు భళ్లేగుంటావే...ఏ మాయో చేసి నన్ను గిల్లేస్తుంటావే..బంగారం గానీ తిన్నావా నువ్వు బబ్లీగా ముద్దొస్తుంటావే..బంగాళాఖాతం చెల్లెల్లా నన్ను అందంతో ముంచెస్తుంటావే.. టమాటో బుగ్గల పిల్ల..' అంటూ సాగుతుందీ పాట. కలర్ ఫుల్ డ్యూయెట్ గా 'టమాటో బుగ్గల పిల్ల..' పాటను రూపొందించారు.



## ఆగస్టు 22న 'ఇంద్ర' రీ-రిలీజ్

అశ్వనీ దత్ వైజయంతి మూవీస్ 50 గోల్డెన్ ఇయర్స్ ని సెలబ్రేట్ చేస్తూ, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్ట్ 22న బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'ఇంద్ర' గ్రాండ్ రీ-రిలీజ్ కానుంది. బి గోపాల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విడుదలై 22 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇంద్ర 2002లో జూలై 24న విడుదలై ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. అంతేకాదు అత్యధిక వసూళ్లు సాధించిన సౌత్ ఇండియన్ సినిమాగా నిలిచింది. ఇంద్ర చిత్రం మూడు నంది అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ సౌత్ అవార్డులను గెలుచుకుంది. చిరంజీవి ఉత్తమ నటుడిగా నంది అవార్డు, తెలుగు ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు రెండింటినీ గెలుచుకున్నారు. చిరంజీవితో వైజయంతీ మూవీస్ అనేక బ్లాక్‌బస్టర్‌లను అందించింది. ఇంద్ర బ్యానర్‌కు మోస్ట్ మెమరబుల్ మూవీ. ఈ చిత్రానికి విఎస్ఆర్ స్వామి సినిమాటోగ్రఫీ అందించగా, మణి శర్మ చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌ను అందించారు. ఈ సినిమాలో చిరంజీవి సరసన ఆర్తీ అగర్వాల్, సోనాలి బింద్రే హీరోయిన్లుగా నటించారు.





## కుర్ర హీరోతో నయన్ రొమాన్స్

లేడీ సూపర్ స్టార్ వరుసపెట్టి ఉమెన్ సెంట్రిక్ చిత్రాలకు సైన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. కథ నచ్చితే చాలు అనుభవంతో పనిలేదంటూ అమ్మడు ముందుకెళ్లిపోతుంది. ఇప్పటికే నాలుగైదు సినిమాలు లైన్ లో పెట్టింది. అందులో విష్ణు ఎడ్విన్ అనే కొత్త కుర్రాడు డైరెక్ట్ చేసే సినిమా ఒకటి. ఇందులో నయనతార ఏకంగా తనకన్నా ఐదేళ్లు చిన్న వాడైన నటుడి తోనే రొమాన్స్ కి రెడీ అయింది. స్టోరీ డిమాండ్ మేరకు నటించాల్సి రావడంతో నయన్ మరో మాట లేకుండా డైరెక్టర్ కి ఓకే చెప్పింది. ఆ నటుడు కవిన్ రాజు. ఇతడు ఇప్పటికే నాలుగైదు సినిమాలు చేసాడు. కంటెంస్ట్‌గానూ ఫేమస్ అయ్యాడు. ఎడ్విన్ రాసిన పాత్రకు కవిన్ రాజ్ పర్ఫెక్ట్‌గా సూటవ్వడంతో అతడిని ఒప్పించాడు. ప్రేమకు వయసుతో సంబంధం లేదనే కాన్సెప్ట్‌తో తెరకెక్కుతుంది. కేవలం ప్రేమ అనే కోణంలోనే హైలైట్ చేస్తూ నయన్-కవిరాజ్ పాత్రల మధ్య బలమైన బంధాన్ని చెప్పబోతున్నా డుట. అనసూయ మరో క్లారిటీ భిన్న వయసుల మధ్య ప్రేమ గెలుస్తుందా? లేదా? అన్నది హైలైట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నయన్ అతడితో కొన్ని ఘాటైన సన్నివేశాల్లోనూ నటిస్తుందని సమాచారం. ఇటీవలే సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. నయన్-కవిన్ జంటగా రొమాంటిక్‌గా ఉన్న ఓ ఫోటోని కూడా పంచుకున్నాడు. ఆ ఫోటో కింద కొత్త ప్రాయణం మొదలైం దని రాసుకొచ్చాడు. అంటే ఈ ప్రయాణం నయనతారకి సంబంధించిందా? తన మేకింగ్‌కి సంబంధించిందా? అన్నది నెటి జనులకు డౌట్.

## నా కెరీర్‌లో గుర్తుండిపోయే రాయన్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్ గా తన 50 మైల్ స్టోన్ మూవీ 'రాయన్'కి దర్శకత్వం వహిస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతర లీడ్ రోల్స్‌లో నటిసున్నారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జూలై 26న రాయన్ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి తెలుగు వెర్షన్‌ను గ్రాండ్‌గా విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో హీరో సందీప్ కిషన్ విలేకరుల సమావే శంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**ఇప్పటికే మీరు కొన్ని తమిళ సినిమాలు చేశారు కదా.. కానీ రాయన్ గురించి చాలా ప్రత్యేకంగా చెబుతున్నారు.. కారణం?**
తమిళ్‌లో నాకు నచ్చిన కథలు, ఇంట్రస్టింగ్ ఫిల్మ్ మేకర్స్‌తో పని చేశాను. ధనుష్ అన్నతో కెప్టెన్ మిల్లర్, ఇప్పుడు రాయన్ బిగ్గర్ సెటప్ వున్న కాంబో ఫిలిమ్స్. ఇందులో నా కాంట్రిబ్యుషన్ చాలా గ్రేట్‌గా వుంటుంది. ఇలాంటి క్యారెక్టర్ చాలా రేర్. ఇది నా కెరీర్ గుర్తుండిపోయే క్యారెక్టర్, పెర్ఫార్మెన్స్ గా నిలిస్తుంది.

**ఇందులో మీ పాత్ర ఏమిటి ?**
అసలు చెప్పకూడదు. (నవ్వుతూ) అది స్క్రీన్ పైనే చూడాలి. నా క్యారెక్టర్‌కి వున్న వెయిటేజీ గురించి చెప్పాలంటే- ధనుష్ అన్న తన కోసం రాసుకున్న క్యారెక్టర్‌ని నాకు ఇచ్చారు. ఇదే ఒక బెస్ట్ కాంప్లీమెంట్‌గా భావించాను. ఇప్పటి వరకూ నేను చేయని క్యారెక్టర్. నా పెర్ఫార్మెన్స్ కి చాలా మంచి పేరు వస్తుందని నమ్ముతున్నాను. క్యారెక్టర్ ఎంటర్ టైనింగ్‌గా వుంటుంది. ఎమోషనల్ యాంగిల్స్ కూడా చాలా ఎక్కువ వుంటాయి. యాక్షన్ కూడా వుంటుంది. క్యారెక్టర్ సీరియస్‌గా వుంటుంది చూసినపుడు ఫన్నీగా అనిపిస్తుంది. చాలా ఎక్సయిటింగ్‌గా ఎదురుచూస్తున్నాను.

**ట్రైలర్ చూస్తే అంతా ఫ్యామిలీలా వుంది. కథ ఎలా వుంటుంది ?**
కథ గురించి ఇప్పుడు ఏ మాత్రం చెప్ప కూడదండీ. ఇన్ఫాక్ట్.. ధనుష్ పెద్దన్న, నేను రెండో వాడిని, మూడో వాడు కాళిదాస్, ఒక చెల్లి. ఇదే ఫ్యామిలీ. ఈ ఫ్యామిలీ గురించే కథ. స్క్రీన్ ప్లే పరంగా చాలా కొత్తగా వుంటుంది, ప్రతి క్యారెక్టర్ కి ఐడెంటిటీ వుంటుంది.

**రాయన్ షూటింగ్ ఎక్స్ పీరియన్స్ ఎలా అనిపించింది ? ధనుష్ గారి డైరెక్షన్ లో యాక్ట్ చేయడం ఎలా ఫీలయ్యారు ?**
తీయడానికి చాలా టఫ్ ఫిల్మ్ ఇది. తొంబై రోజులు షూటింగ్, నేను 75 రోజులు చేశా. నాకొక టఫ్ షూటింగ్ ఎక్స్ పీరియన్స్. యాక్షన్ సీన్‌లో సోల్డర్ ఇంజురీ కూడా అయ్యింది. గ్రీజ్ పూసుకుని సెట్ కి వెళ్ళేవాడిని.(నవ్వుతూ) దాదాపు ఇరవై కిలోమీటర్ల సెట్ లో వేరే వేరే లోకేషన్స్ లో షూటింగ్ జరిగేది. ఇది చాలా కొత్త ఎక్స్ పీరియన్స్, ధనుష్ అన్న కూడా డైరెక్టర్ గా వెరీ టఫ్. కృష్ణవంశీ, దేవాకట్టా, రాజ్ డీకేలతో ఎలాంటి ఒక ఎక్స్ పీరియన్స్ ఫీలయ్యానో రాయన్ కూడా అలాంటి ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చింది. యాక్టర్ గా నేర్చుకోవడానికి చాలా స్కోప్ దొరికింది. నేను కానీ అపర్ణ కానీ ఇందులో ఎవరైనా ధనుష్ అన్న విజన్ కి తగ్గట్టుగా పని చేశాం. ధనుష్ గారి డైరెక్షన్ చేయడం అరుదైన అవకాశంగా భావిస్తున్నాను. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను.

## "పురుషోత్తముడు" క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్



రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "పురుషోత్తముడు". ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్ గా పరిచయమవుతున్నారు. "ఆకతాయి", "హమ్ తుమ్" చిత్రాలతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రామ్ భీమన "పురుషోత్తముడు" సినిమాను రూపొందిస్తున్నారు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రమ్య కృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్ తో రూపొందిన ఈ సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ప్రెస్ మీట్ లో "పురుషోత్తముడు" చిత్ర విశేషాలు తెలిపారు దర్శకుడు రామ్ భీమన, నిర్మాత డా.రమేష్ తేజావత్ దర్శకుడు రామ్ భీమన మాట్లాడుతూ - నేను గతంలో రెండు సినిమాలు ఆకతాయి, హమ్ తుమ్ రూపొందించాను. హమ్ తుమ్ సినిమా పెట్టిన పెట్టుబడికి నిర్మాతకు లాభాలు తీసుకొచ్చింది. ఆకతాయ్ సినిమాలో నిర్మాత అబ్బాయి హీరో వాళ్లు ఎక్కువ ఖర్చు పెట్టి చేశారు. అలా రెండు సినిమాలు చేశాక ఆరేళ్ల గ్యాప్ తర్వాత "పురుషోత్తముడు" మూవీ రూపొందించాను. డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ లాంటి మంచి ప్రొడ్యూసర్స్ నాకు దొరకడం సంతోషంగా ఉంది. వాళ్లు సినిమా క్వాలిటీ కోసం చాలా ఆలోచించి మూవీ నిర్మించారు. "పురుషోత్తముడు" సినిమాను క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా రూపొందించాను. ప్రకాష్ రాజ్, రమ్యకృష్ణ, ముఖేష్ ఖన్నా, మురళీ శర్మ లాంటి పెద్ద ఆర్టిస్టులను అనుకుంటే వాళ్లంతా మా మూవీలోకి వచ్చేలా మా ప్రొడ్యూసర్స్ చేశారు. వీళ్లంతా తమ నటనతో కథకు బలాన్ని తీసుకొచ్చారు. ఒక న్యూస్ ఆర్టికల్ చదివి కొన్నేళ్ల కిందట ఈ సినిమా కథ రెడీ చేసుకున్నాను. ఒక కోటీశ్వరుడైన అబ్బాయి పల్లెటూరికి ఎందుకు వచ్చాడు అక్కడ ఏం చేశాడు అనేది "పురుషోత్తముడు" కథ. మహేశ్ బాబు శ్రీమంతుడు లాంటి సినిమాలు ఇలాంటి కథలతో వచ్చాయి కదా అనిపించవచ్చు. మన దగ్గర కథ లైన్ గా అనుకుంటే ఎన్నో సినిమాలు ఒకేలా అనిపిస్తాయి. కానీ ఆ కథలో ఏం చెప్పాం అనేది ముఖ్యం. "పురుషోత్తముడు" సినిమాలో ఇప్పటిదాకా మన ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో రాని పాయింట్ ను టచ్ చేశాం. హీరో రాజ్ తరుణ్ తన పూర్తి సపోర్ట్ మూవీకి అందించారు. హీరోయిన్ హాసినీ సుధీర్ క్యారెక్టర్ చాలా బాగుంటుంది. ఆ అమ్మాయి తన రోల్ పర్ఫెక్ట్ గా చేసింది. హోల్ సమ్ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా మా మూవీ థియేటర్స్ లోకి వస్తోంది. మీరంతా చూసి మీ రెస్పాన్స్ తెలియజేస్తారని ఆశిస్తున్నా - అన్నారు.

## జామ్ జంక్షన్ పక్కా రీజినల్ బ్యాండ్స్ మ్యూజిక్ కాన్సెప్ట్ అద్భుతం



జామ్‌జంక్షన్ మ్యూజిక్ కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. కొత్తగా అనిపించింది. ఇలాంటి కాన్సెప్ట్ ఎక్కడా జరగలేదు. దిన్ని చాలా అద్భుతంగా చేయాలనిపించింది. చాలా మంది ట్యాలెంటెడ్ వాళ్ళని ఒక ఫ్లాట్ ఫాం మీద చూడబోతున్నాం. సిక్స్ బ్యాండ్స్ వన్ బై వన్ పెర్ఫార్మ్ చేస్తుంటే చూడటం మామూలు ఎక్సయిట్మెంట్ వుండదు" అన్నారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి ప్రజెంట్స్ బిగ్గెస్ట్ మ్యూజికల్ ఈవెంట్ జామ్‌జంక్షన్ షో సెప్టెంబర్ 6న హైటెక్స్ గ్రౌండ్స్‌లో జరగనుంది. ఈవెంట్ కర్టెన్‌రైజర్ ప్రెస్ మీట్ గ్రాండ్‌గా జరిగింది. సెన్సేషనల్ కంపోజర్ తమన్, నిర్మాత ఎస్కేఎన్ ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ.. జామ్ జంక్షన్ లో ఎవరైతే బాగా ఇంప్రెస్ చేస్తారో వారికి క్యాష్ ప్రైజ్ తో పాటు మా మూవీస్ లో ఒక చిన్న సినిమాకి కూడా మ్యూజిక్ చేసే ఛాన్స్ ఇస్తామని అనౌన్స్ చేశాం. ఇది హెల్దీ ఎట్మాస్ఫియర్ లో టీమ్స్ అందరినీ ఎంకరేజ్ చేయడానికి చేస్తున్న ప్రోగ్రాం ఇది. అందరూ వచ్చి ఎంకరేజ్ చేస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తమన్ ఇక్కడి వచ్చి వీళ్ళందరిని ఎంకరేజ్ చేయడం చాలా అనందంగా వుంది. జామ్‌జంక్షన్ చాలా పెద్దగా గ్రో అవుతుంది. దిన్ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళబోతున్నాం. పెద్ద రేంజ్ లో ఆడియన్స్ కి చూపించబోతున్నాం' అన్నారు.

## "రేవు" ఆడియో రిలీజ్

వంశీ రామ్ పెండ్యాల, అజయ్, స్వాతి భీమిరెడ్డి, ఏపూరి హరి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రేవు. ఈ చిత్రాన్ని సంహిత్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్, పారుపల్లి ప్రొడక్షన్ పై నిర్మాత డా. మురళీ గింజుపల్లి, నవీన్ పారుపల్లి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాణ సూపర్ విజన్ జర్నలిస్ట్ ప్రభు, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ పర్వతనేని రాంబాబు వ్యవహరిస్తున్నారు.. హరినాథ్ పులి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న రేవు సినిమా ఆగస్టు రెండో వారంలో గ్రాండ్



థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. గీత రచయితలు చంద్రబోస్, రామజోగయ్య శాస్త్రి, సుద్దాల అశోక్ తేజ, అనంత్ శ్రీరామ్, కాసర్ల శ్యామ్ అతిథులుగా హైదరాబాద్‌లో రేవు సినిమా ఆడియో రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు హరినాథ్ పులి మాట్లాడుతూ - రేవు సినిమాను మత్స్య కారుల జీవితాలను ప్రతిబింబించేలా రూపొందించాను. ఈ సినిమాలో స్టార్ కాస్ట్ ఎవరూ లేరు. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు ఎలా తీసుకెళ్లాలి అనుకుంటున్న టైమ్‌లో ప్రభుగారు, పర్వతనేని రాంబాబు గారు ఎంతో సపోర్ట్ చేస్తూ ముందుకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇవాళ ఇంతమంది పెద్దలు మా సినిమా ఈవెంట్ లో పాల్గొని ఆశీర్వదించారు. మా రేవు టీమ్ అందరి తరుపున ఈ పెద్దలందిరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. రేవు సినిమా ప్రేక్షకులందరికీ నచ్చేలా ఉంటుంది. మీ సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం అన్నారు.

## మాస్క్ మ్యాన్ ఎవరో తెలుసా "ఆపరేషన్ రావణ్" మేకర్స్

"ఆపరేషన్ రావణ్" మేకర్రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరత్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా "ఆపరేషన్ రావణ్". ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా దర్శకుడు వెంకట సత్య తెలుగు మరియు తమిళ బాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటిస్తోంది. "ఆపరేషన్ రావణ్" సినిమా ఈ నెల 26వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమాలో మాస్క్ మ్యాన్ సైకో క్యారెక్టర్ కీలకంగా ఉండనుంది. సినిమా ప్రారంభమైన గంటలోపు ఆ సైకో ఎవరన్నది కనిపెడితే ఆ ప్రేక్షకుడికి సిల్వర్ కాయిన్ ఇస్తామని ప్రకటించారు మేకర్స్. అలా వెయ్యిమందికి సిల్వర్ కాయిన్ ఇవ్వబోతున్నారు.



## జూలై 26న 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'



సంజయ్ శ్రీ రాజ్, ప్రియ శ్రీనివాస్, భరత్ మహాన్, సంరితిక ప్రధాన పాత్రలలో తెరకెక్కించిన చిత్రం 'గల్లీ గ్యాంగ్ స్టార్స్'. ఈ సినిమాని డా. ఆరవేటి యశోవర్ధాన్‌గారు 'ఏ బి డి ప్రొడక్షన్స్' బ్యానర్ లో నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 26 నా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ధర్మ మాట్లాడుతూ "గల్లీ గ్యాంగ్ స్టార్స్ అనేది ఒక సినిమా కాదు నిజ జీవితంలో ఎందరో అనాధలు ఎదురుకునే రోజువారి సంఘటనలు. అనాధల బాధ్యత సమాజం తీసుకోకపోతే ఆ సమాజం ఎన్ని దారుణాలు ఎదురుకో వలసి వస్తుందో వాస్తవికంగా తెరక్కించటం జరిగింది. సినిమా షూటింగ్ అంతా నెల్లూరులో 76 రోజుల పాటు షూటింగ్ చెయ్యటం జరిగింది. ఎన్నో సార్లు అనుకున్న బడ్జెట్ దాటిపోయి షూటింగ్ ఆగిపోతుంది అనుకున్న ప్రతిసారి ప్రొడ్యూసర్ యశోవర్ధాన్ గారు ధైర్యంగా అడుగు ముందుకు వెయ్యటం వల్లనే ఈ సినిమా ఈరోజు రిలీజ్ కాబోతుంది. చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఎనలేని మక్కువ కలిగిన యశోవర్ధాన్ గారు సినిమా నిర్మాణం వైపు అడుగులు వేసి 'ఏ బి డి ప్రొడక్షన్స్' అనే బ్యానర్ ని నిర్మించి టాలెంట్ ఉన్న యంగ్ డైరెక్టర్స్ కి అవకాశం ఇస్తూ వరసగా మూడు సినిమాలు నిర్మించారు. దానిలో మొదటి సినిమా ప్రయోగాత్మకమైన చిత్రం "మే 16" ఇది ఒక మోనో డ్రామా. ఆ తర్వాత చిత్రం నెల్లూరు గల్లిలో జరిగే మాస్ డ్రామా సినిమా "గల్లీ గ్యాంగ్ స్టార్స్" . ఈ సినిమా ఈ నెల 26 నా రిలీజ్ కానుంది.

## "డీమాంటీ కాలనీ 2" ట్రైలర్



బ్లాక్ బస్టర్ హారర్ థ్రిల్లర్ డీమాంటీ కాలనీకి సీక్వెల్‌గా రూపొందిన సినిమా డీమాంటీ కాలనీ 2. ఈ సినిమాలో అరుల్ నిధి, ప్రియ భవానీ శంకర్ జంటగా నటిస్తున్నారు. అన్తి జాస్కెలైనెన్, సెరింగ్ డోర్జీ, అరుణ్ పాండియన్ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రాజ్ వర్మ ఎంటర్ టైన్మెంట్ మరియు శ్రీ బాలాజీ ఫిలింస్ సంయుక్తంగా తెలుగులో విడుదల చేస్తున్నారు. దర్శకుడు అజయ్ ఆర్ జ్ఞానముత్తు రూపొందించిన డీమాంటీ కాలనీ2 సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ చిత్ర ట్రైలర్ ను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ట్రైలర్ ఇంట్రెస్టింగ్‌గా ఉందన్న ఆర్జీవీ చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. డీమాంటీ కాలనీ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే – డీమాంటీ ఇంట్లో అనూహ్య మైన ఘటనలు జరుగుతుంటాయి. ఆ ఇంట్లో నుంచి బయటకు వచ్చిన చైన్ తిరిగి ఆ ఇంటికే ఎలాగోలా చేరుతుంటుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.